RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి: 13 || సంచిక: 80 || ఆదిలాబాద్ || గురువారం,జూలై 24, 2025 || VOODAYAM Telugu Daily || వెల: రూ. 3.00 || పేజీలు: 12



# మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు రూ.6,680 కోట్లు ఆదా చేసుకున్నారు

- ఉచిత ప్రయాణాలతో ఆర్టీసీలో ఆక్యుపెన్సీ రేషియో 97 శాతానికి చేరింది
- కాలుష్యాన్ని నివారించేందుకు హైదరాబాదులోబ్యాటరీబస్సులు వినియోగిస్తున్నాం
- కొద్ది రోజుల్లో నగర మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేస్తాం
- రూ.20 వేల కోట్లతో రాష్ట్రంలో కొత్త రోడ్ల నిర్మాణంమరమ్మతులకు శ్రీకారం

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాం, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6,680 కోట్లు ఆదా చేసుకున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 200 కోట్ల మహిళల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో పండుగ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలోని మహిళలు పిల్లల చదువుల కోసం, దేవాలయాల సందర్శన, నగరాల్లో ఉద్యోగం వంటి పనుల కోసం ఆర్టీసీ సేవలను మహాలక్ష్మి పథకం ద్వారా ఉపయోగించుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందాలని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా రాష్ట్రంలోని మహిళలు రూ.200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6,680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ లోని మహాత్మాగాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్)లో బుధవారం మహా లక్ష్మి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,ఆర్టీసీ ఎండీ సజ్జనార్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన,ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... ఆర్టీసీ మునిగిపోయే పడవ అని ఆరోజు అన్నారు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చి నిలదొక్కుకుందని వివరించారు. 200 కోట్ల ప్రయాణాలకు అయిన ఖర్చు 6,680 కోట్లు ఆడబిడ్డల పక్షాన ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఆడబిడ్డల ఆర్టీసీ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని అన్నారు.ఆర్టీసీ లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కొత్త కొత్త విధానాలు తీసుకురావడం మూలంగా ఆదాయం పెరిగి ఇప్పటివరకు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2,400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ సీఎం అన్నారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆర్యూపెన్సి రేషియో 60 శాతంగా ఉంటే మహాలక్ష్మి పథకం ద్వారా అది 97 శాతానికి పెరిగిందని తెలిపారు. మహాలక్ష్మి పథకానికి ముందు ఆర్టీసీలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు వారి సంఖ్య 65 లక్షలకు చేరుకుందని వివరించారు. హైదరాబాదులో కాలుష్యం పెరుగుతుంది ఈ నగరాన్ని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు నగరంలో ఉన్న డీజిల్ బస్సులను హైదరాబాద్ నగరం బయటికి దశలవారీగా షిఫ్ట్ చేస్తున్నారు. నగరంలో ఉన్న బస్సుల్లో 11 శాతం బ్యాటరీ బస్సులను జత చేశారు. ఇప్పటికే మూడు వేల బ్యాటరీ బస్సులను ఆర్డర్ ఇచ్చారు మరో 500 బస్సులను కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు అని తెలిపారు. ఈ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీలో ప్రయాణమే కాదు వారికి వడ్డీ లేని రుణాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి, ఆ బస్సులను ఆర్టీసీకి లీజుకు ఇప్పించి మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఇటీవలే బస్సుల అద్దెలకు సంబంధించిన కోటి రూపాయల నగదును నా ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయం

# ములుగు లో భారీ వర్షాల నేపథ్యంలో పరిస్థితిని సమీక్షించిన మంత్రి సీతక్క

- గత అనుభవాల నేపథ్యంలో స్వయంగా కార్యచరణలోకి దిగిన మినిస్టర్
- గుండ్లవాగు, జలగలంచ వాగుల వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క
- ప్రజలను అప్రమత్తం చేయాలని ములుగు, మహబూబాబాద్ కలెక్టర్లను, ఎస్పీలను ఆదేశాలు
- శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన



హైదరాబాద్ : ములుగు జిల్లా పరిధిలోని పసర తాడ్వాయి మార్గ మధ్యలో ఉన్న జలగలంచ గుండ్ల వాగు వరద పరిస్థితిని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క బుధవారం స్వయంగా పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా, ప్రత్యేకంగా ములుగు జిల్లాలో నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తలు పాటించాలని కోరారు. జిల్లా అధికారులు వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రజలను ముందుగానే హెచ్చరించాలనే ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు తక్షణ సమాచారం అందించేందుకు ములుగు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఏవైనా సందేహాలుంటే ఆ నంబర్‌కు కాల్ చేయాలని ప్రజలను ఆమె కోరారు. విద్యుత్ తీగలు పడిపోయిన చోట రైతులు జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ షాక్ ప్రమాదాలకు గురి కాకుండా తగిన జాగ్రత్తల్లు పాటించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నందున మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు.

గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను అధికారులు గుర్తించి, అటువంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ కింది స్థాయి అధికారులతో సమన్వయంగా మానిటరింగ్ చేయాలని ఆమె ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టండి

- రేవంత్ సర్కార్ పట్ల ప్రజల్లో విపరీతమైన అసంతృప్తి
- ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్టు సీఎం ప్రవర్తిస్తున్నాడు
- వికారాబాద్ లోని అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగరాలి
- బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ గెలిచిన తరువాత కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా సెట్ రైట్ అవుతారన్నారు వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివన్న కేటీఆర్, టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని బీఆర్ఎస్ క్యాడర్ కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో ఇవాళ బీఆర్ఎస్ లో చేరారు.

తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమంలో వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్, ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు.



పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. మీసేవ కార్యాలయాల్లో ఇచ్చే రేషన్ కార్డులను జారీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద పెద్ద సభల్లో గప్పాలు కొట్టుకుంటున్నాడని కేటీఆర్ విమర్శించారు.



## భారత ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక ప్రక్రియ ప్రారంభం

న్యూఢిల్లీ : భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ రాజీనామా చేసిన విషయం గురించి కేంద్ర హోంమంత్రిత్వ శాఖ 2025 జూలై 22 న తేదీతో గెజెట్ నోటిఫికేషన్ S.O.3354(E ) జారీ చేసింది. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక నిర్వహించే బాధ్యత భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం భారత ఎన్నికల సంఘానికి ఉంది. ఈ ఎన్నికలు 1952 అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికల చట్టం మరియు 1974 ఎన్నికల నిబంధనలు ప్రకారం నిర్వహించబడతాయి. ఈ క్రమంలో, భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల 2025 కోసం ఎన్నికల సంఘం అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే ప్రారంభించింది. ఈ ప్రాథమిక చర్యలు పూర్తయిన వెంటనే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ప్రాథమిక ఏర్పాట్లలో ఇప్పటికే ప్రారంభమైన

ప్రధాన అంశాలు ఇవే:

1. ఎలెక్టోరల్ కాలేజ్ సిద్ధం చేయడం ఇందులో రాజ్యసభ మరియు లోకసభలోని ఎన్నికైన, నామినేట్ అయిన సభ్యులు ఉంటారు.
2. రిటర్నింగ్ ఆఫీసర్ / అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్(లు) నియామకం తుది దశలో ఉంది.
3. గత ఉపరాష్ట్రపతి ఎన్నికలపై నేపథ్య సమాచారాన్ని సేకరించి పంపిణీ చేయడం.

**కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై విచారణను**

## ఆగస్టు 13వ తేదీకి వాయిదా

న్యూ ఢిల్లీ (హైదరాబాద్ ) : కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై విచారణను సుప్రీంకోర్టు ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేసింది. భూముల వ్యవహారంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ చర్యలపై ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. అయితే, ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై సమాధానం ఇచ్చేందుకు అమికస్ క్యూరీ సమయం కోరారు. దాంతో కేసు విచారణ ఆగస్టు 13వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది. ఈ మేరకు విచారణను ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో చర్యలు తీసుకున్నట్లుగా ప్రభుత్వం అఫిడవిట్‌లో పేర్కొంది. కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. గతంలో విచారణ సందర్భంగా ప్రస్తుతం స్టేటస్ రిపోర్టు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ మొత్తానికి ఫారెస్ట్‌ను సంరక్షించారు కదా? అంటూ ప్రశ్నించారు. అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనకుందన్నారు. స్థిరమైన అభివృద్ధి ముఖ్యమే అయినప్పటికీ.. బుల్డోజర్లతో అడవులను రాత్రికి రాత్రే నాశనం చేయవచ్చని అర్థం కాదని సీజేఐ అన్నారు.

**బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్ ను రైతు కమిషన్ అధికారులు**

## ఆకస్మికంగా తనిఖీలు

హైదరాబాద్ జూలై 23 : సికింద్రాబాద్ లోని బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్ ను రైతు కమిషన్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. బుధవారం ఉదయం 6 గంటలకే బోయిన్ పల్లి మార్కెట్ కు కమిషన్ బృందం చేరుకొని దాదాపు గంటన్నర వరకు మార్కెట్ లో పర్యటించి అక్కడి సమస్యలు, అధికారుల నిర్లక్ష్యాన్ని గుర్తించారు. వివిధ రాష్ట్రాల నుండి బోయిన్ పల్లి మార్కెట్ కు వచ్చిన రైతులు, వ్యాపారులతో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, భవానీ రెడ్డి మాట్లాడారు. గత నాలుగు రోజులుగా మార్కెట్ సెక్రెటరీ అందుబాటులో లేకపోవడంతో కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అతడిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. బోయిన్ పల్లి మార్కెట్ లో రైతుల నుండి కొనుగోళ్లు, అమ్మకాల పై ఆరా తీశారు. అధికారుల చాంబర్లు, రసీదులు, అటెండెన్స్ రిజిస్టర్, రికార్డులను చెక్ చేశారు. బోయిన్ పల్లి మార్కెట్ లో అమ్మకాలు కొనుగోళ్లకు సంబందించిన డేటాను సేకరించారు. అదే విధంగా కూరగాలయ వ్యర్థాలు ద్వారా బయో గ్యాస్ ప్లాంట్ ను పరిశీలించాడు. ప్లాంట్ పనిచేయడం లేదని తెలుసుకొని మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. బోయిన్ పల్లి మార్కెట్ కు పక్క రాష్ట్ర ల కూరగాయాలు వస్తున్నాయి చెన్నై, నెల్లూరు, యుపి, ఎంపి, మహారాష్ట్రాల నుంచి వస్తున్నట్లు తెలుసుకున్నారు. బోయిన్ పల్లి మార్కెట్ ను పరిశీలించిన బృందంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, భవానీ రెడ్డి, కమిషన్ అధికారులు హరి వెంకట ప్రసాద్, మహేష్ తదితరులు వున్నారు




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసుకున్న సందర్భంగా వరంగల్ ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన సంబరాల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి లతో కలసి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. మహాలక్ష్మితో మహిళా సాధికారత పై నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ బహుమతులు అందజేశారు.

# సంపాదకీయం

## ప్రపంచ శాంతికి అమెరికా ముప్పు

అమెరికా, కొన్ని నాటో దేశాల అండదండలతో పాలస్తీనాలోని గాజాతో సహా అన్ని ముఖ్య ప్రాంతాలపైన గత ఇరవై నెలలుగా ఇజ్రాయిల్ అత్యంత ఘోరమైన మారణకాండను సాగిస్తోంది. హమాస్ తమ దేశంపై చేసిన దాడిని సాకుగా ఇజ్రాయిల్ చూపుతోంది. హమాస్ జరిపిన అమానుష దాడిని ఆనాడు ప్రపంచం మొత్తం ఖండించింది. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధోన్మాదానికి ప్రతీకగా మారిపోయాడు. ఆయన అనుసరిస్తున్న దుర్మార్గమైన వైఖరి పట్ల స్వంత దేశంలోనే తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పటికే సుమారు 59వేల మందికి పైగా పాలస్తీనా పౌరులు మరణించారు. వీరిలో వేలాదిమంది చిన్నారులు, మహిళలు ఉన్నారు. ఐక్యరాజ్యసమితి చేసిన పలు తీర్మానాలను ఇజ్రాయిల్ ఏ మాత్రం లెక్క చేయకుండా పాలస్తీనాలోని నివాసిత ప్రాంతాలపైన బాంబులు కుమ్మరిస్తోంది. కానీ, ప్రపంచ ప్రజానీకం పాలస్తీనాకు పెద్దఎత్తున తమ సంఘీభావం తెలిపింది. ఎన్నో ప్రాంతాల్లో యూనివర్సిటీ విద్యార్థులు రోడ్ల మీదకు వచ్చి ఇజ్రాయిల్ సాగిస్తున్న దారుణ అణచివేతను గట్టిగా నిరసించారు. పశ్చిమాసియాలోని ఇటీవలి పరిణామాలు ప్రపంచ దేశాలకు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటి వెనుక అమెరికా పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లెబనాన్, సిరియా దేశాలపై విమాన దాడులతో ఇజ్రాయిల్ విరుచుకుపడింది. యెమెన్ దేశంలోని ఓడ రేవులు, విద్యుత్ ప్లాంట్ల పైన దాడులు చేసింది. అమెరికాతో అంటకాగుతూ ఇజ్రాయిల్ పేట్రేగిపోతోంది. ప్రపంచ దేశాలకు ప్రజాస్వామ్యం గురించి, మానవ హక్కుల గురించి నీతిసూత్రాలు వల్లించే అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న ఘోరమైన ఊచకోతను ఏ విధంగానూ కట్టడిచేయకపోగా, పాలస్తీనా అమానవీయ దాడులకు అన్ని విధాలా సహాయపడుతోంది. ఇజ్రాయిల్ కు ఆర్థిక వనరులను సమకూరుస్తూ, యుద్ధ సామగ్రిని అమ్ముతోంది. ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య జరిగిన యుద్ధ ప్రభావం అనేక దేశాలపై పడింది. ఒకపక్క అణుశక్తిని కలిగి ఉన్న అమెరికా, ఇజ్రాయిల్ వంటి దేశాలు మరో ప్రక్క ఇరాన్ మాత్రం అణు బాంబులను తయారు చేయ డానికి వీల్లేదని నీతులు వల్లించడం పెద్ద విచిత్రంగా ఉంది. ఐక్యరాజ్య సమితిలో తనకున్న వీటో అధికారాన్ని సైతం అమెరికా ఇప్పటికే పలు దఫాలు దుర్వినియోగం చేసింది.ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా అనుసరిస్తున్న దుందుడుకు వైఖరే ముఖ్య కారణం. ప్రపంచ శాంతికి ప్రథమ శత్రువు, పెద్ద అవరోధం అమెరికానే. తమ దేశ రక్షణ రంగ వ్యాపారం కోసం, లాభాపేక్షతో వివిధ దేశాల మధ్య ఉద్రిక్తతలు సఅష్టించి అమెరికా ఆయుధాలు అమ్ముకుంటోంది. రష్యా నుండి ఉత్పత్తులు కొనుగోలు చేస్తే 500 శాతం సుంకాలు విధిస్తామని, బ్రిక్స్ దేశాలపై పది శాతం అదనపు టారిఫ్ విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. జి7, షాంఘై, బ్రిక్స్, నాటో వంటివి ఎన్ని కూటములున్నా, అంతర్జాతీయ సదస్సులు అనేకం జరుగుతున్నా ఇజ్రాయిల్‌ను ఒంటరిపాలు చేయడంలో విఫలమయ్యాయి. ప్రపంచానికి ఎటువంటి చక్రవర్తి అవసరం లేదని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా నిర్మొహమాటంగా ప్రకటించడంఒక పెద్ద ఉపశమనంగా భావించాలి. అమెరికా ఆధిపత్యానికి ధీటుగా ప్రపంచం ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నదని ఆయన విస్పష్టంగా ప్రకటించాడు. గత దశాబ్ద కాలంగా మన దేశ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానం అస్తవ్యస్తంగా మారింది. పాలస్తీనా విషయంలో ఈ వాస్తవం చాలా స్పష్టంగా బహిర్గతమైంది. భారత్ ఎల్లప్పుడూ శాంతి, సామరస్యం వైపు గట్టిగా నిలబడిన చరిత్రను కలిగి ఉంది. అమెరికా, ఇజ్రాయిల్ జోడీ అవలంబిస్తున్న ఆధిపత్య, అరాచక ధోరణులను ఎప్పటికప్పుడు అడ్డుకోవడంలో మన దేశం వెనుకబడింది. ఇది ఉద్దేశ పూర్వకంగా తీసుకున్న వైఖరి గానే భావించాలి. ఐక్యరాజ్యసమితి చేసిన పలు తీర్మానాల సందర్భాల్లో మన దేశం పాలస్తీనాకు అండగా నిలబడ లేదు. ఎన్నో దశాబ్దాలుగా మనం అనుసరించిన సాంప్రదాయక విదేశీ విధానాన్ని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పక్కన పడేసి, అమెరికా కనుసన్నల్లో నడవడం వల్ల మన దేశ గౌరవ, ప్రతిష్టకు భంగం వాటిల్లింది. ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా చేసిన సైనిక దాడిని కూడ మన ప్రభుత్వం ఖండించలేదు. గతంలో ప్రధానమంత్రిగా వాజపేయి నేతృత్వంలోనున్న ప్రభుత్వం కూడా పాలస్తీనా విషయంలో ఈ విధమైన దుస్సాహస వైఖరిని తీసుకోలేదు. ఐక్యరాజ్యసమితి తీర్మానాల ప్రకారం పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించి, ఆ దేశం ఏర్పాటుకు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలి. అందుకు భారత్ తగిన ప్రయత్నం చేయాలి. పాలస్తీనాను అన్నివిధాలా ఆదుకోవాలి. మానవతా సహాయం అందించాలి. వీటితో పాటు పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేయాలి. అమెరికాకు వంత పాడే పద్ధతులను భారత్ ఇప్పటికైనా విడనాడాలి.

# విశ్వనరుడు గుర్రం జాషువా

ఒక అంటరాని వాడు, పవిత్రమైన హిందూ గ్రంథాలు ,కావ్యాలు చదువు తున్నాడని ఇటు హిందూ ఛాందసులు కన్నెర్రజేస్తే, క్రైస్తవుడై వుండి హిందూ నాటకాలు రాసి హిందూ మత ప్రచారానికి తోడ్పడు తున్నాడని క్రైస్తవ మతాధిపతుల ఆగ్రహానికి గురైనాడు జాషువా. ఒక వంక దారిద్ర్యం, మరోవంక కుల మత వివక్ష. బాల్యంనుంచే జాషువా ఎన్నో అవమానాల్ని, అవ హేళనల్ని, ఛీత్కారాలను ఎదుర్కొన్నాడు. చిన్నతనం నుంచే తిరగబడే తత్వంతో వీటన్నింటినీ అధిగమించిన జాషువా, విద్యార్థి దశనుంచే వ్యంగ చిత్రాలు గీయడం, గొల్లసుద్దులు పాడుకోవడం, లలిత కళల పట్ల ఆసక్తి పెంచు కొన్నాడు. దీపాల పిచ్చయ్యశాస్త్రి, జూపూడి హనుమచ్ఛాస్త్రి వంటి కొందరు జాషువా ఉన్నతికి తోడ్పడితే, మరి కొందరు జాషువాను కులం పేరుతో తీవ్రంగా అవమానించారు. జీవితంలో ఎన్నోసార్లు, ఎన్నోచోట్ల జాషువా కులం తెలుసుకొని అవమానించినా, ఆవేదనకు లోనైనా, నిరుత్సాహ పడక, "కళకు కుల మతాలున్నాయా?" అని ప్రశ్నిస్తూ, ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని గొప్పకవిగా ఖ్యాతిని పొందారు. "విశ్వనరుడ నేను" అని సామాజిక వాస్తవికతను నిర్భయంగా చాటాడు. పుట్టుకతో దళితుడైనా, పట్టుదలతో కవిశేఖరుడై, నవయుగ కవిచక్రవర్తై, తమ కవితా ప్రతిభతో తెలుగు సాహితీ లోకంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి జాషువా. ఆయన సమకాలీన కవిత్వ ఒరవడి యైన భావ కవిత్వపు రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేశాడు. జాషువా 1895, సెప్టెంబర్ 28 న గుర్రం వీరయ్య, లింగమ్మ దంపతులకు ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండ మండలం చాట్రగడ్డపాడులో జన్మించాడు. తండ్రి యాదవులు, తల్లి మాదిగ. మూఢాచారాలతో నిండిన నాటి సమాజంలో అవమానాలకు లోనైనాడు. అయినా జాషువా ఊరుకొనే వాడు కాదు, తిరగ బడేవాడు. అగ్రవర్ణాల పిల్లలు కులం పేరుతో హేళన చేస్తే, తిరగబడి వాళ్ళను కొట్టాడు. 1910లో మేరీని పెళ్ళి చేసు కున్నాడు. అయినా ఆయన కుటుంబాన్ని క్రైస్తవ సమాజం నుండి బహిష్కరించారు. మిషనరీ పాఠశాలలో నెలకు మూడు రూపాయల జీతంపై ఉద్యోగం చేసేవాడు. తర్వాత రాజమండ్రి వెళ్ళి 1915-16 లలో అక్కడ సినిమా వాచకుడిగా పని చేసాడు. టాకీ సినిమాలు లేని ఆ రోజుల్లో తెరపై జరుగుతున్న కథకు అనుగుణంగా నేపథ్యంలో కథను, సంభాషణలను చదువుతూ పోవడమే ఈ పని. తరువాత గుంటూరులోని లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా 10 సంవత్సరాల పాటు పనిచేసాడు. తరువాత 1928 నుండి 1942 వరకు గుంటూరు లోనే ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేసాడు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేసాడు. 1957-59 మధ్య కాలంలో మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగా పని చేసాడు. చిన్నతనం నుండి జాషువాలో సృజనాత్మక శక్తి ఉండేది. బాల్య స్నేహితుడూ, తరువాతి కాలంలో రచయితా అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రి సాహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం,రఘువంశం, కుమార సంభవం నేర్చుకున్నాడు. జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు రాసాడు. కళకు కులమతాలున్నాయా? అంటూ జాషువా ప్రశ్నిస్తూ "నా కవితా వధూటి వదనంబు నెగాదిగ జూచి, రూపు రేఖా కమనీయ వైఖరులు గాంచి భళీభళీబీ యన్నవారే, మీదేకుల మన్న ప్రశ్న వెలయించి, చివాలున లేచిపోవుచో బాకున గ్రుమ్మినట్లగున్ పార్థివ చంద్ర! వచింప సిగ్గగన్!" అంటూ వెంకటగిరి రాజా గారికి తన ఆవేదన చెప్పుకున్నాడు. "కుల మతాలు గీచుకున్న గీతలు జొచ్చి పంజరాన గట్టు వడను నేను నిఖిలలోక మెట్లు నిర్ణయించిన నాకు తరుగు లేదు విశ్వనరుడ నేను'. అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు. జాషువా, ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు. అగ్రవర్ణ దురహంకారాలను చవి చూసిన జాషువా సౌమ్య పదజాలం తోనే వాటిని ఎదిరించాడు. ఓ సందర్భంలో ఆయనే చెప్పినట్లు "నాకు గురువులు ఇద్దరు... పేదరికం, కులమత బేధం. ఒకటి సహనాన్ని నేర్పితే, రెండవది నాలో ఎదిరించే శక్తిని పెంచింది. "ఆయన కవిగా, వ్యక్తిగా విరాట్రూప ప్రదర్శనకు నేపథ్యాలు. ఆయనక్రమంగా ఆయన నాస్తికత్వం వైపు జరిగాడు. బాల్య స్నేహితుడు, తరువాతి కాలంలో రచయిత అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రి సాహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం, కుమార సంభవం, రఘు వంశం నేర్చుకున్నాడు. జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు వ్రాశాడు. వాటిలో ప్రముఖమైనవి...క్రీస్తుచరిత్ర , గబ్బిలం, పిరదౌసి, రుక్మిణీ కళ్యాణం, శ్మశాన వాటిక, వివేకానంద, జేబున్నీసా, నాగార్జున సాగరం, కాందిశీకుడు. 'నా కథ' పేరుతో ఆత్మకథను కూడా వ్రాసు కున్నారు. ఆయన మనో భావాన్ని దళిత యువకుడి ద్వారా చక్కగా చెప్పాడు."వాని నుద్ధరించు భగవంతుడే లేడు, మనుజెడెట్లు వాని గనికరించు, వాడు జేసికొన్న పాపకారణ మేమో యింత వరకు వాని కెరుకలేదు."""ఆ యభాగ్యుని రక్తంబు నాహరించి యినుపగజ్జెల తల్లి జీవనము సేయు, గసరి బుసకొట్టు నాతని గాలిసోక నాల్గు పడగల హైందవ నాగరాజు". ఇలా చెప్పుకుంటూ పోతే, ప్రతి పద్యాన్ని ఉదహరించ వచ్చు."సుకవి జీవించు ప్రజల నాల్కల యందు" అనే ఈ పద్యంలో కవిలోకానికి జాషువా సముచిత స్థానం కల్పించాడు. తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి, జాషువా కాలికి గండ పెండేరం తొడిగి "ఈ కవీశ్వరుని పాదం తాకి నా జన్మ ధన్యం చేసుకున్నాను" అన్నాడు. అది తనకు లభించిన "అత్యున్నత పురస్కారం"గా జాషువా భావించాడు. 1964లో క్రీస్తు చరిత్రకు "కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు" లభించగా, ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యునిగా నియమితుడయ్యాడు. 1970లో ఆంధ్ర విశ్వ విద్యాలయము కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. భారత ప్రభుత్వము పద్మభూషణ పురస్కారం అందజేసింది.విశ్వనాథ సత్యనారాయణ, జాషువా ఒక మధుర కవి అని, ఒకానొక మాధుర్యం ఆయన కవిత్వంలో శారదాదేవి అనుగ్రహం చేత లభించిందని అన్నాడు. "ఆయన వ్రాసిన శిశువు (పాపాయి) అనే ఖండికను ఘంటసాల అద్భుతంగా గానం చేశారు. ఈ సందర్భంలో ఈ పాట రికార్డింగ్ జరిగే సమయంలో జాషువా, ఘంటసాల యింటికి వెళ్ళి, బయట అరుగు మీద కూర్చున్నారట. ఘంటసాల, బయటకు వచ్చి, "ఏమిటండీ! బయటనే కూర్చున్నారు" అని అడిగితే, "నేను అంటరాని కులమునకు చెందిన వాడను, మీరు బ్రాహ్మణులు, మీ అనుమతి లేకుండా లోపలి ఎలా రాగలను?" అన్నారట జాషువా. అందుకు, ఘంటసాల "నాకు అటువంటి పట్టింపులు లేవు, మీరు స్వేచ్ఛగా లోపలి రావచ్చు. పైగా మీరు సరస్వతీ పుత్రులు. మీరు అంటరాని వారైతే, సరస్వతీ దేవి కూడా అంటరానిదనే కదా అర్థం!" అని చెప్పియింటి లోకి సాదరంగా తీసుకొని వెళ్ళి, తన సహృదయాన్ని చాటుకొన్న ధన్యజీవి ఘంటసాల. కవితా విశారద, కవికోకిల, కవి దిగ్గజ - నవయుగ కవి చక్రవర్తి, మధుర శ్రీనాథ, విశ్వకవి సామ్రాట్ గా ప్రసిద్ధుడయ్యాడు. "వడగాల్పు నా జీవితమైతే, వెన్నెల నా కవిత్వం" అని జాషువా అన్నది అక్షర సత్యం. "రాజు మరణించె నొక తార రాలిపోయె, సుకవి మరణించె నొక తార గగనమెక్కె, రాజు జీవించు రాతి విగ్రహముల యందు, సుకవి జీవించు ప్రజల నాల్కల యందు". " సత్కవీంద్రుని కమ్మని కలము, నిప్పులలోన గఱగిపోయె ! యిచ్చోటబీ నే భూము లేలు రాజన్యుని యధికార ముద్రిక లంతరించె! యిచ్చోటబీ నే లేంత యిల్లాలి నల్లపూసల సౌరు, గంగలో గలిసిపోయె! యిచ్చోటబీ నెట్టి పేరెన్నికం గనుcగొన్న చిత్ర లేఖకుని కుంచియ, నశించె! ఇది పిశాచులతో నిటాలేక్షణుండు గజ్జె గదలించి యాడు రంగస్థలంబుబీ ఇది మరణ దూత తీక్షణమౌ దృష్టు లొలయ నవనిc బాలించు భస్మ సింహాసనంబు". స్మశాన వాటిక లోని ప్రతి పద్యం మన గుండెలను పిండుతుంది. చివరికి జూలై 24, 1971న గుర్రం జాషువా లోకం వదిలి వెళ్ళారు. కాని ఆయన మరణవార్త బయటి ప్రపంచానికి చెప్పని ఇంటి వాతావరణం. అంతిమ యాత్ర అయిన వారు వెంట లేకుండా సాగింది. సమాజం ఆయనను చిన్న చూపు చూసింది, దూరంగా పెట్టిందని మథనపడిన జాషువా చివరి దశలో కుటుంబ సభ్యులు ఆయనను దూరం చేశారు.

# సాహిత్యానికి శాస్త్రబద్ధతను అందించిన మేధావి

తెలుగు భాషా సాహిత్యానికి తనదైన శైలి, శాస్త్రీయ శక్తి, విమర్శాత్మక విజ్ఞానంతో చిరస్థాయిగా నిలిచిన మహామేధావి డాక్టర్ చేకూరి రామారావు. అక్టోబర్ 1, 1934న ఖమ్మం జిల్లా మధిర మండలం ఇల్లందల పాడులో జన్మించి, జూలై 24, 2014న తన శరీరాన్ని మట్టి చేసిన ఆయన, అక్షరాల్లో మాత్రం చిరంజీవిగా నిలిచి పోయారు. భాషను కేవలం అనుభవించడానికి కాదు, అధ్యయనం చేయడానికి, విశ్లేషించడానికి, దాన్ని శాస్త్రీయంగా సమాజంతో కలిపి చూడడానికి ఆయన చూపిన దారులు, సూచించిన మలుపులు, తవ్విన లోతులు - అన్నీ కూడా తరం తరానికి మార్గదర్శిగా నిలిచాయి. ఆయన పేరు, రచన, శ్రమ - ఇవన్నీ తెలుగు మేధో పరిపక్వతకు చిహ్నాలుగా నిలిచాయి. తెలుగు భాష మీద మక్కువతో ప్రారంభమైన చదువు, ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. (తెలుగు)తో కొనసాగింది. అనంతరం భాషా శాస్త్రంలోని ఆకర్షణతో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో మళ్లీ ఎం.ఎ. పూర్తిచేశారు. ఆచార్య తూమాటి దోణప్ప ప్రోత్సాహంతో భాషా విజ్ఞానానికి మరింత లోతుగా దూరారు. అనంతరం అమెరికాలోని కార్నెల్ విశ్వ విద్యాలయంలో పీహెచ్.డి సాధించి, ప్రపంచ భాషా పరిశోధనల దృక్కోణాన్ని సొంతం చేసుకున్నారు. అక్కడి ఆధునిక భాషాశాస్త్రాన్ని తెలుగుతో కలిపి చూడాలన్న దీక్ష ఆయనను విశేషంగా ప్రేరేపించింది. నోమ్ చామ్స్కీ రూపొందించిన ట్రాన్స్ఫర్మేషనల్ జనరేటివ్ గ్రామర్ సిద్ధాంతాన్ని తెలుగు భాషా నిర్మాణానికి అన్వయించి, 1975లో "తెలుగు వాక్యం" అనే గ్రంథాన్ని వెలువరించారు. ఈ రచన తెలుగు భాషాశాస్త్ర పరిశోధనల్లో నూతన పునాది వేసింది. తెలుగు వాక్యం ఎలా నిర్మితమవుతుంది? పదాల క్రమం, విభక్తులు, సంబంధ సూచక పదాలు, తాత్పర్య భేదాలు - ఇవన్నింటిపై శాస్త్రీయమైన విశ్లేషణ చేసి భాషా అధ్యయనానికి ఒక నూతన భూమికను అందించారు. ఆయన పరిశోధనలో మరో ముఖ్యమైన అంశం - తెలుగు వాక్యంలో పరస్పర అనుసంధానాల్ని గుర్తించి, వాటిని భాషా మనోవిజ్ఞాన శాస్త్ర పరంగా అన్వయించడం. భావాన్ని వ్యక్తీకరించడంలో భాష తీసుకునే వ్యూహాలు ఏవైనా, అవి అనుకరణ కంటే అవసరాలపై ఆధారపడి రూపకల్పనలుగా మారతాయని ఆయన తేటతెల్లంగా చెప్పారు. అంతేకాదు, "వచన పద్యం: లక్షణ చర్చ", "తెలుగులో వెలుగులు", "ఇంగ్లీష్-తెలుగు పత్రికా పదకోశం", "స్మృతి కిణాంకం" వంటి రచనలు భాషా విశ్లేషణలో కొత్త ఒరవడిని సూచించాయి. పత్రికల భాష, సామాన్య భాష, కవితా భాష, సాంఘిక భాషా ప్రయోగాలు- అన్నింటినీ శాస్త్రీయ కళ్ళద్దంతో చూడటంలో ఆయన ముందుండేవారు. భాషా శాస్త్రం మాత్రమే కాదు, సాహిత్య విమర్శలోనూ ఆయన వెలకట్టలేని కృషి చేశారు. 1986 నుంచి 1994 వరకూ ఆంధ్రజ్యోతి ఆదివారం సంచికలో వచ్చిన "చేరాతలు" శీర్షిక వ్యాసాలు ఒక సాహిత్య సంచలనంగా మారాయి. సమకాలీన కవిత్వాన్ని శాస్త్రీయంగా విశ్లేషించి, భావనకు శిల్పాన్ని చూపిస్తూ, కవిత్వం అనేది కేవలం అనుభూతి తుఫానుకాదు - ఒక నిర్మాణ శిల్పం అన్న విశ్వాసాన్ని ప్రసాదించారు. వచన కవిత్వాన్ని మర్మంగా అర్థం చేసుకునేందుకు, పాఠకుడికి ఓ శిక్షణగా "చేరాతలు" నిలిచాయి. ఆయన విమర్శా వ్యాసాలు విమర్శకి ఒక ప్రమాణంగా మారాయి. "చేరా పీఠికలు", "రెండు పదుల పైన", "చేరాతలు - సాహిత్య విమర్శ పరామర్శ" వంటి పుస్తకాలు విమర్శను ఓ 'ఆలంచనా'గా మలచాయి. కవిత్వం ఎలా చదవాలో, ఎలా అన్వయించుకోవాలో, దానికి తార్కికంగా ఎలా అర్థం చెయ్యాలో తెలియజేసే అభ్యాస గ్రంథాల్లా మారాయి. విశ్వవిద్యాలయాల్లో ఆయన బోధన పద్ధతిలో స్పష్టత, అధ్యాపకునిగా నిబద్ధత, శిష్యులను పరిశోధనా దిశగా నడిపించే శక్తి - ఇవన్నీ ఆయన్ని ఒక పాఠశాలగా మలిచాయి. పరిశోధకులు, భాషా శాస్త్రవేత్తలు, యువ రచయితలు ఆయనను ఓ మౌలికాధ్యాపకునిగా, మానసిక మార్గదర్శిగా భావించారు. అభిప్రాయ విభిన్నతను గౌరవించడంలో ఆయన గొప్పతనం అద్దంపట్టినట్లు కనిపిస్తుంది. కవిత్వం కోసం కవులను విమర్శించడం కాదు, సృజనాత్మకంగా రూపొందిన భావనలకు భావపరంగా, శైలీ పరంగా మార్గనిర్దేశం చేయాలనే తాపత్రయం ఆయన రాతల్లో ప్రతీ అక్షరంలో ప్రతిఫలించింది. 2002లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న "స్మృతి కిణాంకం" వ్యాస సంపుటి - ఒక విమర్శకుడి లోతైన అధ్యయనాన్ని, జీవితంపై తత్త్విక దృష్టిని, సాహిత్యపు అనుభవాన్ని మనసుకు హత్తుకునేలా రాసే శైలి తేటతెల్లం చేస్తుంది. ఒక్క వ్యాసం కాదు, ఒక్క రచన కాదు - ఆయన రాసిన ప్రతిదీ ఒక తత్వ విజ్ఞాన గల జ్ఞాపిక. చివరికి, ఆయన గురించి చెప్పుకోవాలంటే.. ఇది కేవలం ఒక శాస్త్రవేత్త జీవితం కాదు, భాషను ప్రేమించిన ఆచార్యుని సందేశం. "భాష అనేది నానుసమానంగా మాట్లాడదగ్గది కాదు, అనుసంధానంగా అర్థం చేసుకోవాల్సింది" అని ఆయన విశ్వసించారు. కవిత్వం అనేది 'చెప్పలేని భావనను' నిర్మాణపూర్వకంగా చెప్పే ఒక ప్రయత్నమని ఆయన నిర్వచించారు. విమర్శ అనేది విమర్శించాలనే కక్షతో కాదు, అర్థంచేసుకోవాలన్న అవసరంతో జరిగే ప్రయాణమని ఆయన చూపించారు. డాక్టర్ చేకూరి రామారావు రచనలు, పరిశోధనలు, భావప్రవాహాలు - ఇవన్నీ కలిసిపోయి తెలుగు మేధోలోకానికి ఒక గంభీరమైన శాస్త్రీయ స్వరం అందించాయి. ఆయన మరణం తెలుగుకు తీరని లోటు అయినా, ఆయన రచనలతో తెలుగులో తాత్త్విక ప్రకాశం చెరిగిపోదు. ఆయన పేరిట వెలువడిన ప్రతి పుస్తకంలో, ప్రతి ఉదాహరణలో, ప్రతి శైలిలో తెలుగు భాషా విజ్ఞానానికి పరాకాష్ట కనిపిస్తుంది.ఆయన జీవితం ఒక భాషా యాత్ర. ఆ యాత్ర నుంచి వెలిసిన ప్రతీ పదం... ప్రతీ పాఠం... ప్రతీ విమర్శా ఉదాహరణ... భవిష్యత్తు పరిశోధకులకు వెలుగు దారి చూపుతాయి.

# అపర భగీరథుడు ఆర్థర్ కాటన్

"నిత్య గోదావరీ స్నాన పుణ్యదోయోమహమతిః, స్మరామ్యాంగ్లేయ దేశీయం కాటనుం తం భగీరథం" ఆంధ్ర ప్రదేశ్ లోని ఉభయ గోదావరి నదీ తీర వాసులు గోదావరీ స్నానాల సమయంలో సంకల్పం చేసేప్పుడు పఠించే సాంప్రదాయం ఆచరిస్తారు. అపర భగీరథుడైన ఆంగ్లేయ ఇంజినీర్ సర్ ఆర్థర్ కాటన్ కారణంగా తాము నిత్యం ఉదయాన్నే గోదావరి స్నానమాచరించే భాగ్యం కలిగిందన్నది దాని సారాంశం. కేవలం గోదావరి స్నానమాచరించే అవకాశమే కాదు, తమ జీవితాల్లో సమూల మార్పులకు మూలం ఆర్థర్ కాటన్ ఆలోచనే అని గోదావరి తీర వాసులు నేటికీ విశ్వసిస్తారు. అందుకు అనుగుణంగా ఆయనను నిత్యం తమ పూజా మందిరంలో కొలిచేవాళ్లు, తమ ఇంటి వద్ద, సమీపాలలో కాటన్ మహాశయుని విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఆరాధించేవాళ్లు చాలామంది కనిపిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రగతిలో అనేక అంశాలలో గోదావరి, కృష్ణా తీరం ముందు ఉండడంలో కాటన్ శ్రమ ఉందని భావించక తప్పదు. కాటన్ దొర అని గోదావరి ప్రజలు అభిమానంగా పిలుచుకొనే జనరల్ సర్ ఆర్థర్ కాటన్ (మే 15, 1803 - జూలై 24, 1899) బ్రిటిష సైనికాధికారి, నీటిపారుదల ఇంజనీరు. కాటన్ తన జీవితాన్ని బ్రిటిష భారత సామ్రాజ్యములో నీటిపారుదల, నావికాయోగ్యమైన కాలువలు కట్టించడానికి జీవితాన్ని ఫణంగా పెట్టిన మేధావి, కార్యశీలి. కాటన్ 15 ఏళ్ల వయసులో ఈస్ట్ ఇండియా కంపెనీ ఇంజనీరింగు సర్వీసుల్లో చేరి శిక్షణ పొందారు. 1819లో రాయల్ ఇంజనీర్స్ దళంలో సెకండ్ లెఫ్టినెంట్‌గా నియమితుడైన ఆయన విధి నిర్వహణలో భాగంగా 18 ఏళ్ల వయసులో భారత దేశానికి వచ్చి మొదటిసారిగా మద్రాస్‌లో ఉద్యోగిగా పనిచేశారు.

అక్కడి నుంచి ఈస్ట్ ఇండియా కంపెనీ తరుపున దక్షిణ భారత చెరువుల శాఖకు ఇంజనీర్‌గా నియమితులయ్యారు. ఆ సమయంలో 1828-29 మధ్య కాలంలో కావేరీ నది వరద సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేశారు. కరువు పీడిత ప్రాంతం గోదావరి డెల్టాగా రూపాంతరం చెందడంలో ధవళేశ్వరం వద్ద నిర్మించిన ఆనకట్ట ప్రధాన పాత్ర పోషించింది. అప్పటి జిల్లా అధికారిగా ఉన్న సర్ హెన్రి మౌంట్ పంపించిన నివేదిక ఆధారంగా ఆనకట్ట నిర్మాణం ఆలోచన తెరమీదకు వచ్చింది. ఆర్థర్ కాటన్ అనే ఇంజనీరుకు సదరు ప్రతిపాదన అప్పగించి, సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని బ్రిటీష్ ప్రభుత్వం అప్పగించడంతో ఆయన అందుకు అనువైన ప్రాంతం కోసం సుదీర్ఘ అన్వేషణ చేశారు. అలా 1840లోనే కృష్ణా నదిపై ఆనకట్ట నిర్మాణ సాధ్యాసాధ్యాలపై ఆయన రూపొందించి, ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను అప్పటి మద్రాసు గవర్నరు మార్కస్ ట్వేల్ డేల్ ఆమోదించారు. లండన్‌లోని బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆమోదానికి పంపించారు. ప్రాజెక్టు రిపోర్టును పరిశీలించిన తర్వాత, 1846 ధవళేశ్వరం వద్ద గోదావరిపై ఆనకట్టను కాటన్ ఆధ్వర్యంలో నిర్మించేందుకు లండన్ నుంచి అనుమతి లభించింది. 1847 ఏప్రిల్ నెలలో ఆనకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆనకట్ట నిర్మాణంలో పది వేలమంది కూలీలతో పాటుగా ఐదు వందల మంది వడ్రంగులు, ఐదు వందల మంది కమ్మరులను వినియోగించారు. ధవళేశ్వరం వద్ద గోదావరి సుమారుగా 6 కి.మీ. వెడల్పు ఉంటుంది. 1847 అగస్టు మూడో వారంలో రైల్వే వ్యాగన్ల ద్వారా ఉక్కు, రాయిని ధవళేశ్వరానికి తరలించారు. దాంతో యంత్ర సామాగ్రితో నిర్మాణపు పనులు ముమ్మర మయ్యాయి. నది ఒడ్డుకు చేర్చిన రాళ్లు, ఇతర సామగ్రిని పడవల ద్వారా నదిలోని నిర్మాణ ప్రాంతానికి రవాణా చేసేవారు. ఇందుకు 25 టన్నుల భారం మోయగల 18 నావలను వినియోగించారు. కాటన్ కు కూలీలతో పాటుగా ఇంజనీర్లయిన భారతీయులు కూడా కొందరు తోడుగా ఉన్నారు. వారిలో తొలి నాటి ఇంజనీర్లలో ఒకరైన రాజ్ బహదూర్ వీణం వీరన్న కూడా ఉన్నారు. కాటన్ పర్యవేక్షణలో ఈ ఆనకట్టను వేగంగా పూర్తి చేశారు. తర్వాత 1852 గన్నవరం అక్విడక్టు పనులు కూడా కాటన్ ప్రారంభించారు. ఐదేళ్ల లోనే నిర్మాణం జరగడంతో 1852 నాటికి అందుబాటు లోకి వచ్చింది. ధవళేశ్వరం వద్ద ప్రస్తుతమున్న సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్‌కి పూర్వ రూపంగా ఆనకట్ట ఉండేది. అనేక వరదల తాకిడికి ఆనకట్ట దెబ్బ తినడంతో చివరకు 1970వ దశకంలో కొత్తగా బ్యారేజ్ నిర్మాణం చేశారు. 20వ శతాబ్దం తొలినాళ్లలోనే ఆయా ప్రాంతాల్లో వెనువెంటనే ఆరు లక్షల ఎకరాల భూమి సాగు కిందికి రావడం తో పాటు, పారిశ్రామికాభివృద్ధి, విస్తారంగా పంటలు, రవాణా సదుపాయాలు ధవళేశ్వరం ఆనకట్ట ద్వారా గోదావరి జల ప్రవాహం ద్వారా లభించాయి. కృష్ణానదిపై విజయవాడ వద్ద ఆనకట్టకు ప్రోద్బలం కూడా కాటన్ దే. ఆయన బెంగాల్, ఒడిసా, బీహారు, మొదలైన ప్రాంతాల నదులను మానవ ఉపయోగం చేయడానికి ఎన్నో పరిశోధనలు, పరిశీలనలు చేశాడు. తెలుగు వారే కాదు తమిళులు, ఒరియాలు, బెంగాలీలు, ఒరియాలు, బీహారీలు మొత్తం భారతీయులే ఆయనకు ఎంతో రుణ పడి ఉంటారు. తమపాలిట దుఃఖదాయినిగా ఉన్న గోదావరిని, ప్రాణదాతగా మార్చిన ఆర్థర్ కాటన్... అపర భగీరథునికి, ప్రాతః స్మర స్మరణ చేయడం తప్ప ఏమిచ్చుకో గలరు.

# ఫలదాయిని చుక్కల అమావాస్య

ఆషాఢమాసంలోని చివరి రోజైన చుక్కల అమావాస్య రోజున పితృదేవతలను తల్చుకున్నా, గౌరీవ్రతం చేసినా, దీపపూజ నిర్వహించినా గొప్ప ఫలితం దక్కుతుందని నమ్మకం. హిందూ పంచాంగంలో జనవరిలో వచ్చే మకర సంక్రాంతికి ఎంత ప్రాముఖ్యత ఉందో, జులై మాసంలో వచ్చే కర్కాటక సంక్రాంతికి కూడా అంతే ప్రాధాన్యత ఉంది. మకర సంక్రాంతి సమయంలో ఉత్తరాయణం మొదలైతే, కర్కాటక సంక్రాంతికి దక్షిణాయనం మొదలవుతుంది. దక్షిణాయన కాలంలో పితృదేవతలు మనకు సమీపంలోనే ఉంటారని చెబుతారు. అందుకనే దక్షిణాయంలో వచ్చే తొలి అమావాస్య రోజున వారికి ఆహ్వానం పలుకుతూ తర్పణాలను విడిస్తే మంచిదని సూచిస్తారు. అదే చుక్కల అమావాస్య. ఇక ఆషాఢ మాసంలో చేసే జప తపాలకు, దాన ధర్మాలకు విశేషమైన ఫలితం లభిస్తుందని పెద్దల మాట. కాబట్టి ఈ రోజున పెద్దలని తల్చుకుంటూ పితృ కర్మలు నిర్వహించినా, వారి పేరున దాన ధర్మాలు చేసినా పెద్దల ఆత్మ శాంతిస్తుందని విశ్వాసం. ఆషాఢ అమావాస్య రోజున గౌరీ పూజ చేయడం కూడా మంచిది. ఆషాఢ అమావాస్య మర్నాటి నుంచి శ్రావణ మాసం మొదలవుతుంది. శ్రావణ మాసం అంటే పెళ్లి ముహూర్తాలు మొదలయ్యే కాలం. కాబట్టి ఈ శ్రావణంలో అయినా మంచి పెళ్లి సంబంధం కుదరాలని కోరుకుంటూ, మాసానికి ముందు రోజున కన్నెపిల్లలు గౌరీదేవిని పూజిస్తారు. ఇందుకోసం పసుపు ముద్దని గౌరీదేవిగా భావించి, ఆమెను కొలుచు కుంటారు. బియ్యపు పిండితో చేసిన కుడుములను అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ రోజు గౌరీపూజ చేసుకుని ఆమె రక్షను ధరించిన అవివాహితులకు త్వరలోనే వివాహం జరుగుతుందని నమ్ముతారు.ఈ అమావాస్య రోజున అవివాహితలే కాదు... కొత్త కోడళ్లు, వివాహితులు కూడా 'చుక్కల అమావాస్య' పేరుతో ఒక నోముని నోచుకుంటారు. ఇందుకోసం గౌరీపూజని చేసి, సందెవేళ వరకు నిష్ఠగా ఉపవాసాన్ని ఆచరిస్తారు. అమ్మవారి ముందు నిర్ణీత చుక్కలు పెట్టి వాటి మీద దారపు పోగులను ఉంచుతారు. ఆ దారపు పోగులను ఒక దండగా అల్లి మరునాడు ధరిస్తారు. స్తోమత ఉన్నవారు నోము సందర్భంగా బంగారపు చుక్కలను కూడా దానం చేసేవారట. అషాఢమాసంతో సూర్యుడు దక్షిణాయనానికి మరలుతాడు. రాత్రివేళలు పెరుగుతాయి, చలి మొదలవుతుంది. చలి, చీకటి అనేవి అజ్ఞానానికి, బద్ధకానికీ, అనారోగ్యానికీ చిహ్నాలు. వాటిని పారద్రోలి వెలుగుని, వేడిని ఇచ్చేవి దీపాలు. అందుకు సూచనగా దీపపూజని చేస్తారు. లక్ష్మీప్రదమైన శ్రావణమాస ప్రారంభానికి ముందు వచ్చే అమావాస్య కనుక ఈ రోజు అధికసంఖ్యలో దీపాలను పెట్టి లక్ష్మీదేవిని పూజించడం మంగళ ప్రదమని ధర్మశాస్త్ర వచనం. ఇలా దీప ప్రజ్వలనము చేయడం వలన పితృదేవతలు సంతోషించి వారి ఆశీస్సులు మనకు అందిస్తారని విశ్వాసం. ఆషాడ అమావాస్యను మహారాష్ట్రలో 'గటారి అమావాస్య' అని కూడా అంటారు. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ వంటి భారతదేశ ఉత్తర పరిస్థితులలో హరియాలీ అమావాస్య ఆనందం చాలా గొప్పది. ఇది వివిధ ప్రాంతాలలో ప్రసిద్ధి చెందింది, ఆషాఢ అమావాస్యను కర్ణాటకలో 'భీమన అమావాస్య', ఆంధ్ర ప్రదేశ్‌లో 'చుక్కల అమావాస్య', ఒరిస్సాలో 'చిటలగి అమావాస్య', గుజరాత్ రాష్ట్రంలో 'హరియాలి అమావాస్య'గా కూడా జరుపుకుంటారు. వివాహిత మహిళలు సంతోషకరమైన వైవాహిక జీవితం కోసం గౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు.

# బెంగళూరులో ఫ్లిప్‌కార్ట్ 'ఫుడ్ ఫెస్ట్ 2.0'




విశాఖపట్నం, జూలై 2025: భారతదేశంలో స్వదేశీ ఈ-కామర్స్ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ బెంగళూరులో జూలై 8, 9వ తేదీలలో 'ఫుడ్ ఫెస్ట్ 2.0' నిర్వహించింది. ఇది రెండో ఎడిషన్. జూలై 5 నుంచి జూలై 10వ తేదీ వరకు క్యూరేటెడ్ సేల్ ద్వారా ఈ ఫెస్ట్ ఆన్‌లైన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ కన్స్యూమబుల్స్ (బ్యూటీ, ఎఫ్‌ఎంసీజీ, హెల్త్‌కేర్) సీనియర్ డైరెక్టర్ నిశాంత్ దలాల్ మాట్లాడుతూ ఈ ఫుడ్ ఫెస్ట్ ద్వారా గౌర్మెట్ ఫుడ్ డిస్కవరీ, స్టోరీ టెల్లింగ్, కమ్యూనిటీ నేతృత్వంలోని వాణిజ్యం కొత్త యుగాన్ని నిర్మిస్తున్నామన్నారు. ప్రతి భారతీయుడికి ఇష్టమైన గమ్యస్థానంగా ఫ్లిప్‌కార్ట్‌ను మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ ఉత్సవం క్రియేటర్లు, చెఫ్‌లు, సెలబ్రిటీలు, బ్రాండ్‌లు, కస్టమర్ల రుచి, సాంకేతికత భాగస్వామ్య వేడుకలో ఒకచోట చేర్చిందన్నారు. కేటగిరీ ఆవిష్కరణ స్థిరమైన వృద్ధిని పెంపొందించే ప్లాట్‌ఫారమ్‌లను నిర్మించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా హప్పిలో వ్యవస్థాపకుడు, సీఈఓ వికాస్ నహర్ మాట్లాడుతూ ఫుడ్ ఫెస్ట్ 2025 కోసం ఫ్లిప్‌కార్ట్‌తో భాగస్వామ్యం ఆనందంగా ఉందన్నారు. ఆన్‌లైన్, ఆన్-గ్రౌండ్ రెండింటిలోనూ ఫుడ్-ఫార్వర్డ్ వినియోగదారులతో నేరుగా కనెక్ట్ అవ్వడం ద్వారా మా ఉత్పత్తులపై అపారమైన ప్రేమను చూశామన్నారు. ఈ సందర్భంగా జైడస్ వెల్నెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లలిత్ అహుజా మాట్లాడుతూ ఫ్లిప్‌కార్ట్ ఫుడ్ ఫెస్ట్ 2025 మా ఉత్పత్తి కథను ఆకర్షణీయంగా, విద్యాపరంగా ఉండే ఫార్మాట్‌లో జీవం పోయడానికి అత్యంత సముచితమైన వేదికను అందించిందన్నారు. ప్యానెల్ చర్చలు, ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా వినియోగదారులతో నేరుగా కనెక్ట్ అవ్వగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చెఫ్‌లు, అగ్రశ్రేణి క్రియేటర్లు, ఐకానిక్ బ్రాండ్‌లు, ఆహార ప్రియులు పాల్గొన్నారు. ఫ్లిప్‌కార్ట్ ఫుడ్ ఫెస్ట్ 2.0 అసాధారణ స్థాయి, ఆకర్షణను చూసింది. 40కు పైగా ఎంగేజ్‌మెంట్ జోన్‌లు, 10 బ్రాండ్ ఆవిష్కరణలు, 30కు పైగా బ్రాండ్ షోకేస్‌లు, 100 మిలియన్లకు పైగా ఆన్‌లైన్ ఇంప్రెషన్‌లు, సందర్శనలు, ఇన్ఫ్లుయెన్సర్లు, హాజరైన వారిచే సృష్టించబడిన 1000 కంటే ఎక్కువ అసలైన కంటెంట్‌తో 25,000 కంటే ఎక్కువ మంది సందర్శకులను ఆకర్షించింది. ఇవి ఆహ్లాదకరమైన, ఇంటరాక్టివ్ ఫార్మాట్‌లో ఉద్భవిస్తున్న ఆహార ధోరణులు, బ్రాండ్ కథనాలతో నేరుగా పాల్గొనడానికి వీలు కల్పించాయి. ఈ అనుభవంలో అత్యంత కీలకంగా ప్రముఖ చెఫ్‌లు పూజా ధింగ్రా, రణవీర్ బ్రార్ ఉన్నారు, వారు ప్రత్యక్ష మాస్టర్‌చెఫ్ కలినరీ తరగతితో ప్రేక్షకులను ఆకర్షించారు. చెఫ్ పూజా ధింగ్రా ఔత్సాహిక హోమ్ బేకర్లకు అందుబాటులో ఉన్న పద్ధతులతో ఆధునిక భారతీయ డెజర్ట్‌లను తయారు చేయటం ప్రదర్శించారు. చెఫ్ రణవీర్ బ్రార్ అధిక-శక్తి కలిగిన వంట సెషన్‌తో ఆకట్టుకున్నారు, సమకాలీన పద్ధతులకు అనుగుణంగా పునఃరూపకల్పన చేయబడిన ప్రాంతీయ రుచులను ప్రదర్శించారు. ప్రముఖ హాస్యనటుడు రాహుల్ సుబ్రమణియన్ స్టాండ్-అప్ కామెడీ ద్వారా తన ప్రత్యేక ప్రతిభను వేదికపైకి తీసుకువచ్చారు, ఈ కార్యక్రమానికి ప్రముఖ టెలివిజన్ వ్యక్తిత్వం, పాకశాస్త్ర ఔత్సాహికురాలు, గోరెట్టి ఆతిథ్యం ఇచ్చారు. వీరు భారతీయ ఆహారం %ం% ఆరోగ్య వినియోగదారులను సృష్టికర్తలు, బ్రాండ్ నాయకత్వంతో పునర్నిర్వచించే కొత్త యుగ బ్రాండ్‌లపై దృష్టి సారించిన ప్యానెల్ చర్చకు నాయకత్వం వహించారు. ఈ ప్యానెల్ చర్చలు ఆహారం, వెల్నెస్ పర్యావరణ వ్యవస్థ నుండి కీలక స్వరాలను ఒకచోట చేర్చాయి, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలు, క్లీన్-లేబుల్ ట్రెండ్‌లు మరియు డి2సి అవకాశాలపై విలువైన దృక్పథాలను అందించాయి.

# పీఎం శ్రీ పాఠశాలకు రూ 10 లక్షల చొప్పున నిధులు

నారాయణఖేడ్,జూలై 23(ప్రుదయం ప్రతినిధి): జిల్లాలో అటల్ టింకరింగ్ ల్యాబ్ కింద ఎంపికైన పిఎంశ్రీ 37 ఉన్నత పాఠశాలలకు రూ 10 లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి తెలిపారు. కొండాపూర్ మండలం తొగర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండో రోజు సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రయోగాత్మకంగా బోధించేందుకు సైన్స్ ల్యాబ్ లను మంజూరు చేసినట్లు చెప్పారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు

మానకొండూరు,జూలై 23(ప్రుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ ప్లాజా వద్ద బుధవారం రాజీవ్ రహదారిపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలు కాగా, ఒక పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికులు క్షతగాత్రులను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కారు హైదరాబాదు నుండి కరీంనగర్ వెళ్తుండగా ప్రమాదం. సంఘటన స్థలానికి చేరుకున్న ఎల్ఎండి ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి.



ఖానాపురం జూలై 23(ప్రుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.కె జానీ(58) గుండెపోటుతో మృతి చెందగా మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.కె లాల్ సాహెబ్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి గిరగాని నర్సయ్య, నాయకులు చాంద్ పాషా, రింగిడి వెంకటేశ్వర్లు, నరగాని సమ్మయ్య, ఎస్.కె ఖాదర్ పాషా, సోమా వెంకన్న, షరీఫ్, జాన్ షరీఫ్,అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

సిద్దిపేట, జూలై 23(ప్రుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మునిగడప లింగమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందిన విషయాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తెలుసుకొని బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, తక్షణ సహాయంగా 5000 రూపాయలు అందజేశారు. వారితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ బీజేపీ అధ్యక్షులు మనోహర్ యాదవ్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్, తదితరులు ఉన్నారు.

# సోమగూడెంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు



కాసిపేట, జూలై 23 (ప్రుదయం విలేకరి ) కాసిపేట మండలంలోని సోమగూడెం గ్రామంలో బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. సోమగూడెంతో పాటు చుట్టు పక్కల గ్రామాల మహిళలు భారీగా తరలి వచ్చారు. గ్రామంలో డప్పుచప్పుళ్లు, నృత్యాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారికి బోనాలతో వచ్చి భక్తి శ్రద్ధలతో నైవేద్యాన్ని సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొరికొప్పుల ప్రమీల గౌడ్, రాజ్య లక్ష్మీ, వెంకట లక్ష్మీ, కొయ్యాడ శ్రీనివాస్, ప్రశాంత్, రామా గౌడ్, మహిళలు భారీగా పాల్గొన్నారు.

## బీటీ రోడ్ నిర్మాణానికి మంత్రి శ్రీహరి భూమి పూజ

దేవరకద్ర, జూలై 23(ప్రుదయం ప్రతినిధి): దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం ఉంద్యాల మెయిన్ రోడ్డు నుండి రూ. 2కోట్ల 70 లక్షల నిధులతో ఉంద్యాల తాండవరకు నిర్మిస్తున్న బీటీ రోడ్ నిర్మాణానికి బుధవారం మంత్రి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో కలిసి భూమి పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలలో రహదారులు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మధిరలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



మధిర,జూలై23 (ప్రుదయం ప్రతినిధి): మధిర పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన బంద్ విజయవంతం చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మదువల్లిలక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్ లను ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని,ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని,అద్దె భవనాల్లో ఉంటున్న గురుకులాలకు పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలని,సంక్షేమ హాస్టల్లో డైనింగ్ హాల్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ ఎంఈఓ,డీఈవో,పోస్టులను భర్తీ చేయాలని,సంక్షేమ హాస్టల్స్ లో సమయానుకూలంగా డైట్ బిల్స్ ని చెల్లించాలని,ప్రతినెల కాస్మోటిక్ చార్జీలను విద్యార్థులకు అందించాలని, శిథిలావస్థలో ఉన్న పాఠశాల బిల్డింగ్స్ ప్లేస్ లో నూతన భవనాల నిర్మించాలని, రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల ఎత్తివేతలను ఉపసంహరించుకోవాలని,నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్లతో బంద్ చేపట్టడం జరిగిందని గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ప్రభుత్వ విద్యను పటిష్టం చేసే దానికోసం కృషి చేయాలని విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. బంద్ ను జయప్రదం చేసిన ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలో పాఠశాలల విద్యార్థులకు, ప్రైవేటు కళాశాలల పాఠశాలల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మధిర మండల నాయకులు గోపినాథ్, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు నరేంద్ర సాయి, గోపి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ నర్సంపేట డిపో ఆధ్వర్యంలో మహాలక్ష్మి సంబరాలు

## ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి.



నర్సంపేట జూలై 23(ప్రుదయం ప్రతినిధి): నర్సంపేట డిపో బస్టాండ్ ఆవరణలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆధ్వర్యంలో 200కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల ప్రయాణ చార్జీలను ఆదాచేసుకున్న సందర్భంగా మహాలక్ష్మి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ జి. సంధ్యారాణి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డీవో పి. ఉమారాణి, పాల్గొని బెస్ట్ ఉమెన్ ప్యాసెంజర్ లు గౌతమి, స్వప్న, ప్రవంతి లను శాలువతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు. అనంతరం మహాలక్ష్మి ఫ్రీ ట్రావెల్, మహిళా సాధికారత అనే అంశం మీద వ్యాసరచన రాసిన విజేతలు గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులు హెప్సిబా, రియాజ్ సుల్తానా మరియు గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థినులు స్నిత, సంధిత లను బహుమతులు అందజేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి మాట్లాడుతూ నర్సంపేట డిపో ఉద్యోగుల సహకారంతో మహాలక్ష్మి ఉచిత ప్రయాణం విజయవంతంగా నడుస్తుందని మహిళా ప్రయాణికులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు.

*మా విద్యార్థులకు ప్రథమ ద్వితీయ స్థానం రావడం అభినందనీయం. పాఠశాల ప్రిన్సిపాల్ పోడం కాంతారావు.*



నర్సంపేట జూలై 23(ప్రుదయం ప్రతినిధి): నర్సంపేట ఆర్టీసీ డిపో వారి ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం -మహిళల సాధికారత అనే అంశం పై ది : 22.07.2025 నాడు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బాలికలకు నిర్వహించిన 'వ్యాస రచన పోటీలలో నర్సంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు బేబి. హెప్సిబా మొదటి స్థానం, రెండవ స్థానం ఎండి రియాజ్ సుల్తానా సాధించి నందుకు ప్రధానోపాధ్యాయులు పోడెం. కాంతారావు మరియు ఉపాధ్యాయులు ఆ విద్యార్థులను అభినందించారు. డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంధ్యా రాణి చేతుల మీదుగా బహుమతిని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెట్టిన మహా లక్ష్మి పథకం లో భాగంగా రవాణా సంస్థలో ఉచిత ప్రయాణాన్ని మహిళలు ఉపయోగించుకొని రూ. 200 కోట్లు ఆదాయాన్ని రవాణా సంస్థ ఆర్జించిన శుభసందర్భంగా ఈ పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం అందించే వివిధ పథకాలను మహిళలు ఉపయోగించుకొని ఆర్థిక స్వాలంభన దిశగా ఎదగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మికి అభినందనలు తెలియజేశారు.

# రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

## రైతులకు అందవలసిన పరిహారం, వక్ఫ్ బోర్డు ఖాతాలో జమ: కొండపల్లి శ్రీధర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు



మధిర జూలై 23 (ప్రుదయం ప్రతినిధి) మధిర మండల పరిధిలో నాగపూర్ అమరావతి జాతీయ రహదారి విస్తరణ లో భూములు కోల్పోతున్న రైతులకు కేంద్ర ప్రభుత్వము ఉదారంగా వ్యవహరించి న్యాయమైన పరిహారం ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము నిర్లక్ష్యం అలసత్వం కారణంగా పరిహారం వాస్తవ రైతులకు కాకుండా వక్ఫ్ బోర్డ్ కు జమ చేశారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మాటూరు రెవెన్యూ పరిధిలోని సుమారు 200 ఎకరాల భూములు దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటూ పట్టాదారు పాస్ పుస్తకాలు సైతం కలిగి ఉన్నారని కెసిఆర్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చినటువంటి ధరణి పోర్టల్ తప్పుల కారణంగా ఆ భూములు వక్ఫ్ బోర్డుగా నమోదు కావడంతో రైతులు కోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తున్నారని ధరణి పోర్టల్ రైతులకు ఇబ్బందిగా మారిందని దాన్ని ప్రక్షాళన చేస్తామని పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు రెవెన్యూ రికార్డులను సరిచేయాలని న్యాయపోరాటం చేస్తున్న రైతులకు అండగా నిలవాల్సింది పోయి సదరు భూమి నుండి ప్రాజెక్టు విస్తరణలో పోతున్న 10 ఎకరాల భూమికి కేంద్రం ఇచ్చిన పరిహారాన్ని వక్ఫ్ బోర్డు కు జమ చేయడం చూస్తుంటే ప్రభుత్వం రైతుల పట్ల ఎంత నిర్లక్ష్యంగావ్యవహరిస్తుందోఅర్థమవుతుందన్నారు.పరిహారం అందించే విషయంలో టైటిల్ డిస్ప్యూట్ ఉన్నప్పుడు క్షేత్రస్థాయిలో రెవెన్యూ తప్పిదాలను సరిదిద్దుకొని వాస్తవ సాగుదారులకు పరిహారం ఇవ్వకుండా ఏకపక్షంగా అనాలోచితంగా వక్ఫ్ బోర్డు కు ఎలా సుమారు రెండు కోట్ల రూపాయలు ఎలా జమ చేశారో చెప్పాలన్నారు.ఖమ్మం జిల్లా నుంచి నేతృత్వం వహిస్తున్న రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మధిర శాసనసభ నుంచి నేతృత్వం వహిస్తున్నటువంటి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి భూములు కోల్పోతున్న రైతులకు కేంద్ర ప్రభుత్వము ఇచ్చే పరిహారాన్ని అందించే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భూబాధితులతో కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు శివరాజ్ సుమంత్, జిల్లా నాయకులు రామిశెట్టినాగేశ్వరావు,మర్కకట్ల స్వర్ణాకర్, కుంచం కృష్ణారావు, పాపట్ల రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి, బియ్యవరపు రామకృష్ణ,మాదిరాజ్ సాయిరాం,ఎండి గౌసు శంకర్రదితరులు పాల్గొన్నారు.


## డిటిఎఫ్ సభ్యత్వ నమోదు లో ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలి

**డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య.**



చెన్నారావుపేట జూలై 23(ప్రుదయం ప్రతినిధి): డిటిఎఫ్ సభ్యత్వ నమోదులో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య కోరారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో డిటిఎఫ్ సభ్యత్వ నమోదును చేయించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం జరిగే పోరాటంలో డిటిఎఫ్ ముందుండి పోరాడుతుందన్నారు. దశాబ్దాలుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న డిటిఎఫ్ లో ఉపాధ్యాయుల సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్. ఉమాశంకర్ జిల్లా కౌన్సిలర్లు యాకన్న, కొమురయ్య, వెంకటేశ్వర్లు, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు, తదితరులు పాల్గొన్నారు

# అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం



లక్షెట్టిపేట, జూలై 23 (ప్రుదయం ప్రతినిధి): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఇంటిగ్రేటెడ్ బిఏ. బిఈడి కోర్సులో బోధించడానికి అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మహిత్ర సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎకనామిక్స్ 1, పొలిటికల్ సైన్స్ 1, ఎడ్యుకేషన్ 1, ఇంగ్లీష్ 1,సైకాలజీ సబ్జెక్టుల ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. పీజీ లో 55 శాతం,బీఈడీ. నెట్, సెట్, పీహెచ్ డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులను ఈనెల 30 వరకు ధ్రువపత్రాలతో కళాశాలలో దరఖాస్తులను అందజేయాలని తెలిపారు.

## వర్షం నీళ్లతో జలమయమైన కాలనీలు

కరీంనగర్,జూలై 23(ప్రుదయం ప్రతినిధి: కరీంనగర్ నగరంలో రాత్రి నుంచి వర్షం పడుతోంది. పట్టణంలోని పలు కాలనీలు మొత్తం జలమయమైంది. ప్రజలు ఇంట్లో నుంచి బయటకు రాలేని పరిస్థితిలో ఉన్నారు. ప్రతి సారి వర్షం పడినప్పుడు ఇదే పరిస్థితి ఉంటుందని కాలనీవాసులు అంటున్నారు. సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతోనే వర్షపు నీరు కాలనీలో ఆగి ఇంట్లోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.

యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్.



నర్సంపేట జూలై 23(వృదయం ప్రతినిధి): నర్సంపేట తెల్లవారుజామున మూడు గంటలకు విద్యార్థి నాయకుడు మొగిలిచర్ల సందీప్ ప్రివెంట్ కస్టడీ తీసుకోవడం జరిగినది ఈరోజు చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న సందర్భంలో అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని అన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, హాస్టల్ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు, మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం, కొత్త మండలాలలో కేజీబీవీ హాస్టల్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం, ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలలో ఫీజుల నియంత్రణ,యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# అనంతలక్ష్మి దశ,దిన,కర్మకు హాజరై నివాళులర్పించిన స్విమ్మర్స్ అసోసియేషన్



మధిర జూలై 23 (వృదయం ప్రతినిధి) మధిర పట్టణ ప్రముఖులు, బిజెపి నాయకులు, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు సతీమణి, మధిర కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుళ్ల బాల కోటేశ్వరరావు మాతృమూర్తి ఇరుకుళ్ళ అనంతలక్ష్మి దశ,దిన,కర్మకు హాజరై నివాళులర్పించిన సిమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, పల్లబోతు ప్రసాదరావు,ఎలమద్ది రాము, గందూరి రాంబాబు, చల్లా సత్యనారాయణ, జింకల కోటేశ్వరరావు, లింగంపల్లి అప్పారావు, ఆవుల సంతోష్, ఒట్టే సైదులు, షేక్ జానీ, కంచి పోగు ఆదామ్, శాఖమూడి బ్రహ్మయ్య, మాచర్ల శ్రీను, షేక్ మౌలాలి, మార్తా శ్రీనివాస్, మరియు దేవిశెట్టి రంగారావు, సిహెచ్ వివిఎల్ నరసింహారావు, కుంచం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఎరువుల దుకాణాలు తనిఖీ,రైతులకు అందుబాటులో యూరియా

మధిర జూలై 23(వృదయం ప్రతినిధి) మధిర మండలంలోని మధిర,రాయపట్నం గ్రామాల్లోని వివిధ ఎరువుల దుకాణాలను ఏడిఏ మధిర శ్రీ విజయ చంద్ర తనిఖీ చేయడం జరిగింది. మండలంలో బుధవారం వరకు 220 టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉందని రైతులెవరు యూరియా కోసం ఆందోళన పడవద్దని తెలియజేయడం జరిగింది.ఎరువుల డీలర్ల స్టాక్ రిజిస్టర్,ఫార్మర్ సేల్ రిజిస్టర్,బిల్ బుక్,ఇన్వాయిస్ లను పరిశీలించడం జరిగింది.స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది.డీలర్లు ఎరువుల కృత్రిమ



కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.అలానే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.మండలంలోని టపాసుల దుకాణాలను మరియు కోళ్ల ఫారాలను తనిఖీలు చేసి టపాసుల తయారీలో మరియు కోళ్ల దాణాలో ఎట్టి పరిస్థితుల్లో యూరియా వాడరాదని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ కే సాయి దీక్షిత్ గారు,ఏఈఓలు నికిత,గురుమూర్తి పాల్గొన్నారు

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

- మహిళా సంఘాల వ్యాపారాలకు ప్రభుత్వం చేయూత అందిస్తుంది
- అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద



మంచిర్యాల జిల్లా జూలై 23(వృదయం ప్రతినిధి): పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేటలో గల సాయిమిత్ర గార్డెన్స్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు – 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో పేద ప్రజల కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అధికార యంత్రాంగం సమన్వయంతో అమలు చేస్తూ ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరయ్యాయని, బేస్మెంట్ వరకు నిర్మించుకున్న దాదాపు 1 వేయి మంది లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం లబ్ధిదారులు 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, తద్వారా బిల్లు మంజూరు ప్రక్రియ త్వరగా జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేదల సొంతింటి కలల నెరవేరుస్తుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెల 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించడంతో పాటు 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు రాష్ట్రమంతా ఉచిత బస్సు ప్రయాణం అందిస్తూ దాదాపు 18 వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని, మహిళలపై ఒక్క పైసా భారం పడకుండా ఉచిత ప్రయాణం అందిస్తుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దాదాపు 900 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రజాపంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, 3 నెలల సన్న బియ్యం అందించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకం ద్వారా 9 వేల కోట్ల రూపాయలు వానాకాలం పంట సాగు ప్రారంభానికి ముందే రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, రుణమాఫీ పథకంలో భాగంగా 23 వేల కోట్ల రూపాయలు రైతు రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. దినసరి కార్మికులకు కనీస వేతన ధరను పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, సింగరేణి సంస్థలో పొరుగు సేవల పద్ధతిలో పని చేస్తున్న కార్మికుల వేతనాలు పెంచేందుకు సింగరేణి సి.ఎం.డి తో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ లో 3 వేల 882 నూతన రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 8 వేల 340 మందిని కార్డులలో భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం,



ఆరోగ్యశ్రీ పథకం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా శక్తి సంబరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వడ్డీ లేకుండా రుణ సదుపాయాన్ని కల్పించి బ్యాంకు లింకేజీ చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. గత సంవత్సరం బ్యాంకు లింకేజీ ద్వారా 468 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, జైపూర్, మందమర్రి మండలాలకు చెందిన 1 వేయి 31 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 2 కోట్ల 35 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం అందించడం జరిగిందని తెలిపారు. మహిళలు చిన్న పరిశ్రమలతో పాటు రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు వంటి వ్యాపారాలు చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వడ్డీ లేని రుణాలను అందించి వ్యాపారాలను స్థాపించి నిర్వహించేలా చేయూత అందిస్తుందని తెలిపారు. 5 లక్షల రూపాయల వరకు రుణ సదుపాయంలో 7 శాతం వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్ధవంతంగా అమలు చేయడం జరుగుతుందని, సంక్షేమ పథకాల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత గల లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో, ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు మహిళల సంఘాలకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపులలో ఎలాంటి జాప్యం లేకుండా మంజూరు చేయడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి మహిళ స్వయం సహాయక సంఘాలకు దాదాపు 50 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో దాదాపు 510 పాఠశాలలలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారని, ఇందులో స్వయం సహాయక సంఘాల సభ్యుల పాత్ర ఎంతో ఉందని తెలిపారు. విద్యార్థుల ఫేస్ రికగ్నైజేషన్ తో హాజరు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు 70 శాతం హాజరు నమోదు అవుతుందని, దీనిని 85 నుండి 90 శాతానికి పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చిన్న యూనిట్ తో వ్యాపారం ప్రారంభించి పెద్ద యూనిట్ ల వరకు ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో దాదాపు 6 వేల మంది మహిళలు రుణం పొంది యూనిట్లను ప్రారంభించి నిర్వహిస్తున్నారని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు.అనంతరం 161 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 14 కోట్ల 80 లక్షల రూపాయల రుణ సదుపాయం చెక్కును అందించారు.

6 లక్షల 30 వేల 487 రూపాయల రుణబీమా చెక్కును 6 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరుకొండ పేట గ్రామంలో నూతన భవన నిర్మాణ సంఘం గ్రామ అధ్యక్షుడిగా బూర్గుల రవి



ఊర్కొండ జూలై 23(వృదయం (ప్రతినిధి): భవన నిర్మాణ మండల అధ్యక్షులు పోలే నరేష్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామంలో భవన నిర్మాణ కార్మిక కార్మికుల సంఘం కొత్తగా ఏర్పాటు చేశారు గ్రామ అధ్యక్షుడు బూరుగుల రవి. ఉపాధ్యక్షులు బూర్గుల భీముడు. బాలయ్య. ఉరుకొండ మండల భవన నిర్మాణ అధ్యక్షుడు పోలే నరేష్ ఆధ్వర్యంలో ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి సమస్య ఉన్న మండల అధ్యక్షులు పోలె నరేష్ వెంబడే తెలియజేయాలని కార్మిక సోదరులు తెలిపారు

# నాలాలో పడి మహిళా మృతి జన్నారం



జన్నారం, జూలై 23(వృదయం విలేకరి) జన్నారం మండలంలోని లింగయ్యపల్లి గ్రామంలో జరిగిన ఘర్షణలో గొట్ల బుచ్చమ్మ మృతి చెందిందని జన్నారం ఎస్ ఐ అనూష తెలిపారు.లింగయ్యపల్లి గ్రామానికి చెందిన గొట్ల గంగయ్య చిన్న కొడుకు గొట్ల తిరుపతి, అయ్యోరు సత్తయ్య, అయ్యోరు చంద్రమౌళిలతో ప్రహరీ గోడ విషయంలో మంగళవారం రాత్రి గొడవ జరిగిందని ఆ సమయంలో వారి మధ్యలో వెళ్లిన బుచ్చమ్మను నెట్టి వేయడంతో మోరీలో పడి మృతి చెందిందన్నారు.బుధవారం రోజున గంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అనూష తెలిపారు.

## ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బైరపాక ప్రభాకర్.



ధర్మసాగర్ జూలై 23(వృదయం (ప్రతినిధి): హనుమకొండ జిల్లా,తెలుగుదేశం పార్టీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండలంలోని సాయి పేట గ్రామంలో ధర్మసాగర్ మండల పార్టీ అధ్యక్షులు మ్యాకల రమేష్ తండ్రి మ్యాకల ఐలయ్య ,

ప్రథమ వర్ధంతిలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బైరపాక ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోగులతో కిటకిటలాడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి

రామగుండం, జూలై 23(వృదయం (ప్రతినిధి):వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే సమయం కావడంతో చికిత్స కోసం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులు బారులు తీరి కనిపిస్తున్నారు. ప్రధానంగా జ్వరము, టైఫాయిడ్, మలేరియా వ్యాధులతో పిల్లలు, పెద్దలు చికిత్స పొందుతున్నారు. నిత్యం వెయ్యికి పైగా పేషెంట్లు చికిత్స చేయించుకుంటున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మంచినీటిని వాడాలని వైద్యులు చూస్తున్నారు.

## రామగుండం పరిసరాల పరిశుభ్రతపై కళాజాత ప్రదర్శన

మంథని, జూలై 23(వృదయం (ప్రతినిధి): వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది బుధవారం గోదావరిఖని ఫైవ్ ఇంక్లైన్ లైన్ చౌరస్తా వద్ద కళాజాత ప్రదర్శన నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, చెత్త రీసైక్లింగ్ చేయడం, కుక్క కాటు బారిన పడకుండా కాపాడుకోవడం, తదితర అంశాలపై అవకాశం కల్పిస్తారు. మల్లాపూర్ రోడ్డులో ఇరువైపుల ఉన్న ముళ్ళ పొదలను తొలగించారు. విట్టల్ నగర్ లో మరుగుదొడ్లను శుభ్రం చేశారు.

## తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు

భద్రాచలం,జూలై 23(వృదయం (ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద చేరింది. బుధవారం వరద ఉధృతి పెరగడంతో 15 గేట్లు ఎత్తి 28వేల క్యూసెక్కుల నీటిని గోదావరికి విడుదల చేశారు. ఎగువ ఛత్తీస్‌గఢ్, తెలంగాణలో వర్షాల కారణంగా వాగులు ఉప్పొంగుతున్నాయి. తాలిపేరు ప్రాజెక్టు నుంచి వరద పరవళ్ళు తొక్కుతూ ఉండటంతో దిగువ తేగడ వద్ద లో లెవల్ చప్టా నీటిమునిగింది. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

# భారతీయ మద్దూర్ సంఘం కార్మికుల కోసం నిరంతరం పనిచేస్తుంది.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం సహకరించాలి.



పరకాల జూలై 23 (వృదయం ప్రతినిధి): పరకాల మండల కేంద్రంలో భారతీయ మజ్దూర్ సంఘ డెబ్బై సంవత్సరాలు పూర్తి చేసుకుని,71 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడ గాని జనార్దన్ రావు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వారు మాట్లాడుతూ భారత దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా నిలిచిందని పేర్కొన్నారు. కార్మికుల కోసం నిరంతరం బి ఎం ఎస్ పనిచేస్తుందని 1955లో భూపాల్ పట్టణంలో మధ్యప్రదేశ్లో స్థాపించిన కార్మిక సంఘం క్రమక్రమంగా భారతదేశంలో నంబర్ వన్ యూనియన్ గా పేరు తెచ్చుకున్నది. కార్మికుల కోసం ఎన్నో త్యాగాలు చేసి హక్కులను కాపాడినది ఇంకా మిగిలిన వాటిని సాధించడానికి ముందంజలో ఉన్నది. కార్మికుడు నాయకుడిగా ఉండాలని ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్నది. బి ఎం ఎస్ అసంఘటిత సంఘటిత అన్ని కార్మిక రంగాలలో పనిచేస్తున్నది. అదేవిధంగా ప్రపంచ దేశాలలో కూడా ఆచరణలో తీసుకున్నారు కార్మికులకు పనికి తగిన వేతనం అసంఘటిత కార్మికులకు ఆరోగ్య భద్రత వారానికి ఒకరోజు సెలవు దినం లేబర్ ఆక్ట్ ప్రకారం జీతాలు వారి పిల్లలకు ఉచిత చదువులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కార్మికులను మర్చిపోతున్న ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కుదింపు చేస్తూ కార్మికులకు అన్యాయం జరుగుతున్నది. ఇదేవిధంగా రాబోయే రోజుల్లో ప్రభుత్వాలు కూల్చడం కార్మికులకు కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలియపరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో దర్జీ కార్మికులు ఎంఏ షరీఫ్ మేఘనాథ్ సాంబయ్య దొంతుల జగన్ రమేష్ తిరుపతి తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో రుద్ర హోమం

నిజామాబాద్, జూలై 23(వృదయం (ప్రతినిధి): నిజాంబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రోజున ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని రుద్ర హోమం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు రాజుకిరణ్, వాసులు తెలిపారు. ప్రతి నెల ఆరుద్ర నక్షత్రం రోజున ఆలయంలో రుద్ర హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాములు జూనియర్ అసిస్టెంట్ కిషోర్ తానేష్ మల్లేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కళతప్పిన జలాశయాలు.. ఆందోళనలో రైతులు

కామారెడ్డి, జూలై 23(వృదయం (ప్రతినిధి): కామారెడ్డి జిల్లాలో వర్షాకాలం మొదలయిన నెలరోజుల నుండి వానలు లేకపోవడంతో నిండు కుండల ఉండాల్సిన జలాశయాలు వెల వెల బోతున్నవి. ప్రధాన ప్రోజెక్టులయిన నిజాంసాగర్, కౌలాస్ నాలా, పోచారం ప్రాజెక్ట్ లో నీటిమట్టం అడుగంటింది. దీనితో ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పేదలకు అండ కాంగ్రెస్ జెండా

జుక్కల్, జూలై 23(వృదయం (ప్రతినిధి): పేదలకు అండ కాంగ్రెస్ జెండా అని జుక్కల్ సెగ్మెంట్ పెద్ద కొడప్గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కాటేపల్లిలో నూతన రేషన్ కార్డ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డ్ కూడా పేదలకు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి బూపల్లి ప్రదీప్, కాంగ్రెస్ నేతలు డాక్టర్ సంజీవ్, మల్లప్ప పటేల్ పాల్గొన్నారు..

## మామిడి తోటలో పాటించాల్సిన సమగ్ర సస్యరక్షణ చర్యలు

ఆందోల్, జూలై 23(వృదయం (ప్రతినిధి):అందోల్ మండలము రాంసానిపల్లి గ్రామంలో బుధవారం మామిడి తోటను ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డా. నిర్మల మరియు డా. అరుణ పరిశీలించారు. ఈ మాసంలో మామిడితోటలో ముఖ్యంగా పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, రైతులకు తెలియజేశారు. ప్రధానంగా ఈ మాసములో మామిడితోటలో కొమ్మల కత్తిరింపు చేయాలి. తోటలో ఎక్కడ అయితే బలహీన కొమ్మలు, ఎండిన కొమ్మలు ఉన్నట్లు అయితే వాటిని కత్తిరింపు చేయాలి, ప్రూనింగ్ కూడా క్రమ పద్ధతిలో చేసుకోవడంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు.

## ఉపాధ్యాయులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

సంగారెడ్డి,జూలై 23(వృదయం (ప్రతినిధి): పాఠశాలలో రీడింగ్ కార్నర్ పై ఉపాధ్యాయులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. సంగారెడ్డిలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఆర్పిలకు శిక్షణ సమావేశం బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో రీడింగ్ కార్నర్ లను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. సమావేశంలో ఏఎంవో బాలయ్య పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల ను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన వీరబాబు



దమ్మపేట,జూలై 23వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మంగళవారం దమ్మపేట మండలం గండగులపల్లిలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను జిల్లా గ్రంథాలయ సంఘం చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పసుపులేటి వీరబాబు ను అభినందిస్తూ, గ్రంథాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. పుస్తక ప్రియుల సంఖ్య పెరిగేలా గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా పసుపులేటి వీరబాబు మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువా కప్పి సన్మానించారు. అవకాశం దొరికినప్పుడు ప్రతి ఒక్కరు గ్రంథాలయాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వాసం రాణిశ్రీనివాస్, కొయ్యల అచ్యుతరావు, పైడి వెంకటేశ్వరరావు కాసాని నాగప్రసాద్, మన్నెం అప్పారావు తదితరులు ఉన్నారు.

# జన్నారం కేజీబీవీ లోని పలు కోర్సులలో సీట్లు ఖాళీ




జన్నారం, జూలై 23(వుదయం విలేఖరి) జన్నారం మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలలో పలు కోర్సులలో సీట్లు ఖాళీగా ఉన్నాయని స్పెషల్ ఆఫీసర్ ఎం.శ్రీవాణి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రోజున ఆమె మాట్లాడుతూ... ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీ ఇంగ్లీష్ మీడియం లో 10 సీట్లు, ఎం పి హెచ్ డబ్ల్యు ఇంగ్లీష్ మీడియం లో ఐదు సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఆసక్తి కల బాలికలు పదవ తరగతి మెమో,టి సి, బోనఫైడ్ తదితర ధ్రువపత్రాలతో పాటు ఆధార్ కార్డ్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో కళాశాలకు రావాలన్నారు. ఇతర వివరాల కొరకు ప్రత్యేక అధికారిని ఫోన్ నెంబర్ 9908 141 757 లో కళాశాల పని వేళలో సంప్రదించాలని సూచించారు.

# లింగపాలెం గ్రామం లో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.



సత్తుపల్లి జూలై 23వుదయం ప్రతినిధి): నిధి వేంసూరు మండలం - లింగపాలెం గ్రామం లో - సత్తుపల్లి సింగరేణి వారి సహకారం తో లింగపాలెం గ్రామం లో నూతన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సింగరేణి విఓ, సింగరేణి అధికారులు,వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, లింగపాలెం కాంగ్రెస్ నాయకులు జెల్ది జగన్మోహన్ రావు, ఎర్రా సత్యం, సురేష్, జెల్ది ప్రసాద్ మరియు లింగపాలెం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మరియు వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాయితీ యూరియా దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా జూలై 23వుదయం ప్రతినిధి): రైతు సంక్షేమంలో భాగంగా వ్యవసాయ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ యూరియా పక్కదారి పట్టి దుర్వినియోగం కాకుండా టాస్క్ బృందాలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా రాయితీ యూరియాను రైతులకు అందిస్తుందని, ఇదే అదనుగా నకిలీ యూరియాను తయారుచేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనివల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ చర్యలు నివారించేందుకు మండల, డివిజన్, జిల్లాస్థాయి బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి బృందంలో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఉంటారని, డివిజన్ స్థాయి బృందంలో రాజస్వ మండల అధికారి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, ఎ. సి. పి./ డి. ఎస్. పి. ఉంటారని, జిల్లా స్థాయి బృందంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా వ్యవసాయ అధికారి, డి. సి.పి. ఉంటారని తెలిపారు. బృంద సభ్యులు తమ పరిధిలోని అనుమానిత తయారీ కేంద్రాలు, అనధికారక డి.ఈ.ఎఫ్. ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించాలని, తనిఖీల సమయంలో అనుమానిత యూరియా నిల్వలు లభించినట్లయితే స్వాధీన పరుచుకోవాలని, యూరియా నమూనా సేకరించి వేప నూనె పూత ఉండడంపై ల్యాబ్ పరీక్ష నిర్వహించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, బృంద సభ్యులు తాము తనిఖీ చేసిన నివేదికలు ప్రతివారం జిల్లా వ్యవసాయ అధికారికి తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు.

# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా జూలై 23వుదయం ప్రతినిధి): వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్ లతో కలిసి సందర్శించి వార్డులు, ల్యాబ్, ప్రజలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వైద్య సేవలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో అవసరం అయినా వైద్య పరికరాల కొరకు అందించిన ప్రతిపాదనలను పరిశీలించడం జరుగుతుందని, ప్రతిరోజు 800 నుండి 1 వేయి మంది ప్రజలు ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పటి అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, అధునాతన సాంకేతిక పరికరాలు, వార్డులు ఇతర అన్ని సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం కొనసాగుతుందని తెలిపారు. రోగులకు అందిస్తున్న ఆహార నాణ్యత పరిశీలించడం జరిగిందని, ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.

జిల్లాలో జ్వరం వార్డును ఏర్పాటు చేసి 150 పడకలను అందుబాటులో ఉంచడం జరిగిందని, బెల్లంపల్లి, చెన్నూర్ లలో గల 100 పడకల సామాజిక ఆసుపత్రులు, లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల సామాజిక ఆసుపత్రిలో జ్వర బాధితుల కొరకు ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పక్క జిల్లా అయిన ఆసిఫాబాద్, పక్క రాష్ట్రం లోని సిర్వంచ నుండి 4 మంది మలేరియా బాధితులు వైద్య సేవలు పొందుతున్నారని, జిల్లాలో మలేరియా కేసులు లేవని తెలిపారు. బయట నుండి వచ్చిన వారి ద్వారా మలేరియా వ్యాప్తి చెందకుండా నియంత్రణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించడం, బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ పిచికారి చేయడం వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని, వ్యాధుల నియంత్రణపై పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా జ్వర లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి వైద్య చికిత్స పొందాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి, హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వైద్య రంగాన్ని బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి, వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వం వైద్య కళాశాల నిర్మాణాలను చేపట్టిందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట,జూలై 23వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలంలో పర్యటించిన స్థానిక శాసన సభ్యులు జారె ఆదినారాయణ ముష్టిబండ గ్రామంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రులలో ట్రీట్మెంట్ పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నీరకొండ సుబ్బారావు నందమూరి రాంబాబు ని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు అనంతరం అదే గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాలింగి నరసమ్మ కడియం రాములు కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల ద్వారా పాఠశాల సమస్యలు తెలుసుకొని త్వరలోనే పరిష్కరిస్తానని తెలియజేసారు వడ్లగూడెం గ్రామంలో నల్లూరి రాములు దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# స్టార్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న కరాటే మాస్టర్ మడివాల్ అశోక్



నారాయణపేట టౌన్ జూలై 23(వుదయం ప్రతినిధి) తెలుగు సినిమా హీరో భానుచందర్ చేతుల మీదుగా నేషనల్ స్టార్ ఎక్సలెన్సి అవార్డును నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ మడివాల్ అశోక్ స్టార్ ఎక్సలెన్సీ అవార్డును అందుకున్నారు. విజయవాడ అజిత్ సింగ్ నగర్ లోని గుజ్జల సరళా దేవి కళ్యాణ మంటపంలో వై. వి. కే జాతీయ స్టార్ అవార్డ్ ల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ హీరో భాను చందర్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో ఏడు రాష్ట్రాల్లో మార్షల్ ఆర్ట్స్ తో పాటు నృత్యం,యోగా,సంఘసేవ,భరత నాట్యం,కరాటే మాస్టర్స్ తోపాటు విశేష ప్రతిభ కలిగిన వారికి అవార్డులు ఇవ్వడానికి వై వి కే వారు సర్వే నిర్వహించారని తెలిపారు. అందులో నారాయణపేట జిల్లాకేంద్రానికి చెందిన కరాటే మాస్టర్ మడివాల్ అశోక మాస్టర్ కు నేషనల్ స్టార్ ఎక్సలెన్సి అవార్డు రావడం చాలా గొప్ప విషయం అన్నారు.

శివాజీ మహారాజ్ బొమ్మను, ప్రశంశా పత్రాన్ని హీరో భానుచందర్ ప్రదానం చేశారు. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునే వారికి క్రమ శిక్షణతో పాటు సామాజిక స్పృహ అలవడుతుందని అన్నారు. ఇలాంటి వారు ఎల్లప్పుడూ సమాజానికి ఉపయోగపడే విధంగా సేవలను చేయడానికి ఆసక్తి చూపుతారని పేర్కొన్నారు. మాస్టర్ అశోక్ కు భవిష్యత్తులో మరిన్ని అవార్డులు రావాలని హీరో భానుచందర్ కోరారు.

# యువ భారత్ శక్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



బెల్లంపల్లి, జులై23 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలం చౌటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు “యువ భారత్ శక్తి” స్వచ్ఛ%శీ%ద సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేస్తూ సంస్థ పురోగమించాలని కోరుతూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సంస్థ నిర్వాహకులు రోషన్, సురేష్,హరీష్, అభి, బన్నీ, ఉదయ్ చరణ్,నందు, వినయ్, ధను తదితరులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమస్యలపై సిపిఐ పార్టీ వినతి పత్రం ఆందజేత




బెల్లంపల్లి, జులై23 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి పట్టణంలో నెలకొన్న సమస్యలపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో కలుషిత మురికి నీరు కలిసిన నీటిని మిషన్ భగీరథ ద్వారా సరఫరా ఆరోపించారు. ఆ నీటి నీ ప్రజలు వాడడం ద్వారా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలని కోరారు. పట్టణంలోని అన్ని వార్డులలో దోమల బెడద ఎక్కువగా ఉందని నివారణకు దోమల మందును స్ప్రే (ఫోగింగ్) చేయలని అన్నారు. సింగరేణి ఏరియా హాస్పిటల్ నుండి కన్నాల బస్తి ఫ్లై ఓవర్ వరకు మెయిన్ రోడ్డు గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడి ప్రమాదాలు జరుగుచున్నవి. ఈ అసౌకర్యాన్ని తొలగిస్తూ రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేపట్టలని కోరారు. పైన పేర్కొనబడిన సమస్యల గురించి ఇంతకుముందు మీకు వినతి పత్రం ఇవ్వండం జరిగిందని దానిమీద మీరు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పుడైనా స్పందించి పట్టణ సమస్యలు వెంటనే పరిష్కరించగలరని విశ్వసించుచున్నాము. ఈ సమస్యలు పరిష్కరించని పక్షంలో మునిసిపల్ ఆఫీసు ముందు భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బొల్లం పూర్ణిమ రాష్ట్ర సమితి సభ్యురాలు,చిప్ప నరసయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు,బొల్లం తిలక్ అంబేద్కర్ పట్టణ సహాయ కార్యదర్శి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా జూలై 23వుదయం ప్రతినిధి): జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ మేనేజర్ సాయికుమార్, వివిధ సంస్థల ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 316 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా 45 మంది అభ్యర్థులను వివిధ సంస్థలలో ఉపాధి కల్పించేందుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని, అర్హత గల అభ్యర్థులు జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళను కాపాడిన పోలీసులు

ఎల్లారెడ్డి,జూలై 23వుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్. బి నగర్ కాలనీకి చెందిన శోభ అనే మహిళ సాయంత్రం ఆత్మహత్య చేసుకునేందుకు రైలు పట్టాలపైకి వెళ్ళగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని ఆమెను కాపాడారు. కూతురు తన మాట వినడం లేదని పేర్కొంటూ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా పోలీసులు వారించారు.

ఆమెను ఇంటికి తీసుకువెళ్లి భర్తకు అప్పగించారు.

# కమిషన్ల కోసమే రైతులను ఆన్లైన్ సెంటర్లను ఆశ్రయించే విధంగా వ్యవహరిస్తున్నారా.?



జయశంకర్ భూపాలపల్లి జులై 23(వుదయం ప్రతినిధి)

మీసేవ నుండి వచ్చే కమిషన్ల కోసమే వ్యవసాయ శాఖ ఏఈవోలు రైతులను మీసేవను ఆశ్రయించే విధంగా వ్యవహరిస్తున్నారా అని ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ బుధవారం ఆరోపిస్తూ ఓ ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులు రైతులకు సంబంధించిన భూమి పాసుబుక్కులు ఆధార్ కార్డులతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్లైన్ చేయకుండా రైతులను మీసేవలను ఆశ్రయించే విధంగా మీసేవ యజమానులతో కమిషన్ల దందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు వ్యవసాయ శాఖ ఏఈవోలు తమకేం సంబంధం లేనట్టుగా అంతా మీ సేవలో ఆన్లైన్ సెంటర్లలో ఆన్లైన్ చేసుకోవాలని ఆన్లైన్ చేసుకోవాలని రైతులకు సంబంధించిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ సేవలను గాలికి వదిలేస్తూ దర్జాగా ఉంటున్నారని తెలిపారు మండల ఏవో తమకేం పట్టనట్టుగా నిర్లక్ష్యం వహిస్తూ పర్యవేక్షణ చేయకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతూ ఆన్లైన్ కేంద్రాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవోలు విధులు నిర్వహిస్తున్నప్పుడు రైతులు ఆన్లైన్ సెంటర్లలో డబ్బులు పెట్టి ఆన్లైన్ చేసుకోవడం ఏంటి అని ప్రశ్నించారు ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ విషయంపై వ్యవసాయ శాఖ మండల అధికారికి వుదయం ప్రతినిధి వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.?

# పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సిహెచ్. దుర్గాప్రసాద్**

మంచిర్యాల జిల్లా జూలై 23వుదయం ప్రతినిధి): 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు విద్యార్థుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సిహెచ్. దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్న అర్హులైన షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు నూతన/ రెన్యువల్ పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు ఆన్ లైన్ లో ఈ - పాస్ వెబ్ సైట్ http://telanganaepass.cgg.gov.in ద్వారా సెప్టెంబర్ 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థులు తమ బ్యాంకు ఖాతా వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని, ఆయా కళాశాలల యాజమాన్యాలు ఉపకార వేతనాల నమోదు ప్రక్రియ 100 శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2022- 23, 2023 - 24 విద్యా సంవత్సరాల పోస్ట్ మెట్రిక్ హార్డ్ కాపీలను జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో బొగ్గు ఉత్పత్తులపై లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ కావ్య



హనుమకొండ, జూలై 22(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో బొగ్గు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై స్పష్టత కోరుతూ లోక్‌సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రశ్నించారు.

లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా, సింగరేణి బొగ్గు గనుల కంపెనీ లిమిటెడ్ బొగ్గు విక్రయ విధానాలను వివరించిన కేంద్ర మంత్రి, సంస్థ అనుసరిస్తున్న విధానాలు పారదర్శకతను పెంపొందించడమే కాకుండా, తెలంగాణ పరిశ్రమల అభివృద్ధికి దోహద పడుతున్నాయని తెలిపారు. శక్తి విధానం (2017, 2025లో నవీకరణ), నాన్-రెగ్యులేటెడ్ సెక్టార్ లింకేజ్ వేలం విధానం (2016, 2020లో మార్పు), న్యూ కోల్ డిస్ట్రిబ్యూషన్ పాలసీ (2007, 2022 వరకు సవరింపు), బ్రిడ్జ్ లింకేజ్ పాలసీ (2016) వంటి కేంద్ర బొగ్గు శాఖ విధానాల ప్రకారం సింగరేణి బొగ్గు గనుల కంపెనీ లిమిటెడ్ తన బొగ్గు సరఫరాను నిర్వర్తిస్తోందని మంత్రి వివరించారు. ఈ విధానాల అమలుతో పారదర్శకత, సమాన అవకాశాలు, పరిశ్రమలకు మద్దతు, ఉపాధి అవకాశాల పెరుగుదల, అలాగే రాయల్టీ మరియు పన్నుల రూపంలో రాష్ట్రానికి భారీ ఆదాయం లభిస్తోందన్నారు. ఇది తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. 2025లో సవరించిన శక్తి విధానం ఆధారంగా పవర్ రంగానికి కొత్త బొగ్గు లింకేజీలు మంజూరు చేయడమవుతోందని ఆయన తెలిపారు. ఈ విధానాల వల్ల తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలకు స్థిరమైన బొగ్గు సరఫరా లభించడంతో పాటు పోటీతత్వ ధరల ద్వారా వ్యాపార వ్యయాలు తగ్గుతుండటంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలి

- పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయాలి
- అందాల పోటీలకు డబ్బులుంటాయి. పెన్షన్ పెంపుకోసం డబ్బులు లేవా?
- ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్లు వికలాంగుల కు కేటాయించాలి
- సెర్ప్ కార్యాలయం ముందు వర్షంలో సైతం కొనసాగిన ధర్నాదిగివచ్చిన అధికారులు
- సెర్ప్ సీఈఓతో చర్చలు–హామీతో ధర్నా విరమణ
- పెన్షన్ పెంచే వరకు ఉద్యమం ఉధృతం చేస్తాం..
- ఎన్.పీ.ఆర్.డీ. హెచ్చరిక





హైదరాబాద్,జూలై 23(ఉదయం పతినిధి): వికలాంగుల పెన్షన్ రూ.6000 లకు పెంచాలని, పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయాలని, ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్లు వికలాంగులకు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్.పీ.ఆర్.డీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సెర్ప్ సీఈఓ ముట్టడి జరిగింది.జోరు వర్షంలో సైతం వికలాంగులు ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా హాజరైన వికలాంగులు ధర్నా లో పాల్గొన్నారు.వికలాంగుల ధర్నాతో అధికారులు దిగివచ్చి, సెర్ప్ సీఈఓతో చర్చలు అరగంట పాటు చర్చలు జరిగాయి. సీఈఓ గారు ఇచ్చిన హామీతో ధర్నా విరమించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ ను రూ.4,016 నుండి 6,000 లకు వెంటనే పెంచాలని, పెంచిన పెన్షన్ 2024 జనవరి నుండే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న వికలాంగుల పెన్షన్ తో పాటు అన్ని రకాల చేయూత పెన్షన్స్ మంజూరు చేయాలని, తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు 20,000 ప్రత్యేక అలవెన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంపు కోసం 2025 జూలై 5 నుండి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్స్, ఆర్డిఓ లకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. జూలై 17 నాడు 25 జిల్లాలో కలెక్టర్ కార్యాలయల ముందు జరిగిన ధర్నాల్లో వేలాది మంది వికలాంగులు పాల్గొన్న ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ప్రజాపాలన అంటున్న ముఖ్యమంత్రి పెన్షన్ పెంపు, పెండింగ్ పెన్షన్స్ మంజూరు కోసం లక్షలాది మంది వికలాంగులు కన్పించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాంలో చేయూత లబ్ధిదారులు 42 లక్షల మంది ఉన్నారు.వీరిలో 4,90,044 మంది వికలాంగులు పెన్షన్స్ వస్తున్నాయని అన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్బంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 4016 నుండి 6000 లకు పెంచి, 2024 జనవరి నుండి అమలు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేస్తున్నారని విమర్శలు చేశారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతుంది. కానీ పెన్షన్స్ పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వికలాంగులతో పాటు లక్షలాది మంది చేయూత లబ్ధిదారులు పెన్షన్ మీదనే ఆధారపడి ఉన్నారు.తక్షణమే వికలాంగుల పెన్షన్ తో పాటు అన్ని రకాల చేయూత పెన్షన్స్ పెంచాలని డిమాండ్ చేశారు.2023 డిసెంబర్ నెలలలో ప్రజాపాలనలో పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తూ చేసుకున్నారు. ఈ మధ్యకాలంలో ఎయిడ్స్ బాధితులకు మాత్రమే పెన్షన్స్ మంజూరు చేశారు. మిగతా పెన్షన్స్ మంజూరు చేయకపోవడం వలన లబ్ధిదారులు పెన్షన్ మంజూరు కోసం ఎదురుచూస్తున్నారు. వెంటనే పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్ ల కోసం నిధులు లేవని చెబుతున్న ముఖ్యమంత్రి కి అందాల పోటీల నిర్వహణ కోసం కోట్ల రూపాయలు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు చెప్పి వికలాంగులను మోసం చేయాలని చూస్తే ఊరుకోమని హేచ్చరించారు.

ఎన్.పీ.ఆర్.డీ. రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ మాట్లాడుతూలి రాష్ట్రంలో తీవ్ర వైకాల్యం కలిగిన వారు సుమారు 15,000 మందికి పైన ఉన్నారు.తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగుల కోసం 24 గంటలు తల్లిదండ్రులు వారికి సేవా చేసుకుంటూ ఉంటున్నారు.మంచానికే పరిమితం కావడం వలన వైద్య ఖర్చులు పెరిగిపోతున్నవి.తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ మంజూరు చేయడానికి, లబ్ధిదారుల ఎంపిక ఎంపిక కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ల అధ్యక్షుతన కమిటీలు వేసింది. ఇప్పటికే దరఖాస్తూ చేసిన వారికి జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లలో వెరిఫికేషన్ కూడా పూర్తి అయ్యింది.తక్షణమే తవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ చెల్లించే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా నైబర్ హుడ్ కేంద్రాల్లో పని చేస్తున్న వికలాంగులకు పెన్షన్స్ రద్దు చేశారు. నైబర్ హుడ్ కేంద్రాల్లో పని చేస్తున్న వారికి ప్రభుత్వం అతి తక్కువ వేతనం ఇస్తుంది. వేతనం ఇస్తున్నామనే కారణంతో వికలాంగుల పెన్షన్ రద్దు చేశారు. నైబర్ హుడ్ కేంద్రాల్లో పని చేస్తున్న వికలాంగులకు పెన్షన్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లలో వికలాంగులనే సీసీ లుగా నియమించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెళ్తాము సీఈఓ హామీ

వికలాంగుల పెన్షన్ పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి పెన్షన్ పెంచెందుకు కృషి చేస్తానని, రెండు నెలల్లో పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేస్తామని సెర్ప్ సీఈఓ దివ్య హామీ ఇచ్చారు. తీవ్ర వైకాల్యం కలిగిన వారికి ప్రత్యేక అలవెన్స్ మంజూరు కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఇందిరా మహిళా శక్తి పథకంలో వికలాంగులకు వాటా కేటాయించెందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారూ.రాష్ట్రంలో కొత్తగా 40 నైబర్ హుడ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, వాటిలోపని చేస్తున్న వారికి వేతనాలు పెంచుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.పీ.ఆర్.డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, కాషాప్ప, స్వామీ, ఉపేందర్, నాగలక్ష్మి, మధుబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రమోహన్,ప్రకాష్, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, మల్లేష్, యం నర్సిములు,పిచందు,భుజంగారెడ్డి,షాహిన్ బేగం, శేఖర్ గౌడ్, బాలయ్య, సుల్తాన్ రమేష్, లలిత, బాలకృష్ణ, మేరీ,మంగమ్మ, నాయకులు లావణ్య, గణేష్, రాజు, శివ,పార్వతి,లక్ష్మిపతి, విజయలక్ష్మి, లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి వికలాంగులు పాల్గొన్నారు.

# కొత్త పరిశ్రమలు రావాలి.. యువతకు ఉపాధి దక్కాలి

**ఇదే మా ప్రభుత్వ సంకల్పం, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం**

**పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం**

**పారిశ్రామిక సంఘాల ప్రతినిధుల భేటీలో మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్ : తెలంగాణకు కొత్త పరిశ్రమలు రావాలి. ఇక్కడి యువతకు ఉపాధి దక్కాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఐఐ, ఫిక్కీ, ఎఫ్ టీసీసీఐ, ఎలీప్, టీఫ్, టాప్మా, టీఎస్ టీఎంఏ తదితర పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమవుతున్న పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా ఉంటాం. చట్టాలు, నిబంధనల పేరిట వారిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. రాష్ట్రంలోని ప్రతి పరిశ్రమను కాపాడుకుంటాం. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎంఎస్ఎంఈ రంగానికి అండగా ఉంటాం. అలాగే... కార్మికుల ప్రయోజనాలను కాపాడుతాం' అని వివరించారు. 'గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్షంగా వ్యవహరించం. మాది అందర్నీ కలుపుకుని పోయే ప్రభుత్వం. రాష్ట్రాభివృద్ధి కోసం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం. వాటిని ఆచరణలో పెడతాం. పారిశ్రామికాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రయాణంలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించాం. అందుకే... పలు పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మేధో మథనం చేశాం' అని పేర్కొన్నారు. 'పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారింది. ఏడాదిన్నర వ్యవధిలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షలకు పైగా పెట్టుబడులను తీసుకొచ్చాం. ప్రైవేట్ రంగంలో లక్ష మందికి పైగా ఉపాధి కల్పించాం. అయినా... రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నాయంటూ బీఆర్ఎస్, బీజేపీ మాపై దుష్ప్రచారం చేస్తుంది' అని కొత్తగా రాష్ట్రానికొచ్చిన పెట్టుబడుల గురించి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పించారు. సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో తెలంగాణ మినమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్, ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు సమీవుద్దీన్, రాజీవ్ వెంకటరమణ, రాంచంద్రారావు, శేఖర్ రెడ్డి, జయదేవ్, రాజీవ్, సుజాత, రమాదేవి, సుధీర్ రెడ్డి, సునీల్, గౌతమ్, అరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు శివాలయం నందు ఘనంగా వన మహోత్సవం

**అనంతరం స్వామివారి మాస కల్యాణోత్సవం**

**కార్యనిర్వహణ అధికారి నాగేల్ల.శ%శీ%బిరెడ్డి చైర్మన్ శాగంరెడ్డి.శ%శీ%బిరెడ్డి ఆధ్వర్యంలో**





మేళ్లచెరువు/ హుజూర్నగర్ జూలై 23 (ఉదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానము నందు శ్రీయుత కమిషనర్ దేవాదాయశాఖ హైదరాబాద్ ఉత్తర్వుల అనుసరించి వనమహోత్సవంలో భాగంగా దేవస్థానమునందు ఈరోజు మొక్కలు నాటుట జరిగింది. అనంతరం శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రము అయిన ఆరుద్ర నక్షత్రము సందర్భంగా ఉదయము మహన్యాస రుద్రాభిషేకము అనంతరము గోపూజ, స్వామి వారి కళ్యాణమును గ్రామ పురోహితులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ అత్యంత వైభవంగా జరిపించారు. తదుపరి నీరాజనం, మంత్రపుష్పములు, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగినది.

ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేల్ల. శంబిరెడ్డి, రేవియేషన్ కమిటీ చైర్మన్ సాగంరెడ్డి.శ O బిరెడ్డి కమిటీ సభ్యులు కర్నాటి. సత్యనారాయణరెడ్డి, కమతం. శ్రీనివాసరావు, శాగంరెడ్డి. గోవిందరెడ్డి, పసుపులేటి శంబయ్య, దేవాలయ సిబ్బంది కే.కొండారెడ్డి, నరసింహారెడ్డి, అర్చకులు కొంకపాక శివ విష్ణువర్ధన్ శర్మ ,ధనుంజయ శర్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యారంగంపై ఉన్న ప్రేమ ప్రభుత్వ విద్య పైన ఉండదా?

- ఫీజుల చట్టం అమలు ఉండదు.. ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ ఉండదు...
- విద్యాశాఖను గాలికి వదిలివేసిన రేవంత్ ప్రభుత్వం
- 18 నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రిని కేటాయించారా?
- పెండింగ్ ఫీజులు తక్షణమే విడుదల చేయాలి
- వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం
- సమస్యలు పరిష్కారనీకై చేపట్టిన చలో సచివాలయం ముట్టడి
- ఉద్రికత విద్యార్థి నేతల అక్రమ అరెస్టులు
- అక్రమ అరెస్టులను నిరసనగా

## ప్రభుత్వ దిష్టి బొమ్మల దహనాలకు పిలుపు




హైదరాబాద్ ః తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగ సమస్యలు, ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ కై ప్రత్యేక చట్టం చేయాలని, పెండింగ్ స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల నిర్వహించిన పాఠశాలల ఇంటర్ కళాశాల బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఈ సమస్యలు పరిష్కారానికి బుధవారం హైదరాబాద్ లో నిర్వహించిన చలో సచివాలయం ఉద్రిక్తత కు దారితీసింది.సమస్యలు పరిష్కారానికి లోయర్ ట్యాంక్ బండ్ నుండి ప్రదర్శనగా బయలుదేరిన విద్యార్థి నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పిడి గుద్దులతో బలవంతంగా,అమ్మాయిల సైతం చూడకుండా లాక్కుని పోలీసులు వ్యాన్లలో ఎక్కించి ముషీరాబాద్, బోయినపల్లితోపాటు నగరంలో పలు పోలీస్ స్టేషన్ లో తరలించారు ఈ సందర్భంగా విద్యార్థి నేతలకు పోలీసులకు తీవ్ర తోపులాట జరిగింది వాగ్దానం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు పుట్ట లక్ష్మణ్, కె.మణికంఠ రెడ్డి (ఏ.ఐ.ఎస్.ఎఫ్) టీ. నాగరాజ్ ,రజనీకాంత్ (ఎస్.ఎఫ్.ఐ) సాయిబోల అనిల్ (పి.డి.ఎస్.యు) పొడపంగి నాగరాజు ,(పి.డి.ఎస్.యు), గడ్డం నాగార్జున, పల్లె మురళి (ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్) హకీం నవీద్ (ఏ.ఐ.ఎస్.బి) నితీష్(ఏ ఐ డి ఎస్ ఓ), మనే కుమార్ (ఏ.ఐ.పీ.ఎస్.యు), మొగిలి వెంకట రేడ్డి (పి.డి.ఎస్. యు)లు మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం వైఫల్యాల ఎండగడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు అవుతున్న విద్యారంగానికి ఇచ్చిన హామీల నెరవేర్చలేదు. రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని పరోక్షంగా అమలు చేస్తూ ఈ రాష్ట్ర విద్యా రంగాన్ని బిజెపి చేతిలోకి పెట్టే కుట్రలు చేస్తుందని వారు విమర్శించారు. రాష్ట్రంలో 2,253ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం లేదు, 1,500 పైగా పాఠశాలలో టాయిలెట్స్ లేవు, 28 వేల పైగా పాఠశాలలో కంప్యూటర్స్ లేవు, ఇంగ్లీష్ మీడియం ఇతర రాష్ట్రాల మీడియాలో మాదిరి కన్నడ ఉర్దూ మలయాళం చదువుతున్న విద్యార్థులకు రావాల్సిన పాఠ్యపుస్తకాలు అందలేదు రెండు జతలు యూనిఫామ్స్ ఇవ్వాల్సిన ప్రభుత్వం ఒక జత మాత్రమే ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేసి నారూ. ఇంకా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. గత ప్రభుత్వం పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ పథకం తీసుకొచ్చిన దానిని అమలు చేయడం లేదు, మధ్యాహ్నం భోజనానికి పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు ఇవ్వాల్సిన ఉన్న వాటిని పెంచడం లేదు, లైబ్రరీలు, త్రాగునీరు , ప్రహరీ గోడలు, టాయిలెట్స్ అదనపు గదులకు నిధులు ఇవ్వలేదు, పాఠశాల విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో నెట్టి వేయబడింది.ప్రైవేటు,కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజు దోపిడీకి అడ్డు అదుపు లేదు ఎల్కేజీ నుండి లక్షల ఫీజులు వసూలు చేస్తున్నారు. అడ్మిషన్లు పేరుతో డొనేషన్లు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అమ్మతో లక్షల రూపాయల దందా కొనసాగిస్తున్న ప్రభుత్వం నియంత్రం లేదు. రాష్ట్రంలో తక్షణమే ఫీజు నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. గురుకులల్లో కనీసం సౌకర్యాలు లేవు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతవరుసగా 93 మంది చనిపోయినారు. దీనికి కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదు గురుకులల్లో ఆ శాస్త్రీయంగా తీసుకొని వచ్చిన సమయపాలన మార్చాలి అద్దెభవనలు నడుస్తున్న 662 గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం.

ఎరాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలోను తీవ్ర నిర్లక్ష్యం చేస్తుంది. తక్షణమే ఫీజు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఇంటర్ విద్యాలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ లెక్చరర్స్ పోస్టులు భర్తీ చేయాలి పాఠశాల విద్యా లో ఖాళీగా ఉన్న ఎంఈఓ డీఈవో పోస్టులను తక్షణమే భర్తీచేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎతెలంగాణ రాష్ట్రంలో పరీక్షంగా నూతన విద్యా విధానం (ఎన్.ఈ.పీ.2020) ను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి, దాన్ని అమలు చేయకుండా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తుంది. విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించి బడి బస్సులు నడపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే భవిష్యత్తులో తీవ్ర ప్రతిఘటనలు రేవంత్ ప్రభుత్వం ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు.

ఎఈ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే విద్యా శాఖ ఉన్నప్పటికీ కనీసం ఒక రివ్యూ కూడా చేయలేదని కనీసం ఒక విద్యా సంస్థను కూడా సందర్శనలేదని ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కాకుండా ప్రైవేటు విద్యాసంస్థలను సందర్శిస్తున్నారని విమర్శించారు.

ఎబంద్ సందర్భంగా మంచిర్యాల భువనగిరి కొత్తగూడెం జిల్లాలో అక్రమంగా అరెస్టు లు చేశారు. సచివాలయానికి వచ్చి మంత్రులకు సమస్యలు చెప్పాలని వస్తున్న విద్యార్థి నాయకులను అక్రమ అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టులను ఖండిస్తూ రేపు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయాలని విద్యార్థి సంఘులు పిలుపునిచ్చాయి.

# సైబరాబాద్ క్రైమ్ డీసీపీ ప్రెస్ మీట్

జూబ్లీహిల్స్, జూలై 23(ఉదయం ప్రతినిధి): సైబరాబాద్ క్రైమ్ డీసీపీ బుధవారం మాదాపూర్ లో పత్రిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబరాబాద్ పరిధి లో సెల్ ఫోన్స్ పోగొట్టుకున్న వారికీ సియిర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్స్ అందించినట్లు తెలిపారు. మాదాపూర్, బాల నగర్, మేడ్చల్, శంషాబాద్, షాద్ నగర్ సీసీ ఎస్ పరిధి లలోని సియిర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్స్ బాధితులకు సెల్ ఫోన్స్ అందించాము. 11000 వేల ఫోన్ లు ఇప్పటివరకు అందించినట్లు తెలిపారు.

# అయిజలో కొండ చిలువ కలకలం

అలంపూర్ జూలై 23 (ఉదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి సమీపంలోని జమ్ములమ్మ దేవాలయం వెనుక ఉన్న వాగులో కొండచిలువ సంచరిస్తుంది. గత రెండు రోజుల క్రితం గొర్రెను కొండచిలువ ఎత్తుకొని వెళ్లి తింటున్న వైనాన్ని గొర్రెల కాపరులు గమనించారు. కొండచిలువ పెద్దదిగా కనిపించడం తో కాపర్లు కొండ చిలువను చూసి భయపడ్డారు. మంగళవారం సైతం వాగులో కొండచిలువ కనిపించడంతో సమీపంలోని రైతులు, పశువుల, గొర్రెల కాపర్లు ఆందోళన చెందారు.

వాగులో ఉన్న జమ్ములోనే కొండచిలువ నివాసం ఏర్పాటు చేసుకుని సమీప ప్రాంతాల్లో సంచరిస్తూ అటుగా వచ్చిన గొర్రెలు, మేకలను తింటూ ఉందని గొర్రెల కాపర్లు తెలిపారు. అటవీశాఖ అధికారులు కొండ చిలువను పట్టుకొని అటవీ ప్రాంతాలకు తరలించాలని పట్టణ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చేవెళ్ల, జూలై 23(ఉదయం ప్రతినిధి): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి హైదరాబాద్ జంట జలాశయాలకు నీటిని అందించే మూసీ నది ఈసీ నది లో నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇప్పటికే జంట జలాశయాలలో నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకున్న నేపథ్యంలో పైనుంచి భారీగా వరద నీరు చేరుకోవడంతో నీటిని దిగువ ప్రాంతాలకు వదిలే అవకాశం ఉందని సంబంధిత అధికారులు బుధవారం తెలుపుతున్నారు. నదుల పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెవెల్ల అధికారులు చెబుతున్నారు.

# ఉప్పల్ రింగ్ రోడ్డు లో అదుపుతప్పిన రెండు కార్లు...

ఉప్పల్, జూలై 23(ఉదయం ప్రతినిధి): హైదరాబాద్ ఉప్పల్ రింగ్ రోడ్డు లో రెండు కార్లు అదుపుతప్పి బీభత్సం సృష్టించాయి. ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో డాక్టర్ గా పనిచేస్తున్న యువతి నైట్ డ్యూటీ అనంతరం తార్నాక నుండి ఉప్పల్ వైపు వస్తుండగా నిద్రమత్తులో ఉండడంతో బెలేనో కారు అదుపుతప్పింది. దీంతో బెలేనో కారును వెనక నుండి ఢీకొన్న ఇన్నోవా కారు ఢీకొట్టడంతో రెండు వాహనాలు ధ్వంసం అయ్యాయి. దీంతో రెండు బెలూన్లు ఓపెన్ అయ్యి యువతికి ప్రమాదం తప్పింది. యువతి నీ హాలోస్పిటల్ కు తరలించిన పోలీసులు.

# ప్రపంచం గర్వించదగ్గ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ రూపొందించాలి.

- మూడు సంవత్సరాలలో పూర్తి స్థాయి ఎర్త్ యూనివర్సిటీ నిర్మాణం.
- ఆగస్టులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం.
- ఈ విద్యా సంవత్సరం నుండి యూజీ, పీజీ కోర్సులు ప్రారంభం..
- జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లే చారిత్రాత్మక అడుగు..
- ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



భద్రాద్రి కొత్తగూడెం జూలై 23 (వుదయం ప్రతినిధి ):ప్రపంచంలో గర్వించదగ్గ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పాల్వంచలో బుధవారం యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి సంబంధించి నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కమిషనర్ కాలేజ్ %ఒ% టెక్నికల్ ఎడ్యుకేషన్ దేవసేన, కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, ఇతర విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రారంభానికి సంబంధించి అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. వివిధ శాఖల ఉన్నతాధికారుల సూచనలతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో ప్రవేశపెట్టాల్సిన కోర్సులు, మౌలిక సదుపాయాలు, భవనాల నిర్మాణం, నిధుల సమీకరణ తదితర అంశాలపై సమీక్ష జరిగింది. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం నుంచే యూజీ మరియు పీజీ స్థాయిలో బిఎస్సీ జియాలజీ, బిఎస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్, ఎమ్మెస్సీ జువాలజీ, ఎమ్మెస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ కోర్సులు ప్రారంభించాలని, ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌కు సూచనలు ఇచ్చారు. రాబోయే మూడు సంవత్సరాలలో పూర్తి స్థాయి విశ్వవిద్యాలయం నిర్మాణం కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, విదేశాలలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలను సందర్శించి అభ్యాసం చేసి, అక్కడి అనుభవాల ఆధారంగా మౌలిక సదుపాయాలు, కోర్సుల రూపకల్పన చేయాలని నిర్ణయించారు. అంతేగాక, విద్యార్థులకు పరిశోధనలో ప్రోత్సాహం కల్పిస్తూ, ఉద్యోగ అవకాశాలు పొందేలా యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించారు. దీనికోసం రూసా నిబంధనల ప్రకారం నిధుల సమీకరణ చేయాలని కూడా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ఉన్నత విద్యా రంగానికి సంబంధించిన కీలక అధికారులంతా సమావేశంలో పాల్గొని, ప్రపంచంలో మొట్టమొదటి ఎర్త్ సైన్స్‌కు ప్రత్యేకమైన యూనివర్సిటీ స్థాపనకు అవసరమైన చర్యలు, కోర్సులు, విద్యార్థుల సంఖ్య వంటి అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రికి సమర్పించి, వారి ఆమోదంతో ఆగస్టులో యూనివర్సిటీ ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉద్యమ కాలంలోనే ఈ యూనివర్సిటీకి సంబంధించిన సంకల్పం తీసుకున్నట్లు గుర్తు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖనిజ సంపదకు కేంద్రంగా నిలుస్తుందని, జిల్లాలోని ఖనిజ వనరులను సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రత్యేక ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. కలెక్టర్ ఇప్పటికే ఒక నివేదికను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని, శాసనసభ్యుల సహకారంతో ప్రభుత్వం మద్దతు తీసుకురాగలిగామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జియాలజీ, భూవిజ్ఞానానికి సంబంధించిన విశ్వవిద్యాలయాలు ఉన్నా, పూర్తిగా ఎర్త్ సైన్స్‌కు అంకితమైన విశ్వవిద్యాలయం ఇదే మొదటిదని స్పష్టమైంది. అత్యున్నత స్థాయికి ఈ విశ్వవిద్యాలయం ఎదగాలంటే, యోగితా రాణా లాంటి అనుభవజ్ఞులైన అధికారుల పర్యవేక్షణ ఎంతో కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్ కోసం కేటాయించిన 300 ఎకరాల భూమిలో, మూడు సంవత్సరాలలో శాశ్వత భవనాలు, అవసరమైన వసతులతో కూడిన యూనివర్సిటీగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రితో చర్చించి అవసరమైన నిధులను కేటాయిస్తామని పేర్కొన్నారు. అంతిమంగా, ముఖ్యమంత్రి ఆలోచన మేరకు భారత మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరుతో ఈ విశ్వవిద్యాలయాన్ని డా. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ"గా నామకరణం చేయాలని మంత్రివర్గం ఆమోదించిన విషయాన్ని మంత్రి తెలియజేశారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో ఎర్త్ సైన్సీ యూనివర్సిటీ ప్రారంభించడం జిల్లా అభివృద్ధికి శుభ పరిణామం అన్నారు. జిల్లా, రాష్ట్ర, దేశంలోని విద్యార్థులకు ఈ విశ్వవిద్యాలయం ద్వారా వారి యొక్క విద్య ప్రమాణాలు పెంచుకోవడానికి మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధించటానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి యూజీ పీజీ కోర్సులలో ప్రవేశాలు మొదలవుతాయని, రాబోయే మూడు సంవత్సరాలలో విశ్వవిద్యాలయంలో కావలసిన అన్ని కోర్సులు ప్రవేశపెడతామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు భూమిపై అవగాహన, భూమికి సంబంధించి అన్ని పరిశోధనలకు సంబంధించిన అన్ని కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో విద్యార్థులకు సౌకర్యాలు, వివిధ రకాల కోర్సులు తదితర సదుపాయాలు కల్పనకు వివిధ దేశాల విశ్వవిద్యాలయాల సమన్వయంతో రూపొందిస్తామన్నారు. దీనికిగాను మూడు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆ కమిటీల ద్వారా ఏ కోర్సులు ప్రవేశపెట్టాలి, ఉపాధ్యాయులు నియామకం వంటి వాటిపై నిర్ణయాలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కమిషనర్ కాలేజ్ %ఒ% టెక్నికల్ ఎడ్యుకేషన్ దేవసేన మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ వంటి గొప్ప వ్యక్తి పేరు మీద ఏర్పాటైన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభించటం మన రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. రాముడు కాలు మోపిన ఈ భూమిలో అద్భుతమైన యూనివర్సిటీ స్థాపించడంలో దేశంలోనే వివిధ రంగాలలో నిపుణులను కమిటీలో సభ్యులుగా చేయడం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో పూర్తిస్థాయి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు కృషి చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ప్రపంచంలోనే జియో లాజికల్ మ్యూజియం గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉందని అన్నారు. జిల్లాలో అద్భుతమైన కనీస సంపద, గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నటువంటి ఈ జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపన ద్వారా మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులు తో పాటు దేశంలోని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. తాను కూడా ఒక మారుమూల ప్రాంతం నుండి ఐఐటి చదివి ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనలో పాలుపంచుకోవడం ఎంతో గర్వ కారణంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇల్లందు క్రాస్ రోడ్ లోపల టూరిజం హోటల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూరిజం హోటల్ నిర్మాణ పనులను త్వరితగతిని పూర్తి చేయాలని., ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం టూరిజం హోటల్ ను ప్రారంభించే విధంగా అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. టూరిజం హోటల్ ఆవరణలో ఆకర్షణీయంగా మొక్కల పెంపకం సుందరీకరణ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి చైర్మన్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి వైస్ ఛాన్సర్ కాకతీయ యూనివర్సిటీ, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి వైస్ ఛాన్సర్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ, ప్రొఫెసర్ శ్రీ రామ్ వెంకటేష్ సెక్రటరీ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ వి. రామచంద్రన్ రిజిస్ట్రార్ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ, శ్రీమతి సౌందర్య జోసెఫ్ రూసా ప్రతినిధి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 18 వ పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు జూలై 23ప్రుదయం ప్రతినిధి): వీరశైవ లింగాయత్ మహా పాదయాత్ర కమిటీ పటాన్చెరు నియోజకవర్గం ఆధ్వర్యంలో శ్రావణ మాసం సందర్భంగా లోకకళ్యాణార్థంగా నిర్వహించబడుతున్న 18వ మహా పాదయాత్ర పోస్టర్‌ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు బుధవారం సాయంత్రం తమ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ మహాపాదయాత్ర ఈ ఏడాది ఆగస్టు 3, 2025 (ఆదివారం) ఉదయం 7:00 గంటలకు శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం, పటాన్చెరు నుంచి ప్రారంభమై శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, బొంతపల్లి వరకు నిర్వహించబడనుంది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ "విశ్వశాంతి, సామాజిక చైతన్యం, ధార్మిక విలువల పరిరక్షణ కోసం వీరశైవ లింగాయత్ సమాజం గత 18 సంవత్సరాలుగా నిరంతరంగా నిర్వహిస్తున్న పాదయాత్ర అనేది ఒక మహోన్నత కార్యం. యాత్ర ద్వారా సమాజంలో సద్బుద్ధి, సత్సంకల్పం పెల్లుబికుతుంది. సమానత్వం, శాంతి, సమరసతను నొక్కి చెప్పే ఈ కార్యక్రమానికి నా పూర్తి మద్దతు ఉంది. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆశిస్తున్నాను."ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ ప్రభాకర్ గారు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జలగరి ఎట్టయ్య గారు, వీరశైవ లింగాయత్ పాదయాత్ర కమిటీ సభ్యులు, యువజన ప్రతినిధులు మరియు వందలాది భక్తులు పాల్గొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం, పాదయాత్ర వివరాలను ఎమ్మెల్యే గారికి తెలియజేసిన కమిటీ సభ్యులు, ఈ యాత్ర రాష్ట్ర స్థాయిలో విశేష గుర్తింపు పొందిన విధంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

**విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని గమ్యం వైపు చూడాలి కాని మార్గంలోని కష్టాలకు భయ పడకూడదని, కష్టపడితే సాధించలేనిది ఏమి లేదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి విద్యార్థులకు భోధించారు.**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ,జూలై 23ప్రుదయం ప్రతినిధి): బుధవారం మల్కాజిగిరి మండలంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజిని జిల్లా అదనపు కలెక్టరురాధిక గుప్తాతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కాలేజీకి అవసరమైన మౌళిక వసతుల గురించి , కాలేజీలో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని కాలేజీ ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. కాలేజీకి ఏమి కావాలని అడుగగా అదనపు తరగతి గదులు, వాష్ రూమ్స్, ఫర్నిచరు, కంప్యూటర్లు, ల్యాబ్ అవసరమని ప్రిన్సిపల్ తెలుపగా,వీటన్నింటికి అవసరమైన ఎస్టిమేషన్స్ వేసి నివేదికలు పంపాలని కలెక్టరు సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రిన్సిపల్ అడిగినవి కాకుండా ఇంకేమైన మీకు సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టరు అడిగారు. విద్యార్థులు సమాధానమిస్తూ స్పోర్ట్స్, క్యాంటీన్,రవాణా సౌకర్యం కావాలన్నారు. విద్యార్థులకు అవసరమైనవి సమకూరుస్తామని కలెక్టరు హామీ ఇచ్చారు.

## విద్యా సంస్థల బందుకు పిలుపునిచ్చిన డివైఎఫ్ఐ మరియు ఎస్ఎఫ్ఐ




మేళ్లచెరువు/ హుజూర్నగర్ జూలై 23 (వుదయం ప్రతినిది): పెండింగ్ లో ఉన్న స్కాలర్స్ షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి అలాగే కాలిగా ఉన్న ఉపాధ్యాయ పోస్ట్ భర్తీ చెయ్యాలి డీవై యఫ్ ఐ మేళ్లచెరువు మండల కార్యదర్శి భావన ఆదినారాయణ. మేళ్లచెరువు జూలై 23 విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు విద్యాసంస్థలకు బందును ప్రకటించింది. దానిలో భాగంగా మేళ్లచెరువు మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న ప్రైవేట్ గవర్నమెంట్ స్కూల్స్ మరియు ఇంటర్మీడియట్ కాలేజీలను డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో స్కూల్లో కాలేజీలను బంద్ చేయించారు.

ఈ సందర్భంగా మండల కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నమెంటు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో విద్యా వ్యాపారనీ ఆ రికట్టాలని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో పేద విద్యార్థులకు 25% ఉచిత అడ్మిషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వ విద్యాసంస్థలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి గురుకులాలకు సొంతభవనాలు నిర్మించాలి మేస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, విద్యార్థులకు ఉచిత భస్పాస్ ఇవ్వాలని డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, వెంకటేశ్వర్లు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాలు చేపట్టిన బందు విజయవంతం

### పి డి ఎస్ యు, పి వై ఎల్



అలంపూర్ జూలై 23 (వుదయం ప్రతినిధి)వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బందులో భాగంగా అయిజ మండలంలో బంధు విజయవంతం అయ్యిందని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకరావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్స్ పోస్టులు ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలి. అలాగే మధ్యాహ్నం భోజనంలో నాణ్యతను పాటించాలని కోరారు. విద్యార్థులకు సమయానికి అన్ని గ్రామాలకు బస్సులు నడిపించాలని, అలాగే విద్యార్థులందరికీ ఫ్రీ బస్సు పాస్ అందించాలన్నారు. అయిజ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ నూతన కళాశాల ను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయిజ మండలం పీడీ ఎస్ యు నాయకులు క్రాంతి కుమార్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అకస్మిక తనిఖీలు చేసిన కలెక్టర్

### శ్రీ మిక్కిలినేని మను చౌధరి IAS మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలపై సమీక్ష






మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ మిక్కిలినేని మను చౌధరి IAS అదనపు కలెక్టర్ శ్రీమతి రాధికా గుప్తా IAS గారితో కలిసి,ఈరోజు ఏరియా హాస్పిటల్ మల్కాజ్గిరి మరియు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జనరల్ హాస్పిటల్), కుత్బుల్లాపూర్ కు ఆకస్మికంగా సందర్శన చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ,జూలై 23ప్రుదయం ప్రతినిధి):ఈ సందర్శనలో కలెక్టర్ గారు ఆసుపత్రులలోని జెరియాట్రిక్ వార్డు (వృద్ధుల చికిత్స విభాగం), జిల్లా కేన్సర్ సెంటర్, పెడియాట్రిక్ వార్డు (శిశువైద్య విభాగం), ఔట్ పేషెంట్ వార్డు తదితర విభాగాలను పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న చికిత్సను సమీక్షించి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై వివరంగా విచారణ చేశారు. ఆపరేషన్ థియేటర్లను పరిశీలించిన కలెక్టర్ గారు, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు మరియు శస్త్రచికిత్సల (ఆపరేషన్ల) సంఖ్యపై వైద్యుల వద్ద నుండి వివరాలు సేకరించారు. ఫార్మసీలో ఉన్న మందుల నిల్వలు, వాటి సరఫరా మరియు ఈ-ఔషధి పోర్టల్ పనితీరు గురించి సమీక్షించారు. అలాగే ABHA కార్డుల పంపిణీ, ల్యాబ్ సదుపాయాల కింద తీసుకున్న శాంపిళ్ల వివరాలు, క్షయవ్యాధి ( TB ) రోగుల చికిత్సకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై కూడా వివరంగా విచారణ చేశారు. ఈ సందర్భంగా, అవసరమైన మౌలిక వసతులపై కలెక్టర్ గారు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సదుపాయాలపై అధికారులు తక్షణమే నివేదికల రూపంలో ప్రతిపాదనలు తమ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. అంతేకాక, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ గారు స్పష్టంగా సూచించారు. డాక్టర్ శోభారాజ్, డిప్యూటీ సివిల్ సర్జన్ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిణి (ఇన్‌ఛార్జ్)డాక్టర్ సునీత, జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారిణి, ఏరియా హాస్పిటల్ మల్కాజ్గిరిడాక్టర్ సంగీత్, ఫైనాన్స్ ఆఫీసర్ మరియు జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారిఆర్అండ్‌బీ ( R&B ) శాఖ, తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ( TSMIDC ) శాఖ అధికారులుమండల రెవెన్యూ అధికారి ( MRO )ఇతర ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సన్నబియ్యం పంపిణీ





నిజాంసాగర్, జుల్కై 23(వుదయం ప్రతినిధి): ఇందిరమ్మ రాజ్యంలో ప్రతీ ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం రేషన్ షాపుల ద్వారా అందజేస్తుందని పిట్లం ఏఎంసీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్ అన్నారు. బుధవారం నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావుపల్లి గ్రామంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆదేశానుసారం ఏఎంసీ వైస్ చైర్మెన్ మహారెడ్డి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్, నిజాంసాగర్ తహసీల్దార్ బిక్షపతితో కలిసి ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు రేషన్ కార్డులు మంజురు కావడంతో వాటిని లబ్దిదారులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు జారి చేసిందన్నారు. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు పేద ప్రజలకు అందించలేదని, ప్రజా ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు రేషన్ కార్డులు తో పాటు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలి అనేసి అర్హులైన ప్రతి ఇంట్లో రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని వెళ్ళడిరచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఎస్సీ సెల్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ గైని జగన్, యువజన అధ్యక్షుడు అభిషేక్,
శివ కుమార్, కాశీరాం. సబ్బారి కృష్ణ వేణి, మహిళా సంఘం అదేక్షురాలు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్



## కూరగాయల వ్యాపారికి రూ.29 లక్షల జీఎస్టీ నోటీసు..



ఒక చిన్న కూరగాయల విక్రేతకు రూ.29 లక్షల GST నోటీసు వచ్చింది. దీనిని చూసిన సదరు కూరగాయల వ్యాపారి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. నోటీసు చూసిన తర్వాత, విక్రేత ఆ మొత్తాన్ని ఎలా చెల్లించాలో అర్థం చేసుకోలేకపోతున్నాడు. ఈ సంఘటన కర్ణాటకలోని హవేరిలో జరిగింది. కూరగాయల వ్యాపారి శంకరగౌడ గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్స్ సమీపంలో ఒక చిన్న కూరగాయల దుకాణం నడుపుతున్నాడు. అతని కస్టమర్లలో ఎక్కువ మంది యూపీఐ లేదా ఇతర డిజిటల్ వాలెట్ల ద్వారా అతనికి డబ్బు చెల్లించడం ద్వారా అతని నుండి కూరగాయలు కొంటారు. కానీ, గత నాలుగు సంవత్సరాలలో రూ.1.63 కోట్ల లావాదేవీలకు జీఎస్టీ అధికారి నోటీసు పంపి రూ.29 లక్షలు చెల్లించమని కోరడంతో శంకరగౌడకు సమస్యలు తలెత్తాయి. కూరగాయల వ్యాపారి శంకర్‌గౌడ మాట్లాడుతూ, తాను రైతుల నుండి నేరుగా తాజా కూరగాయలను తెచ్చి, తన చిన్న దుకాణం నుండి అమ్ముతానని చెప్పాడు. తన కస్టమర్లలో ఎక్కువ మంది యూపీఐ ద్వారా చెల్లిస్తారని, నగదు రూపంలో చెల్లించే కస్టమర్లు అరుదుగా వస్తారని ఆయన చెప్పారు. కూరగాయల వ్యాపారి తాను ప్రతి సంవత్సరం ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేస్తానని, అన్ని రికార్డులను సరిగ్గా ఉంచుతానని కూడా చెబుతున్నాడు. కానీ ఈ అసాధ్యమైన మొత్తాన్ని జీఎస్టీగా చెల్లించమని అడిగినప్పుడు ఆశ్చర్యం కలిగిందన్నారు. క్లియర్ టాక్స్ ప్రకారం.. తాజా కూరగాయలు GST పరిధిలోకి రావు. కూరగాయల విక్రేతలు రైతుల నుండి నేరుగా కూరగాయలను కొనుగోలు చేసి, ఎటువంటి ప్రాసెసింగ్ లేకుండా తాజాగా విక్రయిస్తే వారు జీఎస్టీ పరిధిలోకి రారు. ఎకనామిక్ టైమ్స్ ప్రకారం, ఇటీవల కర్ణాటక జీఎస్టీ విభాగం యూపీఐ ద్వారా చెల్లింపులను అంగీకరించే అటువంటి వ్యాపారవేత్తలపై నిశితంగా నిఘా ఉంచినట్లు తెలిపింది. పరిమితిని మించి టర్నోవర్ ఉన్నవారికి జీఎస్టీ రిజిస్ట్రేషన్ కోసం నోటీసు పంపుతున్నట్లు తెలిపింది.



## రైలు ప్రయాణికులకు బిగ్ రిలీఫ్.. ఆధార్ లేకున్నా తత్కాల్ టికెట్లు!

ఇటీవల భారత రైల్వే తత్కాల్ టికెట్ల విషయంలో కొత్త నిబంధనలు ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే వారు ఐఆర్‌సీటీసీ అకౌంట్‌కు ఆధార్ కార్డు లింక్ చేయడం తప్పనిసరి చేసింది. ఆధార్ లింకు చేసుకోకుంటే తత్కాల్ టికెట్లను బుక్ చేసుకునేందుకు వీలుండదు. జూలై 1వ తేదీ నుంచి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో తత్కాల్ టికెట్లు బుక్ చేసుకోవాలన్నా ఆధార్ అథంటికేషన్ తప్పనిసరి అని ప్రకటించింది రైల్వే. జూలై 15 నుంచి రిజర్వేషన్ కౌంటర్లలోనూ ఆధార్ ఆధారిత ఓటీపీ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించింది. అయితే ప్రస్తుతం ఆధార్ వివరాలు లేకున్నా రిజర్వేషన్ కౌంటర్లలో తత్కాల్ టికెట్లను జారీ చేస్తున్నారు. మూడు రోజులుగా రిజర్వేషన్ సిబ్బంది ఆధార్ లేకుండానే టికెట్లు జారీ చేస్తున్నారు. ఆధార్ అథంటికేషన్ ప్రక్రియలో ఏర్పడిన టెక్నికల్ సమస్యల కారణంగా కొత్త విధానాన్ని తాత్కాలింగా వాయిదా వేసినట్లు సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (సీఆర్ఐఎస్) అధికారులు వెల్లడించారు. సాంకేతిక సమస్యలు తలెత్తుతున్న కారణంగా రిజర్వేషన్ కౌంటర్లలో తత్కాల్ టికెట్ల కోసం మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉందని భావించిన రైల్వే అధికారులు.. ప్రస్తుతానికి ఆధార్ లింక్ విధానాన్ని వాయిదా వేసినట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఒక నిమిషంలో నాలుగు టికెట్లు ఇస్తున్నామని, కొత్త విధానంలో ఆధార్ అథంటికేషన్ ఓటీపీని నమోదు చేయాల్సి వస్తే ప్రతీ టికెట్టు జారీకి కనీసం 52 సెకన్ల చొప్పున సమయం పడుతుందని అంటున్నారు. టికెట్ జారీలో జాప్యాన్ని నివారించడం సాధ్యం కాకపోవడంతో తాత్కాలింగా వాయిదా వేసిందని చెబుతున్నారు.

## శ్రావణ మాసం వేళ మహిళలకు బిగ్ షాక్..



గతంలో ఒకటి రెండు సార్లు తగ్గిన బంగారం ధర నూతన రికార్డు సృష్టించింది. ఇటీవలి కాలంలో పసిడి కదలికలు కాస్త అటు ఇటుగా పెరుగుతూ తగ్గుతూ వచ్చాయి. కానీ, జులై 23నాటికి పెరిగిన పుత్తడి ధరలు చరిత్రలోనే సరికొత్త మైలురాయిని తాకాయి. తాజాగా భారీగా పెరిగిన బంగారం ధరలు సామాన్యుల్లో ఆందోళన కలిగిస్తోంది. బాబోయ్ బంగారం భగ్గుమంటోంది గోల్డ్ ప్రియులకు షాకిస్తూ ఏకంగా లక్ష రూపాయలు దాటేసింది. వచ్చేది శ్రావణమాసం పెళ్లిళ్ల సీజన్ కావడం, వరుస పండుగల నేపథ్యంలో ప్రజలు ఎక్కువగా బంగారం కొనేందుకు ప్లాన్ చేస్తుంటారు. కానీ, ఊహించని విధంగా పసిడి పరుగులు తీస్తోంది. గతంలో ఒకటి రెండు సార్లు తగ్గిన బంగారం ధర నూతన రికార్డు సృష్టించింది. ఇటీవలి కాలంలో పసిడి కదలికలు కాస్త అటు ఇటుగా పెరుగుతూ తగ్గుతూ వచ్చాయి. కానీ, జులై 23నాటికి పెరిగిన పుత్తడి ధరలు చరిత్రలోనే సరికొత్త మైలురాయిని తాకాయి. తాజాగా భారీగా పెరిగిన బంగారం ధరలు సామాన్యుల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ సహా దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఇవాళ్టి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. భారతదేశం ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.10,130లకు చేరుకుంది. అదే 22 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.9,286లు. కాగా, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,598లకు చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర 10గ్రాములు రూ.1,01,450, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.93,010 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర 10గ్రాములు రూ.1,01,300, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.1,01,300 ఉండగా.. 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 గా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.1,01,300, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 గా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర 10గ్రాములు రూ.1,01,300 ఉంటే.. 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర 10గ్రాములు రూ.1,01,300, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 లుగా ఉంది.

## అమెరికా-జపాన్ ట్రేడ్ డీల్ ఫిక్స్.. లాభాల్లో మార్కెట్లు..




జపాన్‌తో ట్రేడ్ డీల్ ఖరారైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడంతో ఆసియా-పసిఫిక్ మార్కెట్లు లాభాల బాటలో సాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు కూడా దేశీయ సూచీలపై పాజిటివ్ ప్రభావం చూపిస్తున్నాయి. జపాన్‌తో ట్రేడ్ డీల్ ఖరారైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడంతో ఆసియా-పసిఫిక్ మార్కెట్లు లాభాల బాటలో సాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు కూడా దేశీయ సూచీలపై పాజిటివ్ ప్రభావం చూపిస్తున్నాయి. మంగళవారం ఒడిదుడుకులు ఎదుర్కొన్నా సూచీలు బుధవారం స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతున్నాయి. మంగళవారం ముగింపు (82, 186)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు మూడు వందల పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కాస్త కిందకు దిగి వచ్చింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 156 పాయింట్ల లాభంతో 82, 343 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 44 పాయింట్ల లాభంతో 25, 105 వద్ద కొనసాగుతోంది. ఇటీవల ప్రకటించిన లాభాల కారణంగా ఎటర్నల్ షేర్లు మంగళవారం ఆల్ టైమ్ హైకి చేరుకున్నాయి. సెన్సెక్స్‌లో డిక్సన్ టెక్నాలజీస్, ఐఆర్ఎఫ్‌సీ, టాటా మోటార్స్, ఎల్‌టీ ఫైనాన్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లు లాభాల్లో ఉన్నాయి. లోధా డెవలపర్స్, ఒబెరాయ్ రియాల్టీ, కోల్గేట్, ప్రెస్టీజ్ ఎస్టేట్, ఎమ్ అండ్ ఎమ్ ఫైనాన్సియల్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 176 పాయింట్ల నష్టంతో ఉంది.

బ్యాంక్ నిఫ్టీ 30 పాయింట్ల స్వల్ప లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.39గా ఉంది.

## అనిల్ అంబానీ 'ఫ్రాడ్'




రిలయన్స్ కమ్యూనికేషన్స్ ప్రమోటర్ అనిల్ అంబానీపై మోసగాడు (ఫ్రాడ్)గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ముద్ర వేసింది. ఈ విషయంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి ఫిర్యాదు చేయడానికి ఎస్బీఐ సన్నద్ధం అవుతోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. జూన్ 13న అనిల్ అంబానీని ఫ్రాడ్‌గా గుర్తించిందని మంత్రి లోకసభకు తెలిపారు. ఇదే విషయాన్ని జూన్ 24న ఆర్‌బిఐకి నివేదించిందన్నారు. దీనిపై సీబీఐ వద్ద కేసు దాఖలు చేసే ప్రక్రియలో ఉందన్నారు. ఎస్బీఐ ఫ్రాడ్‌గా గుర్తించిన విషయాన్ని జులై 1న ఆర్‌కామ్ బీఎస్ఈకి సమాచారం ఇచ్చింది. ఆర్‌కామ్, దాని అనుబంధ సంస్థలు వివిధ బ్యాంకుల నుంచి రూ.31వేల కోట్లకు పైగా అప్పులు తీసుకున్నాయి. ఈ నిధులను ఆ సంస్థ అక్రమంగా వివిధ గ్రూప్ సంస్థలకు మళ్లించినట్టు గుర్తించామని ఎస్బీఐ వెల్లడించింది. ఆర్‌కామ్‌కు అత్యధికంగా ఎస్బీఐ రూ.3,000 కోట్ల పైగా రుణాలు ఇచ్చింది. ఇందులో 2016 ఆగస్టు నాటికి రూ. 2,227.64 కోట్ల ఫండ్ బేస్డ్ ప్రిన్సిపల్ బకాయిలు, రూ. 786.52 కోట్ల నాన్ ఫండ్ బేస్డ్ బ్యాంక్ గ్యారంటీ అప్పులున్నాయి. ఇంతక్రితం 2020లోనూ ఓ సారి ఈ సంస్థను ఎస్‌బిఐ ఫ్రాడ్‌గా గుర్తించింది. సుప్రీం తీర్పు ఉత్తర్వులతో 2023 మార్చిలో దీన్ని వెనక్కి తీసుకుంది. తాజాగా మళ్లీ ఈ ఖాతాను ఫ్రాడ్‌గా గుర్తించింది.

## ఐదు రాష్ట్రాల్లోనే 50 శాతం జీఎస్టీ చెల్లింపుదారులు




వస్తు సేవల పన్ను (జీఎస్టీ) చెల్లింపుదారుల్లో దాదాపు 50 శాతం మంది వరకు ఐదు రాష్ట్రాల్లోనే ఉన్నారని ఎస్‌బిఐ రీసెర్చ్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. జీఎస్టీ అమలులోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎస్బీఐ రీసెర్చ్ ఓ రిపోర్ట్‌ను విడుదల చేసింది.

ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచే సుమారు 50 శాతం పన్ను చెల్లింపుదారులు ఉన్నారని తెలిపింది. యూపీ 13.2 శాతం పన్ను చెల్లింపుదారులతో టాప్‌లో ఉంది. ఆ తర్వాత స్థానంలో మహారాష్ట్ర (12.1 శాతం), గుజరాత్ (8.4 శాతం), తమిళనాడు (7.7 శాతం), కర్నాటక (6.9 శాతం) ఉన్నాయి. బీహార్ పన్ను చెల్లింపుదారుల వాటా 4.3 శాతంగా ఉండగా.. జిఎస్‌టి వసూళ్లలో మాత్రం 2.8 శాతం వాటానే కలిగి ఉంది. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక వంటి రాష్ట్రాలు జీఎస్టీ వసూళ్లలో ముందున్నప్పటికీ.. జీఎస్టీ చెల్లింపుదారుల సంఖ్య తక్కువగా ఉంది. ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, జమ్మూ అండ్ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు మొత్తం పన్ను చెల్లింపుదారుల సంఖ్యలో 1.4 శాతం లేదా అంతకంటే తక్కువ వాటాను కలిగి ఉన్నాయి.

## 28బంతుల్లోనే సెంచరీ..

### ఇంగ్లండ్ గడ్డపై చరిత్ర సృష్టించిన డీఎస్పీ..



భారత మహిళా క్రికెట్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఇంగ్లాండ్‌లో జరిగిన మూడో వన్డేలో కేవలం 28 బంతుల్లోనే సెంచరీ చేసి చరిత్ర సృష్టించింది. తన విమర్శకులకు బ్యాట్‌తో సమాధానం చెప్పిన ఆమె, ఇంగ్లాండ్ గడ్డపై మూడు వన్డే సెంచరీలు సాధించిన తొలి విదేశీ బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పింది. ఇంగ్లాండ్ గడ్డపై భారత మహిళా క్రికెట్ జట్టు మరోసారి తమ సత్తాను నిరూపించుకుంది. ఈసారి ఈ అద్భుత ప్రదర్శన చేసింది ప్రజలు ముద్దుగా డీఎస్పీ అని పిలుచుకునే క్రీడాకారిణి. ఈమె పంజాబ్ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్. ఆమె ఎవరో కాదు భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్. తన బ్యాట్‌తో ఆమె తుఫాన్‌ను సృష్టించి, మైదానంలో పరుగుల వర్షం కురిపించింది. ఇంగ్లాండ్ గడ్డపై భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ బ్యాట్ గర్జించడంతో స్టేడియం మొత్తం చప్పట్లతో మారుమోగిపోయింది. ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో ఆమె కేవలం సెంచరీ సాధించడమే కాకుండా, తన విమర్శకులకు దీటైన సమాధానం ఇచ్చింది. సోషల్ మీడియాలో కొందరు ఆమెను రిటైర్ అవ్వమని మాట్లాడుకోవడం మొదలుపెట్టిన వారికి, ఈ ఒక్క అద్భుతమైన ఇన్నింగ్స్ అందరి నోళ్లూ మూయించింది.హర్మన్‌ప్రీత్ సిరీస్‌లోని మూడో, కీలకమైన వన్డేలో కేవలం 82 బంతుల్లోనే 102 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. ఆమె 54 బంతుల్లోనే హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్న తర్వాత, కేవలం 28 బంతుల్లోనే దాన్ని సెంచరీగా మార్చడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ ఇన్నింగ్స్‌లో ఆమె బ్యాట్ నుంచి 14 ఫోర్లు వెల్లువెత్తాయి. వీటిలో 12 ఫోర్లు ఆఫ్ సైడ్ బంతులకే కొట్టింది. ఇది ఆమె బ్యాటింగ్ నైపుణ్యానికి నిదర్శనం. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మూడో వన్డే భారత జట్టుకు డూ ఆర్ డై లాంటి మ్యాచ్. మొదటి మ్యాచ్‌లో భారత్ గెలవగా, రెండో మ్యాచ్ ఇంగ్లాండ్ సొంతం చేసుకుంది. అలాంటి ఒత్తిడిలో హర్మన్‌ప్రీత్ తన కెప్టెన్ ఇన్నింగ్స్‌తో భారత్‌ను గెలిపించింది. ఆమె కెప్టెన్సీ ఇన్నింగ్స్ పుణ్యమా అని భారత్ 5 వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యం ముందు ఇంగ్లాండ్ తలవంచక తప్పలేదు. ఈ విజయంతో పాటు, హర్మన్‌ప్రీత్ కౌర్ 266 రోజుల తర్వాత 50ం స్కోరు సాధించి, ఫామ్ లేమితో పోరాడుతున్న తన కెరీర్‌కు కొత్త ఊపునిచ్చింది. ఈ ఇన్నింగ్స్‌తో హర్మన్‌ప్రీత్ ఒక చారిత్రక రికార్డును కూడా సృష్టించింది. ఇంగ్లాండ్ గడ్డపై వన్డే క్రికెట్‌లో మూడు సెంచరీలు సాధించిన తొలి విదేశీ బ్యాట్స్‌మెన్ గా ఆమె నిలిచింది. ఆమె మొదటి సెంచరీ ఆస్ట్రేలియాపై 171 పరుగులు (నాటౌట్), రెండో సెంచరీ ఇంగ్లాండ్‌పై 143 పరుగులు (నాటౌట్), మూడో సెంచరీ 102 పరుగులతో ఇప్పుడు చేసింది. ఈ మూడు అద్భుతమైన సెంచరీలు ఆమెను విదేశీ గడ్డపై మ్యాచ్ విన్నర్ ప్లేయర్‌గా నిలిపాయి.

# జాతీయం – అంతర్జాతీయం



## ధన్‌ఖడ్ ఆఫీసుకు ముందే సమాచారమిచ్చాం

న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడానికి కొద్ది ముందు రాజ్యసభ చైర్మన్ హోదాలో జగదీప్ ధన్‌ఖడ్ నిర్వహించిన సభావ్యవహారాల సలహా కమిటీ( బిఎసి) సమావేశానికి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజుతో పాటుగా మరో సీనియర్ క్యాబినెట్ మంత్రి జెపి నడ్డా సైతం గైరు హాజరు కావడంపై ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ధన్‌ఖడ్ తన రాజీనామాకు చూపించిన ఆరోగ్య కారణాలకన్నా ఇంకా లోతైన బలమైన కారణం ఉండవచ్చని కాంగ్రెస్ సీనియర్ నేత జై రామ్ రమేశ్ వ్యాఖ్యానించారు కూడా. బిఎసి సమావేశానికి నడ్డా, రిజిజు గైర్ హాజరు కావడంపై ధన్‌ఖడ్ మనస్తాపం చెంది ఉండవచ్చని కూడా జైంరామ్ రమేశ్ అన్నారు. ఇదే అంశంపై మంగళవారం విలేఖరులు నడ్డాను ప్రశ్నించగా, తాను, రిజిజు ఈ సమావేశానికి రాలేకపోతున్నట్లు ఉప రాష్ట్రపతి కార్యాలయానికి ముందే తెలియజేసినట్లు ఆయన చెప్పారు. మంగళవారం కక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నడ్డా, రిజిజుతో పాటుగా హెూంమత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ సహా పలువురు సీనియర్ కేంద్రమంత్రులతో సమావేశం నిర్వహించిన తర్వాత నడ్డా విలేఖరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

## పాకిస్థాన్ విమానాలపై నిషేధాన్ని పొడిగించిన భారత్

భారత్ తన గగనతలాన్ని ఉపయోగించి పాకిస్థాన్ నడిపే విమానాలపై నిషేధాన్ని పొడిగించింది. ఆగస్టు 23 వరకు పాక్ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించకుండా బ్యాన్‌ను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహెూల్ ఎక్స్ (ట్విట్టర్)లో ఈ విషయాన్ని తెలియజేశారు. "పాకిస్థాన్ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించకుండా పరిమితం చేస్తున్న ఎయిర్‌మెన్ నోటీసును అధికారికంగా ఆగస్టు 23 వరకు పొడిగించడం జరిగింది. ప్రస్తుత భద్రతా ప్రోటోకాల్‌కు అనుగుణంగా ఇది ఉంటుంది" అని మంత్రి తెలిపారు. మొదట ఈ నెల 24 వరకు పాకిస్థాన్ విమానాలకు భారత్ తన గగనతలాన్ని మూసివేసింది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించిన నేపథ్యంలో ఇండియా తొలుత ఏప్రిల్ 30న ఈ ఆంక్షలను విధించింది. ఆ తర్వాత ఈ బ్యాన్‌ను జులై 24 వరకు పొడిగించింది. ఈ గడువును ఇప్పుడు మళ్లీ ఆగస్టు 23 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

## గాజాపై యుద్ధం ఆపాల్సిందే

గాజాలో జరుగుతున్న యుద్ధాన్ని ఆపాల్సిందేనని బ్రిటన్, జపాన్ సహా 28 దేశాలు సూచించాయి. ఈ మేరకు అవి సోమవారం ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. గాజాలోని ప్రజలకు అత్య వసర మానవతావాద సాయాన్ని అందించేం దుకు ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ నిరాకరించడం ఆమోద యోగ్యం కాదని స్పష్టం చేశాయి. గాజాలో మారణహెూమం సాగిస్తున్న ఇజ్రాయిల్ ఈ ప్రకటనతో దాదాపుగా ఒంటరి అయినట్లు కన్పిస్తోంది. సంయుక్త ప్రకటనపై సంతకాలు చేసిన దేశాలలో ఆస్ట్రేలియా, కెనడా విదేశాంగ మంత్రులు కూడా ఉన్నారు. యుద్ధం కారణంగా గాజా ప్రజల కష్టాలు మరింత అధికమయ్యాయని వివిధ దేశాలకు చెందిన విదేశాంగ మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీరు, ఆహారం కోసం సహాయ కేంద్రాల వద్ద బారులు తీరిన చిన్నారులు సహా అమాయక ప్రజలను అమానుషంగా హతమార్చడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇటీవలి కాలంలో సాయం కోసం వేచి ఉన్న 800 మంది పాలస్తీనియన్లు ఇజ్రాయిల్ దాడులలో ప్రాణాలు కోల్పోవడం భయానకంగా ఉన్నదని వ్యాఖ్యానించారు. 'బాధితులకు సాయం అందించే పేరిట ఇజ్రాయిల్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం చాలా ప్రమాదకరమైనది. ఇది అస్థిరతను పెంచుతోంది. ప్రజల గౌరవాన్ని హరిస్తోంది. ప్రజలకు అత్యవసర మానవతావాద సాయం అందకుండా నిరోధించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇజ్రాయిల్ అంతర్జాతీయ మానవతావాద చట్టాలను గౌరవించి వాటికి అనుగుణంగా వ్యవహరించాలి' అని ఆ ప్రకటన కోరింది.



## అణు కార్యక్రమాన్ని ఆపం

అణు కార్యక్రమాన్ని ఆపేది లేదని ఇరాన్ స్పష్టం చేసింది. అయితే దానిపై చర్చలకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. అమెరికా, ఇజ్రాయిల్ దాడుల కారణంగా తమ అణు స్థావరాలకు నష్టం వాటిల్లడంతో ప్రస్తుతానికి ఆ కార్యక్రమం నిలిచిపోయిందని, కానీ దానిని వదులుకునే ప్రశ్నే లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ ఆరాగ్చీ తెలిపారు. అణు కార్యక్రమం తమ శాస్త్రవేత్తలు సాధించిన విజయమని, అన్నింటికంటే అది తమకు గర్వకారణమని ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు. పరస్పర ప్రయోజనం కలిగేలా ఉంటే అణు కార్యక్రమంపై అమెరికాతో చర్చలకు సిద్ధమేనని అరాగ్చీ తెలిపారు. గతంలో ఒకసారి అణు కార్యక్రమంపై చర్చలు జరిపామని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు మరోసారీ అందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అణు శుద్ధి కార్యక్రమంపై దాడుల ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని, ఆ పని పూర్తయిన తర్వాత అంతర్జాతీయ అణు శక్తి సంస్థ (ఐఏఈఏ)కు నివేదిక అందజేస్తామని అన్నారు. ఐఏఈఏకు తమ సహకారం కొనసాగుతోందని అరాగ్చీ తెలిపారు. కాగా ఈ ఏడాది ప్రారంభంలో అణు కార్యక్రమంపై రెండు దేశాల మధ్య చర్చలు జరిగిన విషయం తెలిసిందే. తన అణు కార్యక్రమం ప్రజా ప్రయోజనాల కోసమేనని ఇరాన్ చాలా కాలంగా చెబుతోంది. అమెరికా, ఇరాన్ మధ్య మేలో ఒప్పందం కుదిరే అవకాశాలు కన్పించినప్పటికీ ఇజ్రాయిల్ ఆకస్మిక దాడుల కారణంగా చర్చలు ఆగిపోయాయి. ఆ తర్వాత అమెరికా కూడా ఇరాన్ అణు స్థావరాలపై బాంబు దాడులు జరిపింది.

## భారత సైన్యంలో అమెరికా హెలికాప్టర్లు

లక్నో : అమెరికా నుంచి అత్యాధునిక ఏహెచ్ – 64 ఈ అపాచీ హెలికాప్టర్లు భారత వాయుసేనకు అందాయి. తొలివిడతలో భాగంగా మూడు అపాచీ హెలికాప్టర్లు ఉత్తర్‌ప్రదేశ్‌లోని హిండన్ ఎయిర్‌బేస్‌కు చేరుకున్నాయి. యూఎస్ అంతరిక్ష సంస్థ బోయింగ్ అమెరికా నుంచి రవాణా విమానంలో వీటిని భారత్‌కు చేర్చింది. ఈ హెలికాప్టర్లను దేశ పశ్చిమ సరిహద్దులకు చేరువలోని రాజస్థాన్‌లోని జోధ్‌పుర్‌లో మోహరించనున్నారు.

అపాచీ హెలికాప్టర్ల రాక ఇప్పటికే 15 నెలలు ఆలస్యం కాగా, ఈ ఏడాది చివరిలోగా మరో మూడు రానున్నాయి. గగనతలం నుంచి శత్రుమూకపై ఉరుము లేని పిడుగులా నిప్పులు కురిపించే ఈ హెలికాప్టర్ల చేరికతో భారత రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం కానున్నదని అధికారులు తెలిపారు.




## పాకిస్థాన్‌లో ఆకస్మిక వరదల బీభత్సం

ఆకస్మిక వరదలకు పాకిస్థాన్ చిగురుటాకుల వణుకుతోంది. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని గిల్గిట్–బాల్టిస్తాన్ ప్రాంతంలో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఒక్కసారిగా వరదలు సంభవించడంతో పర్యాటక వాహనాలు వరదల్లో కొట్టుకుపోయాయని ప్రాంతీయ ప్రభుత్వ ప్రతినిధి ఫైజుల్లా ఫరాక్ తెలిపారు. పంజాబ్ ప్రావిన్స్‌లోని లోధ్రాన్‌కు చెందిన ఒక మహిళ మృతదేహంతో సహా ఇప్పటివరకు నాలుగు మృతదేహాలు బయటకు తీసినట్లు చెప్పారు. డజన్ల కొద్దీ కొట్టుకుపోయారని.

. ఇక గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. ఇక వరదల ధాటికి ఆదేశంలో రవాణా వ్యవస్థ భారీగా దెబ్బతింది. పలు చోట్ల రహదారులు వరదలకు కొట్టుకుపోయాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పలు ప్రాంతాల్లో అంధకారం అలుముకుంది.

ఇక తాత్కాలిక ఆశ్రయాల్లో పర్యాటకులకు అధికారులు వసతి కల్పిస్తున్నరు. దాదాపు ఏడు కిలోమీటర్ల వరకు ఉన్న వాహనాలు కొట్టుకుపోయినట్లు సమాచారం.

## గీతా గోపీనాథ్ సంచలన నిర్ణయం




అంతర్జాతీయ ద్రవ్య నిధిలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు గీతా గోపీనాథ్ వెల్లడించారు. ఈ మేరకు గోపీనాథ్ ఎక్స్‌లో పోస్టు చేసింది. తిరిగి హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్‌గా వెళ్తున్నట్లు ప్రకటించారు. ఐఎంఎఫ్‌లో దాదాపు 7 సంవత్సరాలు పని చేశారు. అయితే తన సొంత గూటికే వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.గీతా గోపీనాథ్.. భారతీయ–అమెరికన్ ఆర్థికవేత్త. గోపీనాథ్ 2019లో ఐఎంఎఫ్‌లో చీఫ్ ఎకనామిస్ట్‌గా చేరారు. ఐఎంఎఫ్‌లో మొదటి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేయక ముందు ఐఎంఎఫ్‌లో ముఖ్య ఆర్థికవేత్తగా పని చేశారు. 2022లో మొదటి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఐఎంఎఫ్ చరిత్రలో తొలి మహిళా చీఫ్ ఎకనామిస్ట్‌గా గీతా గోపీనాథ్ హిస్టరీ సృష్టించారు. అనూహ్యంగా ఐఎంఎఫ్ నుంచి నిష్క్రమిస్తున్నారు. సెప్టెంబర్ 1 నుంచి హార్వర్డ్ ఎకనామిక్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా పని చేయనున్నారు. ఇక గోపీనాథ్ ఐఎంఎఫ్‌లో చేరకముందు హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో 2005–22 వరకు ఆర్థిక శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్‌గా పని చేశారు. అలాగే చికాగో విశ్వవిద్యాలయంలోని బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో (2001-05) ఆర్థిక శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కూడా పనిచేశారు.

## సరైన పునరావాసం లేకుండా కూల్చివేస్తారా..?




న్యూఢిల్లీ : సరైన పునరావాసం లేకుండా ఇందిరా కాలనీలో తొలగింపులు, కూల్చివేతలు వద్దని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా నివాసం వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆవాస్ అధికార్ జన్ ఆందోళన పేరుతో జరిగిన ఈ ఆందోళనలో వందలాది మంది ఇందిరా కాలనీ నివాసితులు, సీపీఐ(ఎం), సీపీఐ (ఎంఎల్), సీపీఐ, డివైఎఫ్ఐ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ, ఎఐసీటీయూ ప్రతినిధులు పాల్గొన్నారు. భారీ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా నిరసన కొనసాగింది.

పంజాబీ బాగ్ ప్రాంతంలోని ఇందిరా కాలనీకి రైల్వే జారీ చేసిన అక్రమ నోటీసును ఖండించారు. ఢిల్లీ అర్బన్ షెల్టర్ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు (డీయూఎస్ఐబీ) నోటిఫైడ్ సెటిల్మెంట్ అయిన ఇందిరా కాలనీకి ఎలా నోటీసులు జారీ చేస్తారని ప్రశ్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఢిల్లీ నాయకులు ఆశా శర్మ, సిద్ధేశ్వర్ శుక్లా, డీవైఎఫ్ఐ ఢిల్లీ కార్యదర్శి అమన్ షైని, సీపీఐ(ఎం) నార్త్ వెస్ట్ సెక్రటరీ గోవింద్ జా, ఎస్ఎఫ్ఐ నాయకులు అంకిత్, సీపీఐ (ఎంఎల్) నాయకులు ఆర్‌పి సింగ్, శ్వేతా రాజ్, సిపిఐ నేతలు సంజీవ్ రానా, ఐద్వా నాయకులు మీనా, ఇందిరా కాలనీ నివాసితులు మనోజ్, అనిత, ఇతరులు పాల్గొన్నారు.

## నా ఆస్తులు ఫ్రీజ్ చేస్తారా?

బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జెయిర్ బోల్సొనారో మూడో కుమారుడు ఎడుర్డో బోల్సొనారో ఆస్తులను స్తంభింపజేస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి అలెగ్జాండర్ డి మొరాయస్ ఆదేశాలు జారీ చేశారు. సామాజిక మాధ్యమాలలో ఎడుర్డో నిర్వహిస్తున్న కార్యకలాపాలు ఆయన అరెస్టుకు దారితీసే అవకాశాలు కూడా కన్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎడుర్డో సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై ఆగ్రహంతో చిందులు తొక్కారు. న్యాయమూర్తి నిర్ణయం ఏకపక్షంగా ఉన్నదని, అది నేరపూరితమని మండిపడ్డారు. 'తాను చేసిన నేరాల పరిణామాల నుంచి రక్షణ పొందేం దుకు మొరాయస్ ఇలాంటి అక్రమ నిర్ణయాలపై ఆధారపడుతున్నారు. నియంత మాదిరిగా వ్యవహరిస్తున్నారు' అని ఆరోపించారు. తన పోరాటాన్ని ఎవరూ ఆపలేరని, తాను ఎవరికీ భయపడబోనని, మౌనం వహించ బోనని చెప్పారు. ఉద్యమించేందుకు సిద్ధంగానే ఉన్నానని అన్నారు. మొరాయస్ నిర్ణయం అధికార దుర్వినియోగాన్ని సూచిస్తోందని ఎడుర్డో చెప్పారు. తండ్రిని రక్షించుకునేందుకు ఎడుర్డో వాషింగ్టన్ డీసీలో తిష్ట వేసి అమెరికా అధికారులతో మంతనాలు జరుపుతున్న విషయం తెలిసిందే. కాగా అమెరికాలో ఎడుర్డో కార్య కలాపాలపై జరుగుతున్న విచారణలో భాగంగా బ్రెజిల్ న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకున్నదని సీఎన్ఎన్ బ్రసిల్ తెలిపింది. మాజీ అధ్యక్షుడు బోల్సొనారో పై వచ్చిన ఆరోపణలపై మొరాయస్ విచారణ జరుపుతున్నారు.


సామాజిక మాధ్యమ వేదికలను ఉపయోగించవద్దంటూ తాను ఇచ్చిన ఆదేశాలను బోల్సొనారో ఉల్లంఘిస్తే అరెస్ట్ వారంట్ జారీ చేస్తానని న్యాయమూర్తి హెచ్చరించారు. న్యాయమూర్తి హెచ్చరిక పై బోల్సొనారో మండిపడుతూ అది పిరికితనంతో కూడిన చర్య అని ఎద్దేవా చేశారు.

## ఆ మూడున్నర గంటలు ఏం జరిగింది?



న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా చేసిన రాజీనామా రకరకాల ఊహాగానాలకు తెరలేపింది. అనారోగ్య సమస్యలను ఆయన ప్రధాన కారణంగా చెబుతున్నప్పటికీ దానికి వెనక ఇంకేదో బలమైనది ఉందన్న చర్చ జరుగుతోంది. రెండేళ్ల పదవీకాలం మిగిలి ఉండగానే ధన్‌ఖడ్ తీసుకున్న నిర్ణయం దేశ రాజకీయాల్లో సంచలనం రేపింది. ఈ వ్యవహారంపై ఒక పక్క విపక్షాలు అనుమానాలు లేవనెత్తుతున్నాయి. మరో పక్క అధికార కూటమి నేతలు మౌనం వహిస్తున్నారు. కొద్ది రోజుల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఉండడం.. ఈ క్రమంలో ధన్‌ఖడ్ రాజీనామా చేయడం, ఆయన వారసుడిగా బీహార్‌కు చెందిన ప్రస్తుత రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌కు ఉపరాష్ట్రపతిగా పదోన్నతి కల్పించడానికి ఒత్తిడి వచ్చి ఉంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మరోవైపు బీహార్ ముఖ్యమంత్రిగా ఉన్న నీతీశ్ కుమార్‌ను తదుపరి ఉపరాష్ట్రపతిగా చేయాలన్న ఉద్దేశంతోనే ధన్‌ఖడ్ రాజీనామాకు ఒత్తి డి చేశారనే ఊహాగానాలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఆర్‌జెడికి ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వడం ద్వారా బీహార్‌లో సిఎం పదవిని బిజెపి చేతుల్లోకి తీసుకుని నితీశ్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారన్న మరో వాదన కూడా బయలుదేరింది. బిజెపి నేతలు చేస్తున్న ప్రకటనలు దీనికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. నితీశ్ ఉపరాష్ట్రపతి కావడంలో తప్పేంటని బీహార్‌మంత్రి నీరజ్ కుమార్ సింగ్ వ్యాఖ్యానించారు. నీతీశ్ ఆ పదవిలో ఉంటే రాష్ట్రానికి మంచి జరుగుతుందని అందరూ కోరుకుంటున్నారని మరో బీజేపీ ఎమ్ఎల్‌ఏ హరిభూషన్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## నాకసలు రమ్మీ ఆడటమే తెలియదు..



నాసిక్ : అసెంబ్లీ సమావేశాల్లో మహారాష్ట్ర మంత్రి మాణిక్‌రావ్ కోకాటే రమ్మీ ఆడారంటూ ఓ వీడియోను విపక్షాలు వైరల్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై మంత్రి మాణిక్‌రావ్ కోకాటే స్పందించారు. తనకు అసలు ఆన్‌లైన్ రమ్మీ ఆడటమే తెలియదని మీడియాతో మాట్లాడారు. ఆ గేమ్ ఆడాలంటే బ్యాంక్ ఖాతాతో లింక్ అయి ఉండాలి. నా నంబర్ లింక్ అయిందో లేదో చెక్ చేసుకోవచ్చు. ఆ సమయంలో నా ఫోన్ తెరపై రమ్మీకి సంబంధించి వచ్చిన పాప్ అప్‌ను స్కిప్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను " అని మంత్రి వివరణ ఇచ్చారు. దీనిపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ఆ వీడియోపై విచారణ చేయాలని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కు లేఖ రాస్తానని వెల్లడించారు. మహారాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాణిక్‌రావ్ కోకాటె అసెంబ్లీ సమావేశాల సమయంలో ఫోన్‌లో రమ్మీ ఆడుతున్నారని ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం ) ఎమ్ఎల్ఏ రోహిత్ పవార్ ఆరోపిస్తూ కొన్ని దృశ్యాలను నెట్టింట్లో పంచుకున్నారు. రైతులు, వ్యవసాయ సమస్యల గురించి సభలో చర్చ జరుగుతున్న సమయంలో రాష్ట్ర మంత్రి ఇలా వ్యవహరించారని మండి పడ్డారు. రాష్ట్రంలో రోజుకు 8 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆరోపించారు. అయినప్పటికీ వ్యవసాయ మంత్రి వీటన్నింటినీ పట్టించుకోకుండా ఆటలాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇక ఈ సంఘటనపై ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టడం లేదని ఆరోపిస్తున్నాయి. దీనిపై శివసేన (యూబీటీ) ప్రతినిధి ఆనంద్ దూబే స్పందిస్తూ, మంత్రి కోకాటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌కు విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే.

## దద్దరిల్లిన పార్లమెంట్

### ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు

న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా రెండోరోజూ ఎలాంటి చర్చ లేకుండా సాగాయి. బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితాను సవరిస్తుండటాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు మంగళవారం ఆందోళన చేపట్టాయి. లోక్‌సభలో, రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయణ సింగ్ నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు వినిపించుకోలేదు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాల హెూరెత్తించారు. దీంతో ఉభయ సభల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్షాల సభ్యుల ఆందోళనతో ఉభయసభలు తొలుత మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదాపడ్డాయి. ఆ తరువాత పునఃప్రారంభమైనప్పటికీ పరిస్థితుల్లో ఏం మార్పు రాలేదు. దీంతో మధ్యాహ్నం 2 గంటలకు వాయిదాపడ్డాయి. తిరిగి ప్రారంభమైన సభల్లో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో ఉభయసభలు నేటికి వాయిదా పడ్డాయి.

## రాష్ట్రపతికి కోర్టు గడువు విధించవచ్చా..?

న్యూఢిల్లీ : శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై మంగళవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. దీనిపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. వచ్చే మంగళవారం నాటికి దీనిపై స్పందన తెలియజేయాలని ఆదేశించింది. ఇది ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, మొత్తం దేశానికి సంబంధించిన విషయమని గమనించాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. శాసనసభలు ఆమోదించిన బిల్లులపై ఆయా రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్రపతి ఒక కాల వ్యవధి లోగా చర్యలు తీసుకోవాలని గత ఏప్రిల్‌లో సుప్రీం కోర్టు పేర్కొంది. దీనిపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తనకు రాజ్యాంగం లోని 143(1) అధికరణం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొన్ని 14 కీలక ప్రశ్నలను అత్యున్నత న్యాయస్థానం ముందుంచారు. ప్రజా ప్రయోజనంతో ముడిపడి ఉన్న చట్టపరమైన అంశాలపై రాష్ట్రపతి సుప్రీం కోర్టు అభిప్రాయం తెలుసుకునేందుకు ఆ కోర్టు ముందు తన ప్రశ్నను ఉంచవచ్చని సుప్రీం కోర్టు దానిపై విచారణ జరిపి తన అభిప్రాయాన్ని రాష్ట్రపతికి తెలియజేయవచ్చని 143(1) అధికరణం తెలియజేస్తోంది.

## సురక్షిత దేశాల్లో భారత్ వెనుకంజ

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన దేశాల జాబితాలో భారత్ కంటే దాయాది పాకిస్తాన్ మెరుగైన స్థానంలో నిలిచింది. నంబియో సేఫ్టీ ఇండెక్స్ (నంబియో) ప్రకారం.. ప్రపంచంలో సురక్షిత దేశాల జాబితాలో భారత్ 66వ (55.7 సేఫ్టీ స్కోర్) స్థానంలో ఉండగా, పాక్ 65వ (56.3 సేఫ్టీ స్కోర్) స్థానంలో నిలిచింది. నంబియో భద్రతా సూచిక 147 దేశాలతో తాజాగా జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో ఫ్రాన్స్, స్పెయిన్ మధ్య పైరినీస్ పర్వతాల్లో ఉన్న చిన్న యూరోపియన్ దేశమైన అండోరా (84.7 సేఫ్టీ స్కోర్) తొలిస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో యూఏఈ (84.5 సేఫ్టీ స్కోర్), ఖతార్ (84.2 సేఫ్టీ స్కోర్), తైవాన్ (82.9 సేఫ్టీ స్కోర్) , ఒమన్ (81.7 సేఫ్టీ స్కోర్) దేశాలు మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయి. ఈ ఐదు దేశాల్లో ప్రపంచంలోనే అత్యంత బలమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఇండెక్స్ డేటా పేర్కొంది. ఆయా దేశాల్లో భద్రతా పరిస్థితులు, నేరాల రేటు, ప్రజల జీవన ప్రమాణాలు పరిగణనలోకి తీసుకొని ఈ ర్యాంకింగ్స్‌ను ప్రకటించారు. ఈ ర్యాంకింగ్స్‌లో అమెరికా –89, బ్రిటన్ –87, చైనా –15, శ్రీలంక–59, బంగ్లాదేశ్–126 ర్యాంకులు పొందాయి. అమోన్ 147వ స్థానంలో నిలిచింది.

# చక్కని ఆరోగ్యం



## రాత్రిపూట నోరు ఎండిపోతుందా?

చాలా సార్లు, నిద్రలో నోటిలో పొడిబారడం, జిగటగా అనిపించడం జరుగుతుంది.. ఇది కేవలం డీహైడ్రేషన్ వల్ల మాత్రమే కాదు. ఈ నిరంతర సమస్య అనేక తీవ్రమైన వ్యాధులను కూడా సూచిస్తుంది. రాత్రిపూట నోరు ఎండిపోవడాన్ని వైద్య భాషలో జిరోస్టోమియా అంటారు.. లాలాజల ఉత్పత్తి తగ్గి నోటిలో జిగురు ఏర్పడినప్పుడు ఇది జరుగుతుంది. నిద్రలో, మన శరీరం సాధారణం కంటే తక్కువ లాలాజలాన్ని ఉత్పత్తి చేస్తుంది.. కానీ ఈ సమస్య కొనసాగితే, అది సమస్యను మరింత పెంచుతుంది. దీనికి శరీరంలో సరిగా నీరు లేకపోవడం, నోరు తెరిచి నిద్రపోవడం, కాఫీ లేదా ఆల్కహాల్ అధికంగా తీసుకోవడం.. కొన్ని మందుల దుష్ప్రభావాలు, హార్మోన్ల మార్పులు వంటి అనేక కారణాలు ఉండవచ్చు. ఎక్కువసేపు నోరు ఎండిపోవడం వల్ల దంతక్షయం, నోటి పూతలు, దుర్వాసన వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల, దాని వెనుక ఉన్న కారణాన్ని అర్థం చేసుకోవడం.. సకాలంలో చికిత్స పొందడం చాలా ముఖ్యం. రాత్రిపూట తరచుగా నోరు ఎండిపోవడంతో పాటు ఇతర లక్షణాలు కూడా కనిపించవచ్చు. ఇందులో నాలుకపై మంట లేదా గరుకుగా అనిపించడం, మాట్లాడటం.. మింగడంలో ఇబ్బంది, పెదవులు పగిలిపోవడం, నోటి నుంచి దుర్వాసన వంటివి ఉంటాయి. కొన్నిసార్లు రుచిని అనుభవించే సామర్థ్యం కూడా తగ్గిపోతుంది. లాలాజలం బ్యాక్టీరియాను తొలగించడానికి పనిచేస్తుంది కాబట్టి, నోరు నిరంతరం పొడిబారడం దంతాలు, చిగుళ్ళలో ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది. గొంతు నొప్పి, అధిక దాహం, నిద్రలో తరచుగా మేల్కొనడం కూడా దాని ఇతర లక్షణాలు.. ఈ లక్షణాలు ఎక్కువ కాలం కొనసాగితే, అది తీవ్రమైన సమస్యకు సంకేతం కావచ్చు. రాత్రిపూట నోరు పొడిబారడం ఏ వ్యాధులను సూచిస్తుంది? రాత్రిపూట నోరు ఎండిపోవడం అనేక వ్యాధులకు సంకేతం కావచ్చు.. డయాబెటిస్ దీనికి ఒక సాధారణ కారణం.. దీనిలో రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల శరీరంలో నీటి లోపం ఏర్పడుతుంది. థైరాయిడ్ సమస్యలలో లాలాజలం ఉత్పత్తి కూడా తగ్గుతుంది. స్లీప్ అప్నియాతో బాధపడేవారు తరచుగా నోరు తెరిచి నిద్రపోతారు.. ఇది ఈ సమస్యను మరింత పెంచుతుంది. స్జోగ్రెన్స్ సిండ్రోమ్ వంటి ఆటో ఇమ్యూన్ వ్యాధులలో, లాలాజల గ్రంథులు ప్రభావితమవుతాయి. ఇది నోరు పొడిబారడానికి కారణమవుతుంది. వీటితో పాటు, డీహైడ్రేషన్, శ్వాసకోశ అలెర్జీలు లేదా ఇన్ఫెక్షన్లు, యాంటిహిస్టామైన్లు, యాంటిడిప్రెసెంట్స్, రక్తపోటు మందులు వంటి కొన్ని దీర్ఘకాలిక మందులు కూడా ఈ సమస్యకు కారణమవుతాయి.

## హెల్త్ అలర్ట్..

### నాలుకపై తెల్లగా ఉందా..?

ఉదయం లేవగానే మీ నాలుకపై తెల్లటి పొర కనిపిస్తే.. దీన్ని మామూలుగా తీసుకోవద్దు. ఇది చిన్న సమస్యలా అనిపించినా.. కొన్నిసార్లు మీ శరీరంలో ఉన్న లోపాలకు ఇది ఓ సంకేతం కావచ్చు. ప్రతి ఉదయం మీ నాలుకపై తెల్లటి పొర కనిపిస్తే.. తేలిగ్గా తీసుకోవద్దు. ఇది శరీరంలో హానికర పదార్థాలు పేరుకుపోయిన సంకేతం కావచ్చు. కొన్నిసార్లు ఇతర ఆరోగ్య సమస్యలు కూడా దీనికి కారణం అవుతాయి. నిజమైన కారణం తెలుసుకుని వెంటనే డాక్టర్ సలహా తీసుకోవడం ముఖ్యం. నాలుకను రోజూ క్లీన్ చేసుకోవడం.. బాడీని హైడ్రేట్ గా ఉంచేలా తగినన్ని నీళ్ళు తాగడం చాలా అవసరం. ఉదయాన్నే నాలుకపై తెల్లటి పొర కనిపించడం ఓ హెల్త్ ఇష్యూకి సంకేతం. ముఖ్యంగా జీర్ణ సమస్యలు, డీహైడ్రేషన్, నోటి శుభ్రత లోపించడం, రోగనిరోధక శక్తి తగ్గడం లేదా ఫంగస్ ఇన్ఫెక్షన్ వల్ల ఇది రావచ్చు. బాడీలో మలినాలు బయటకు వెళ్లకపోతే.. నోరు పొడిబారితే బ్యాక్టీరియా, ఫంగస్ పెరుగుతాయి. దీని ప్రభావం నాలుకపై తెల్ల పొరలా కనిపిస్తుంది. ఇది నిరంతరం ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది. నాలుకపై తెల్లటి పొర రావడానికి గల ప్రధాన కారణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. తిన్న ఫుడ్ సరిగా జీర్ణం కాకపోతే.. కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి ప్రాబ్లమ్స్ ఉంటే నాలుకపై తెల్లటి పొర వస్తుంది. ముఖ్యంగా లివర్ సరిగా పనిచేయకపోతే.. బాడీలో ఆహార అవశేషాలు పేరుకుపోతే ఈ లక్షణం బయటపడుతుంది. శరీరంలో సరిపడా నీరు లేకపోతే నోరు ఎండిపోతుంది. దాంతో బ్యాక్టీరియాలు పెరిగి నాలుకపై తెల్లటి పొరను క్రియేట్ చేస్తాయి. వేసవిలో



ఎక్కువగా కాఫీ, టీ తీసుకునే వారిలో ఇది కామన్ ప్రాబ్లమ్. నాలుకపై ఏర్పడే తెల్లటి పొర ఓరల్ థ్రష్ అనే ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా రావచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి, పెద్ద వయస్సు కలిగిన వ్యక్తులు, ఎక్కువకాలం యాంటీబయాటిక్స్ వాడేవారికి ఇది తరచుగా కనిపిస్తుంది. నాలుకపై తెల్లటి లేదా కొద్దిగా పసుపు రంగు పొరతో పాటు మంట, నొప్పి కూడా ఉండవచ్చు. మీ బాడీలో ఇమ్యూన్ సిస్టమ్ వీక్‌గా ఉంటే వైరస్‌లు, బ్యాక్టీరియాలు, ఫంగస్‌లు ఈజీగా పెరుగుతాయి. దీని ప్రభావం నాలుకపై తెల్లటి పొర రూపంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఇది బాడీ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవడంలో ఫెయిల్ అవుతుందన్న సంకేతం. చాలా మంది పళ్లను శుభ్రం చేసుకుంటారు కానీ నాలుకను క్లీన్ చేయడం మర్చిపోతారు. ప్రాపర్ హైజీన్ లేకపోతే నాలుకపై ఫుడ్ పార్టికల్స్, బ్యాక్టీరియా పేరుకుపోయి తెల్ల పొరను క్రియేట్ చేస్తాయి. దీని వల్ల దుర్వాసన కూడా రావచ్చు. నాలుకపై తెల్లటి పొర తరచుగా కనిపించడం మామూలు విషయం కాదు. ఇది బాడీ లోపల ఉన్న సమస్యలకు సంకేతం కావచ్చు. ఆలస్యం చేయకుండా డాక్టర్లను కలిసి ప్రాపర్ చెకప్ చేయించుకోవడం ద్వారా హెల్త్ ని మెరుగుపరచుకోవచ్చు. అలాగే సరిపడా నీరు తాగడం, నాలుకను రోజూ శుభ్రంగా ఉంచడం ఆరోగ్యానికి మంచిది.

## రోజుకొక్కటి తిన్నా రోగాలన్నీ పరార్!

ఆరోగ్యానికి మేలు చేసే మొక్కల్లో వాము ఆకు మొక్క ఒకటి. వాము ఆకుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. దీనిని సాంబార్ సోప్పు, సాంబార్ బల్లి, సాంబ్రాణి ఏలే, కర్పూరవల్లి వంటి వివిధ పేర్లతో పిలుస్తారు. దీని ఆకులు లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. ప్రకృతిలో ఆరోగ్యానికి మేలు చేసే అనేక ఔషధ మొక్కలు, మూలికలు ఉన్నాయి. అయితే మనం వాటిపై అంతగా శ్రద్ధ చూపకుండా నిర్లక్ష్యం చేస్తుంటాం. ఇటువంటి ఆరోగ్యానికి మేలు చేసే మొక్కల్లో వాము ఆకు మొక్క ఒకటి. వాము ఆకుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. దీనిని సాంబార్ సోప్పు, సాంబార్ బల్లి, సాంబ్రాణి ఏలే, కర్పూరవల్లి వంటి వివిధ పేర్లతో పిలుస్తారు. దీని ఆకులు లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. ఇందులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ప్రోటీన్లు, శరీరానికి చాలా ప్రయోజనకరమైన పలు రకాల ఖనిజాలు కూడా ఉన్నాయి. ఈ ఆకులు జలుబు, దగ్గు వంటి కాలానుగుణ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. అందుకే చాలా మంది దీన్ని ఇంటి పెరట్లో పెంచుకుంటూ ఉంటారు. ఈ ఆకులను ఆయుర్వేద మందులలోనూ ఉపయోగిస్తారు. వాకు ఆకు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీని వినియోగం కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. వాము ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ళ ఆరోగ్యం మెరుగుపడుతుంది.

ఈ ఆకు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. రోజూ రెండు పెద్ద ఆకులను నమిలి తినడం వల్ల శరీర జీవక్రియ రేటు పెరుగుతుంది. వాము ఆకులను తేనె, వెనిగర్ తో కలిపి క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడానికి సహాయపడుతుంది. ఈ ఆకులను తినడం వల్ల కిడ్నీలో రాళ్ల



సమస్యలు కూడా తగ్గుతాయని చెబుతారు. వీటిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను సమతుల్యం చేస్తాయి. ఐరన్ లోపం ఉన్నవారు వాము ఆకులను తినవచ్చు. ఇది రక్తహీనతను నయం చేయడంలో సహాయపడుతుంది.వాము ఆకులు స్త్రీల ఋతు సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. కానీ అధికంగా తినకూడదు.వాము ఆకులు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ ఆకులను నమలడం వల్ల నోటిలోని బ్యాక్టీరియా తగ్గుతుంది. ఇవి కావిటీస్, దుర్వాసన, ఇతర నోటి ఇన్‌ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. డాండెలైన్ ఆకులలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ప్రోటీన్లు, ఇతర ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. జలుబు, దగ్గు వంటి కాలానుగుణ సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో ఇవి సహాయపడతాయి.

## వేడి వేడిగా ఉన్న ఆహారం తింటున్నారా..!

చాలా వేడి వేడిగా ఉండే ఫుడ్ తినడం ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా వేడి వేడి రైస్ లేదా ఇతర ఆహారపదార్థాలు తింటుంటారు. మరీ ముఖ్యంగా వర్షాకాంలో ఎక్కువ మంది వేడి వేడి ఆహారం తినడానికే ఎక్కవ మక్కువ చూపిస్తారు. కానీ ఇలా వేడి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి అస్సలే మంచిది కాదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా వేడి వేడిగా ఉండే ఫుడ్ తినడం ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా వేడి వేడి రైస్ లేదా ఇతర ఆహారపదార్థాలు తింటుంటారు.

మరీ ముఖ్యంగా వర్షాకాంలో ఎక్కువ మంది వేడి వేడి ఆహారం తినడానికే ఎక్కువ మక్కువ చూపిస్తారు. కానీ ఇలా వేడి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి అస్సలే మంచిది కాదు అని చెబుతున్నారు ఆరోగ్య



నిపుణులు. ఇప్పుడు మనం దాని గురించే తెలుసుకుందాం. 65 డిగ్రీల కంటె ఎక్కువ ఉష్ణోగ్రత ఉన్న ఆహార పదార్థాలు లేదా పానీయాలు తీసుకోవడం వలన అనేక సమస్యలు ఎదురు అవుతాయంట.

మరీ ముఖ్యంగా అన్న వాహికలోని సన్నని పొర కాలిపోతుందంట. దీని వలన భవిష్యత్తులో అనేక సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉంది. అందుకే ఎట్టి పరిస్థితుల్లో అతిగా వేడి ఉండే ఆహారాలు తీసుకోకూడదంటున్నారు ఆరోగ్య నిపుణులు. అదే విధంగా కొన్ని సార్లు వేడి వేడి ఆహారం లేదా టీ, కాఫీ వంటి డ్రింక్స్ తాగుతున్నప్పుడు నాలుక లేదా కడుపులో వేడిగా, కాలినట్లుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో మరోసారి అస్సలే వేడి ఫుడ్ తీసుకోకూడదంట. దీని వలన కడుపులో మంట కణజాలంలో మార్పులు సంభవించి, క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉన్నదంట. కొన్ని సార్లు వేడి వేడి అన్నం తినాలంటే ఇబ్బంది ఏర్పడుతుంది. ముఖ్యంగా నాలుక చాలా సున్నితంగా కాలినట్లు అనిపించడంతో ఆహారం తీసుకోవడం కష్టమవుతుంది. అయితే అలాంటి సందర్భాల్లో వేడి వేడి అన్నం అస్సలే తీసుకోకూడదంట. ఇది మీ శరీరానికి ఒక హెచ్చరికగా భావించాలంట. లేకపోతే అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అలాగే చాలా మందికి ధూమపానం, మద్యపానం చేయడం అలవాటు ఉంటుంది. అయితే అలాంటి వారు అస్సలే వేడి వేడి ఆహారం తీసుకోకూడదంట. దీని వలన నోటిలోని శ్లేష్మ పొర పొగాకు వలన ప్రభావితం అవుతుంది. అటువంటి సమయంలో వేడి వేడి ఆహారం తీసుకోవడం వలన సమస్య మరింత ఎక్కువ అయ్యి నోటి క్యాన్సర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట.

## మునగాకు నీరు తాగడం వల్ల ఇన్ని లాభాలా..?




మునగాకు దాని సూక్ష్మపోషకాల కారణంగా ఆహారంగా, ఔషధంగా రెండు రకాలుగా పురాతన కాలం నుండి ఉపయోగించబడుతోంది. ఉదయాన్నే పరగడుపున మునగాకు టీ తీసుకుంటే శరీరంలోని వివిధ వ్యాధులు, పోషక లోపాలను తొలగించడానికి బెస్ట్ మెడిసిన్‌లా ఉపయోగపడుతుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మునగాకు నీరు జీవక్రియను మెరుగుపరుస్తుంది. తినాలన్న కోరికను తగ్గించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. డయాబెటిక్ రోగులకు, ప్రీ డయాబెటిక్ లక్షణాలను ఎదుర్కొంటున్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. మునగాకులో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.మునగాకులో అవసరమైన విటమిన్లు (ఎ, సి, ఇ), ఖనిజాలు (కాల్షియం, పొటాషియం, ఇనుము) యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు నొప్పులను తగ్గిస్తాయి. ఇది ఎముక సాంద్రత, బోలు ఎముకల వ్యాధి నివారణకు ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది.

మునగాకులోని నేచురల్ డిటాక్సిఫైయింగ్ గుణాలు కాలేయం, మూత్రపిండాల పనితీరుకు సహాయపడతాయి. శరీరాన్ని నిర్విషీకరణ చేస్తాయి. శక్తి స్థాయిలను పెంచుతాయి. థైరాయిడ్‌ను రెగ్యులేట్ చేసే న్యాచురల్ మెడిసిన్ మునగాకు. మునగాకు నీరు జీవక్రియను మెరుగుపరుస్తుంది. తినాలన్న కోరికను తగ్గించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. డయాబెటిక్ రోగులకు, ప్రీ డయాబెటిక్ లక్షణాలను ఎదుర్కొంటున్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. విటమిన్ ఇ, ఇనుము సమృద్ధిగా ఉన్న మునగాకు ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది. మొటిమలను తగ్గిస్తుంది,. జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. ఐరన్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా రక్తహీనత చికిత్సకు సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు శరీరంలో వివిధ సమస్యలు తలెత్తడం ప్రారంభిస్తాయి. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. పాల నుంచి లభించే క్యాల్షియం, పెరుగు నుంచి పొందే ప్రోటీన్లను మునగాకు నుంచి పొందవచ్చు

## ఇలా నానపెట్టిన నీరు తాగితే..

### అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..!



గుమ్మడి.. ఒకప్పుడు కేవలం దిష్టి కోసం మాత్రమే వాడే గుమ్మడికాయ ఇప్పుడు మంచి పోషకాహారంగా ప్రసిద్ధికెక్కింది. గుమ్మడికాయ జ్యూస్‌లు, వడియాలు, కూరగా కూడా చేసుకుని తింటున్నారు చాలా మంది. అలాగే, గుమ్మడికాయ గింజలు కూడా ఎక్కువ మంది ఆహారంలో భాగంగా తీసుకుంటున్నారు. గుమ్మడికాయతో పాటుగానే గింజలు కూడా రెట్టింపు ఆరోగ్యాన్ని అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. రోజూ స్పూన్ గుమ్మడి గింజలు తినటం వల్ల బోలెడన్నీప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. అయితే,ఈ గుమ్మడి గింజలను రాత్రి నీళ్లలో నానాబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగటం వల్ల అంతే ప్రయోజనం ఉందంటున్నారు నిపుణులు. గుమ్మడి గింజల్లో అనేక పోషక విలువలు ఉంటాయి. వాటిని నానపెట్టిన నీరు తాగితే అనేక ప్రయోజనాలు పొందొచ్చునని పోషకాహార, వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజల నీరు కొలొస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. బీపీని కంట్రోల్ చేస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. గుమ్మడి గింజలు ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్లు (ముఖ్యంగా విటమిన్ కె, ఈ) ఖనిజాలు (మెగ్నీషియం, జింక్ వంటివి)తో నిండి ఉంటాయి. గుమ్మడికాయ గింజల్లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తపోటును తగ్గించి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. గుమ్మడి గింజల నీటిలో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. దీంతో బాడీలో ఇమ్యూనిటీ పెరుగుతుంది. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా రక్షిస్తుంది. గుమ్మడి గింజల నీటిలో ట్రైటోఫాన్? ఉంటుంది. ఇది మంచి నిద్రకు చాలా అవసరం.గుమ్మడి గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మీ జీర్ణక్రియ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుమ్మడి గింజల నీటితో శరీరానికి అనేక విటమిన్లు లభిస్తాయి. గుమ్మడి గింజలను రాత్రంతా నానపెట్టండి. లేదా కనీసం ఆరు గంటలైన నానపెట్టి తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గుమ్మడికాయ గింజల్లో జింక్ పుష్కలంగా ఉంటుంది. దీంతో జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది.మెదడు వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడంలో గుమ్మడికాయ గింజలు సహాయపడతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తాయి. శరీరానికి ఎక్కువ శక్తిని ఇస్తాయి.

# సినిమా






## జాలీగా షికారు.. రాయ్ లక్ష్మి ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా?

కన్నడ నుంచి తెలుగులోకి ఎంట్రీ ఇచ్చి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు రాయ్ లక్ష్మి. కాంచనమాల కేబుల్ టీవీ మూవీతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో సినిమాలు చేస్తూ ఫాలోవర్లను పెంచుకున్న ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుందని తెలిసిందే. రాయ్ లక్ష్మి నెట్టింట ఫొటోలు పెట్టిందంటే చాలు లైకుల వర్షం కురుస్తుంది. ఎప్పుడూ నెట్టింట ఏదో ఒక అప్‌డేట్ షేర్ చేస్తూ తన ఫాలోవర్లలో జోష్ నింపుతుంటుంది. ఈ భామ తాజాగా బార్బీ డాళ్‌లా మారిపోయి న్యూయార్క్ వీధుల్లో షికారు చేసింది. బ్లాక్ అవుట్ ఫిట్– గ్రే హుడీ కాస్ట్యూమ్స్‌లో టైమ్స్ స్క్వేర్ వీధుల్లో తిరుగుతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. తాజా స్టైలిష్ మోడ్రన్ లుక్‌లో ఫ్యాషన్ ఐకాన్‌గా మారిపోయి కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. రాయ్ లక్ష్మి ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తెలుగులో చివరగా %ఔష్ట్రవతీవ ×ర్ ష్ట్రవ ఎవఅన్ఝ్ఖుశ్రీఖఎంష్ట్రఎఱ% సినిమాతో ప్రేక్షకులను పలుకరించిన రాయ్ లక్ష్మి.. ఆ తర్వాత మళ్లీ తెలుగు సినిమాలేమి ప్రకటించలేదు. మరి రాబోయే రోజుల్లో ఏదైనా సినిమా అనౌన్స్ చేస్తుందోమోనని ఎదురుచూస్తున్నారు అభిమానులు.

## విజయ్ దేవరకొండ కింగ్‌డమ్.. ట్రైలర్ రిలీజ్ డేట్ ఫిక్స్

విజయ్ దేవరకొండ హీరోగా వస్తోన్న తాజా చిత్రం కింగ్‌డమ్. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కించారు. ఇప్పటికే రిలీజ్ కావాల్సిన ఈ మూవీ.. చివరికీ ఈ నెల 31 థియేటర్లలో సందడి చేసేందుకు వస్తోంది. ఈ మూవీలో విజయ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమా కోసం విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మూవీ రిలీజ్ తేదీ దగ్గర పడడంతో మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే కింగ్‌డమ్ మూవీ ట్రైలర్ తేదీని ప్రకటించారు. ఈ నెల 26న ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వెల్లడించింది. తిరుపతిలో ట్రైలర్ గ్రాండ్ లాంఛ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు విజయ్ దేవరకొండ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అయితే ఇటీవలే హీరో విజయ్ దేవరకొండకు డెంగ్యూ ఫీవర్ సోకింది. ప్రస్తుతం ఆయన చికిత్స తీసుకుంటున్నారు. పూర్తిగా కోలుకున్న తర్వాత కింగ్‌డమ్ మూవీ ప్రమోషన్లలో పాల్గొనున్నారు.






## అబ్బబ్బో అరాచకమే.. సీరియల్ బ్యూటీ అందాల సునామీ..

బుల్లితెరపై విలన్ పాత్రలతో ఫుల్లుగా ఫేమస్ అయ్యింది. పవర్ ఫుల్, కన్నింగ్ విలన్ గా అద్భుతమైన నటనతో అలరిస్తుంది. మరోవైపు గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేస్తోంది. సీరియల్స్ లో ట్రెండింగ్.. అటు నెట్టింట క్రేజీ ఫోటోలతో మాయ చేస్తుంది. ఇంతకీ ఈ అమ్మడు ఎవరంటే.. రుద్రాణి అత్త.. అలియాస్ షర్మిత గౌడ. తెలుగు బుల్లితెర సినీ ప్రియులకు పరిచయం అవసరంలేని పేరు. బ్రహ్మముడి సీరియల్ ద్వారా విపరీతమైన ఫాలోయింగ్ సంపాదంచుకుంది. ఈ సీరియల్లో విలన్ పాత్రలో నటిస్తూ తనదైన ముద్ర వేసింది ఈ అమ్మడు. బ్రహ్మముడి సీరియల్లో రాజ్, కావ్యలతోపాటు రుద్రాణి పాత్రకు సైతం అభిమానులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. చీరకట్టులో కనిపిస్తూనే గ్లామర్ టచ్ ఇస్తూ నెటిజన్లను కట్టిపడేస్తుంది ఈ ముద్దుగుమ్మ. బ్రహ్మముడి సీరియల్ ద్వారా తెలుగులో తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది. నిజానికి షర్మిత గౌడ కన్నడ సీరియల్ నటి. ఇప్పటివరకు కన్నడలో అనేక సీరియల్స్ చేసింది. బ్రహ్మముడి సీరియల్ తో తెలుగు తెరకు పరిచయమైంది. నెగిటివ్ పాత్రలో రఫ్ఫాడిస్తుంది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంది. తాజాగా చీరకట్టులో ఆమె షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. విలన్ పాత్రలో హీరోకు అత్తగా నటిస్తూనే హీరోయిన్ రేంజ్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. అలాగే స్నేహితులతో కలిసి వేకేషన్ ఎంజాయ్ చేస్తున్న పోస్టులు సైతం నెట్టింట వైరలవుతున్నాయి. షర్మిత గౌడ వయసు కేవలం 32 సంవత్సరాలు. కానీ చిన్న వయసులోనే అత్త, అక్క, వదిన పాత్రలు పోషిస్తుంది. ఇప్పటివరకు కన్నడలో అలరించిన ఆమె.. ఇప్పుడు బ్రహ్మముడి సీరియల్ ద్వారా తెలుగు సినీప్రియులకు ఇష్టమైన నటిగా మారింది.

## మెప్పించే భిన్న కాన్సెప్ట్



తోట శ్రీకాంత్ కుమార్ రచన, దర్శకత్వంలో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'థ్యాంక్యూ డియర్'. మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ పై పప్పు బాలాజీ రెడ్డి నిర్మిస్తున్నారు. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్య పాత్రల్లో నటించారు. ఇటీవల డైరెక్టర్ వివి వినాయక్ లాంచ్ చేసిన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా సోమవారం ఈ చిత్రంలోని తొలి గీతం 'చిక్కక చిక్కిన గుమ్మ'ను హీరో మంచు మనోజ్ లాంచ్ చేశారు. ఈ పాటను నిర్మాత బాలాజీ రెడ్డి స్వయంగా రాయగా, శ్రీచరణ్ ఈ పాటకు తన స్వరాన్ని జోడించారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ,'ఈ సినిమాలోని తొలి పాటను నేను విడుదల చేయడం సంతోషకరంగా ఉంది. ఈ చిత్రం గొప్ప విజయం సాధిం చాలని ఆశిస్తున్నా' అని అన్నారు. 'మాకు సపోర్ట్‌గా నిలిచిన మనోజ్‌కి ధన్యవాదాలు. సినిమా కూడా మంచి హిట్ అవుతుందనే నమ్మకంతో ఉన్నాం' అని నిర్మాత బాలాజీ రెడ్డి చెప్పారు.'ఈ పాటని మనోజ్ బాగా ఎంజారు చేశారు' అని సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్ అన్నారు. లైన్ ప్రొడ్యూసర్ పునీత్ మాట్లాడుతూ, 'మనోజ్ రిలీజ్ చేసిన మా తొలి ఇన్‌స్టంట్ హిట్ అయ్యింది. పాట మాదిరిగానే సినిమా కూడా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు.

## 'రాజు గాని సవాల్' రిలీజ్‌కి రెడీ

లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి జంటగా నటిస్తున్న సినిమా 'రాజు గాని సవాల్'. లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ, దర్శకత్వం వహించారు. రక్షా బంధన్ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. హీరోయిన్స్ డింపుల్ హయతి, రాశీ సింగ్, తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు భరత్ భూషణ్, ప్రొడ్యూసర్స్ దామోదర ప్రసాద్, టి. రామసత్యనారాయణ, ప్రసన్నకుమార్, గీత రచయిత గోరటి వెంకన్న, నటుడు డా.భద్రం ముఖ్య అతిథులుగా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు, నిర్మాత, హీరో లెలిజాల రవీందర్ మాట్లాడుతూ, 'మా మూవీ ట్రైలర్ లాంచ్‌కు వచ్చిన పెద్దలు అందరికీ థ్యాంక్స్. ఇలాంటి పెద్దల మధ్య నా మూవీ ఈవెంట్ జరుపుకోవాలని కొన్నేళ్లుగా కలగం టున్నాను. అది ఈ రోజు నెరవేరడం హ్యాపీగా ఉంది. మా జీవితాల్లో జరిగిన కొన్ని రియల్ ఇన్సిడెంట్స్‌ను ఆధారంగా చేసుకుని రూపొందించిన చిత్రమిది. సహజంగా ఉండేందుకు కవాడిగూడ రియల్ లొకేషన్స్‌లో షూటింగ్ చేశాం. మధ్య తరగతి వారి జీవితంలో ఎన్నో సవాళ్లు ఉంటాయి. అలాంటి సందర్భంలో ఒక పెద్ద సమస్య ఎదురైతే ఆ మిడిల్ క్లాస్ పర్సన్ ఎలా ఎదుర్కొన్నాడు అనేది ఈ చిత్రంలో చూస్తారు. ఫ్యామిలీ బాండింగ్స్, స్నేహితుల మధ్య ఉండే అనుబంధాలను ఆకట్టుకునేలా తెరకెక్కించాం. సినిమా టెక్నికల్‌గా క్వాలిటీగా ఉండాలని టాప్ టెక్నీషియన్స్‌ను పెట్టుకున్నాం. యశ్వంత్ నాగ్ మ్యూజిక్‌లో రామ్ మిరియాల, అనురాగ్ కులకర్ణి, గోరటి వెంకన్న వంటి సింగర్స్ సాంగ్స్ పాడారు. ఈ సినిమా చూసి బాపిరాజు క్లాసికల్ మ్యూజికల్ హిట్ అవుతుందనటం హ్యాపీగా ఉంది' అని అన్నారు.



# ‘మీ ఎకానమీని కూల్చేస్తాం’

**వాషింగ్టన్:** ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు అమెరికా ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా అమెరికా కాంగ్రెస్ (పార్లమెంటు) సభ్యుడు లిండ్సే గ్రాహం భారత్, చైనాతో పాటు ఇతర దేశాలకు హెచ్చరికలు జారీ చేశారు. ధర తక్కువగా ఉందని రష్యా వద్ద క్రూడాయిల్‌ను కొనుగోలు చేయాలని చూస్తే మీ ఆర్థిక వ్యవస్థను నిట్ట నిలువునా కూల్చేస్తామని ఆయా దేశాలకు వార్నింగ్ ఇచ్చారు. ఇంతకు ముందు గ్రాహం రష్యా నుంచి ఆయా ఉత్పత్తుల్ని కొనుగోలు చేస్తున్న దేశాలపై 500 శాతం టారిఫ్ విధించాలనే ప్రతిపాదనలు తెచ్చారు. ఈ క్రమంలో మరోసారి టారిఫ్ ధరల్ని ప్రస్తావిస్తూ ఆయా దేశాలపై విమర్శలు గుప్పించారు. ఫాక్స్ మీడియాతో మాట్లాడుతూ.. ‘రష్యా వద్ద తక్కువ ధరకే ఆయిల్ దొరుకుతుందని కొనుగోలు చేస్తున్న బ్రెజిల్,చైనాతో పాటు భారత్‌కు నేను చెప్తున్నది ఒకటే.



కీవ్ వద్ద ఆయిల్ కొనుగోలు చేస్తున్న దేశాలతో ఈ యుద్ధం(టారిఫ్) కొనసాగుతుంది. ఈ యుద్ధంలో సంబంధిత దేశాల్ని చీల్చి చెండాడుతాం. ఆర్థిక వ్యవస్థను కూల్చేస్తామని పునరుద్ఘాటించారు.

మీరు (భారత్,చైనా, బ్రెజిల్) చేస్తున్నది రక్తపాతం. ఎవరైనా అతన్ని ఆపే వరకు అతను (పుతిన్) ఆగడు అంటూనే.. రష్యాపై ప్రత్యక్షంగా బెదిరింపులకు దిగారు. ట్రంప్‌తో ఆటలాడుకోవాలని చూస్తే ప్రమాదాన్ని ఏరికోరి తెచ్చుకున్నట్లే. మీ చేష్టల ఫలితంగా మీ దేశ ఆర్థిక వ్యవస్థకే నష్టం వాటిల్లుతుందని ధ్వజమెత్తారు. కాగా, ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా తీరును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుబడుతూ వస్తున్నారు. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపేలా చర్చలకు రావాలని ట్రంప్.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఆదేశించారు. ఈ బెదిరింపుల్ని రష్యా ఖండించింది. అమెరికా మాపై ఎలాంటి ఆంక్షలు విధించినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది.

# ధన్‌ఖడ్ రాజీనామా.. కారణాలు అవేనా?

**ఇంటర్నెట్ డెస్క్:** ఉపరాష్ట్రపతిగా ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ రాజీనామా చేస్తూ జగదీప్ ధన్‌ఖడ్ తీసుకున్న అనూహ్య నిర్ణయం దేశ రాజకీయాల్లో సంచలనం రేపింది. అనారోగ్య కారణాలతోనే రాజీనామా చేసినట్లు ఆయన పేర్కొన్నప్పటికీ విపక్షాలు మాత్రం అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ వ్యవహారంపై అధికార కూటమి నేతలు మౌనం వహించగా.. ప్రధాని సహా పలువురు ఇప్పుడిప్పుడే స్పందిస్తున్నారు. ఈ క్రమంలోనే ఉపరాష్ట్రపతి పదవి నుంచి వైదొలగడంపై పలు విశ్లేషణలు తెరమీదకు వచ్చాయి.

**నీతీశ్ కుమార్ కోసమే..?**

బిహార్ ముఖ్యమంత్రిగా ఉన్న నీతీశ్ కుమార్‌ను తదుపరి ఉపరాష్ట్రపతిగా చేయాలన్న ఉద్దేశంతోనే ధన్‌ఖడ్ రాజీనామా చేశారనే చర్చ నడుస్తోంది. భాజపా నేతలు చేస్తున్న ప్రకటనలు దీనికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. నీతీశ్ ఉపరాష్ట్రపతి కావడంలో తప్పేంటని బిహార్ మంత్రి నీరజ్ కుమార్ సింగ్ వ్యాఖ్యానించారు. నీతీశ్ ఆ పదవిలో ఉంటే రాష్ట్రానికి ఎంతో మంచిదని, అందరూ అదే కోరుకుంటున్నారని మరో భాజపా ఎమ్మెల్యే హరిభూషణ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రస్తుతం అదే రాష్ట్రానికి చెందిన జేడీయూ నేత హరివంశ్ రాజ్యసభ




డిప్యూటీ ఛైర్మన్‌గా ఉన్నారు. మరోవైపు నీతీశ్‌కు ఉపరాష్ట్రపతి కావాలని ఉందనే విషయంపై గతంలోనూ ఊహాగానాలు వచ్చాయి. ఇదే విషయంపై అనేక మంది ఆ పార్టీ నేతలు తమను సంప్రదించారని భాజపా మాజీ ఎంపీ, దివంగత నేత సుశీల్ కుమార్ 2022లో పేర్కొన్నారు.

**అవమానంగా భావించారా..?**

వర్షాకాల సమావేశాల తొలిరోజు జరిగిన పరిణామాలు కూడా ధన్‌ఖడ్ రాజీనామా వెనక కారణాలనే వాదన ఉంది. జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన కోరుతూ 68 మంది విపక్ష ఎంపీలు సంతకాలు చేసిన నోటీసు తనకు అందిందని, దాన్ని అంగీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించడం.. అధికార పార్టీకి మింగుడుపడని విషయంగా మారినట్లు సమాచారం. ఈ అంశానికి సంబంధించి లోక్‌సభలో ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెడుతున్న సమయంలోనే రాజ్యసభ ఛైర్మన్ దీన్ని అంగీకరించడం తొందరపాటు చర్యగా అధికార పార్టీ భావించిందనే వాదన ఉంది. సోమవారం సాయంత్రం నిర్వహించిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశానికి భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు హాజరుకాకపోవడం ధన్‌ఖడ్‌కు ఆగ్రహం తెప్పించిందని సమాచారం. దీంతో రాజ్యసభ ఛైర్మన్ సభను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేశారని తెలుస్తోంది. ఇలా సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జరిగిన పరిణామాలపైనా తాజాగా చర్చ నడుస్తోంది. ఈ అంశాలను కాంగ్రెస్ సహా విపక్షాలు ప్రస్తావిస్తున్నాయి.

# నా బ్యాటరీ నేనే మార్చుకుంటా!

రోబోలు రోజు రోజుకూ తెలివిమీరి పోతున్నాయి. అలసట, శ్రమ, కోపతాపాలేవీ లేకుండా రోజంతా పనిచేయగలవు కాబట్టి మనిషి కూడా వాటికి మరిన్ని హంగులు చేరుస్తున్నాడు. ఈ క్రమంలో బ్యాటరీల్లో ఛార్జిలైపోతే తనంతట తానే వాటిని మార్చుకునే సరికొత్త రోబోను సిద్ధం చేసింది.. యూబీటెక్ కంపెనీ! వాకర్ ఎస్2 అని పిలుస్తున్న ఈ హ్యూమనాయిడ్ రోబోలో రెండు బ్యాటరీలుంటాయి. ఒకదాంట్లో ఛార్జ్ అయిపోతోందని తెలిస్తే చాలు.. ఈ రోబో దగ్గరలో ఏర్పాటు చేసిన బ్యాటరీ స్టేషన్‌కు వెళ్లి ఒకదాని తరువాత ఒకటి తీసేసి ఫుల్ ఛార్జ్ ఉన్నవాటిని అమర్చుకుంటుంది. ఒక బ్యాటరీలో ఛార్జ్ అయిపోతోంది అనగా వాకర్ ఎస్2 బ్యాటరీ స్టేషన్‌కు వెళ్లి తన మొండెం భాగాన్ని సరైన పొజిషన్‌లో ఉంచి చేతుల చివరలో ఉన్న టూల్స్ సాయంతో బ్యాటరీని తొలగించుకుంటుంది. స్టేషన్‌లోని బ్యాటరీని బిగించుకుంటుంది. వాకర్ ఎస్2లోని కెమెరాలు బ్యాటరీపై ఉండే పచ్చటి లైట్ ఆధారంగా ఎంత ఛార్జ్ అయ్యిందో తెలుసుకుంటుందట. అచ్చం మనిషిలాగే రెండు కాళ్లపై నడిచే ఈ వాకర్ ఎస్2 సుమారు 5.6 అడుగుల ఎత్తు ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో దీన్ని ఆఫ్ చేసేందుకు కూడా ఒక బటన్ ఏర్పాటు చేశారు. మరిన్ని వివరాల కోసం ఇంకొంత కాలం వేచి ఉండాల్సిందే. విద్యుత్తుతో నడిచే వాహనమైనా, ఇతరాలైనా పనిచేయాలంటే కరెంటు ప్లగ్‌కు కనెక్ట్ అయినా అయి ఉండాలి. లేదంటే బ్యాటరీలో ఎంతో కొంత ఛార్జ్ ఉండాలి. ఛార్జింగ్



చేసుకునేందుకు కొంత సమయం పడుతుందన్నది మనకు తెలిసిందే. ఇలా కాకుండా సెకన్లలో బ్యాటరీలను మార్చుకునే వాహనాలు కూడా ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. ఈ సౌకర్యాన్ని యూబీటెక్ ఇప్పుడు రోబోలకు అందించిందన్నమాట. ఇట్లాంటి రోబోలున్నాయి అనుకోండి.. ఫ్యాక్టరీల్లో కాఫీ, టీ, లంచ్ బ్రేకుల్లాంటివి అస్సలు ఉండవన్నమాట. అంతేకాదు...బ్యాటరీలు మార్చడానికి మనిషి అవసరమూ ఉండదు. ఫ్యాక్టరీల్లో అక్కడక్కడ బ్యాటరీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తే సరి. టెస్లా సంస్థకు చెందిన ఆప్టిమస్, టెస్లా బోట్, బోస్టన్ డైనమిక్స్ సిద్ధం చేస్తున్న అట్లాస్, ఫిగర్ ఏఐ రోబోలన్నింటిలో బ్యాటరీలు ఫిక్స్ అయిపోయి ఉంటాయి. ఛార్జ్ అయిపోతే దగ్గరలో ఉండే సాకెట్‌లోకి ప్లగ్ పెట్టి ఛార్జ్ చేసుకోవాలి. ఒక్క అజిలిటీ రోబోటిక్స్ మాత్రమే బ్యాటరీలను మార్చుకునేందుకు అవకాశం కల్పించింది

# ఏఐ హబ్‌గా భారత్

**బెంగళూరు :** ఈ ప్రపంచంలో ఎక్కడైనా సరే ఉత్పత్తికి తగ్గట్టుగా డిమాండ్ ఉంటేనే ఉపాధి లభిస్తుంది. ఉత్పత్తి అధికంగా ఉండే డిమాండ్ తక్కువగా ఉంటే ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి. అలాగే డిమాండ్ అధికంగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉంటే అప్పుడు కూడా ఉపాధి అవకాశాలు ప్రభావితమవుతాయి.. అందువల్లే ఉత్పత్తికి, డిమాండుకు వ్యత్యాసం ఉండకూడదని.. ఇవి రెండు సమాంతరంగా సాగిపోవాలని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. దీనినే ఆర్థిక శాస్త్ర పరిభాషలో క్షిణోపాంత సూత్రం అని పిలుస్తుంటారు. నేటి కాలంలో ఈ సిద్ధాంతాన్ని అనేక దేశాలు పాటిస్తుంటాయి.. కాకపోతే గడిచిన కొంతకాలంగా అన్ని దేశాలు అడ్డగోలు విధానాలను పాటిస్తున్న నేపథ్యంలో డిమాండ్ సప్లై అనే సిద్ధాంతం తడబాటుకు గురవుతోంది. అందువల్లే అన్ని దేశాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచం కృత్రిమ మేధ వెంట పరుగులు తీస్తోంది. ఓపెన్ ఏఐ అనే కంపెనీ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అధిక్రమ క్రమంగా అన్ని రంగాలలో విస్తరించడం మొదలు పెట్టింది. ప్రస్తుతం ఓపెన్ ఏఐ, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ట్విట్టర్ వంటి టాప్ ఐటి కంపెనీలు కృత్రిమ మేధ లో సరికొత్త ప్రయోగాలు చేస్తున్నాయి. ఇవి ఎన్ని రకాలుగా ప్రయోగాలు చేసినప్పటికీ వినియోగం అనేది అంతిమంగా ఉండాలి. వినియోగం అనేది సరైన స్థాయిలో లేనప్పుడు కంపెనీలు తయారు చేసిన సాంకేతిక పరిజ్ఞానానికి అర్థం లేదు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించకపోతే మనుషులు వెనుకబడిపోతారు. ఈ విషయాన్ని గుర్తించి కేంద్రం సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేసింది. బహుశా ప్రపంచంలో ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించలేదు. కృత్రిమ మేధ వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో.. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా 10 లక్షల మంది సిటిజన్లకు కృత్రిమ మేధ ఎలా వాడాలో ఉచితంగా శిక్షణ ఇవ్వనుంది. ఇదే విషయాన్ని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.. ఈ ప్రకారం వచ్చే కొద్ది రోజుల్లో కృత్రిమ మేధ మార్కెట్లో భారత్ మొదటి స్థానాన్ని ఆక్రమించే అవకాశం ఉంది.కృత్రిమ మేధ లో భారతదేశానికి చెందిన కంపెనీలు కూడా పనిచేస్తున్నాయి.. దిగ్గజ సంస్థలు చేయలేని అద్భుతాలను చేసి చూపిస్తున్నాయి.. ఇప్పటికే వాట్సాప్ లో మన దేశం లో భాషలను మొత్తం అనుసంధానం చేసే విధంగా పుచ్ ఏఐని అర్జిత్ జైన్ అనే వ్యక్తి ప్రవేశపెట్టాడు.. అరవింద్ శ్రీనివాస్ అనే వ్యక్తి ప్రీ ప్లెక్సిటీ అనే ఏఐ టెక్నాలజీని రూపొందించాడు. ఇవన్నీ కూడా దిగ్గజ సంస్థల టెక్నాలజీని మించిపోయాయి. ఒక రకంగా ఐ, గూగుల్ ప్లే స్టోర్ లో టాప్ స్థానంలో ఉన్నాయి. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మీద ఇప్పుడే ప్రారంభ ప్రయోగాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇందులో భారత ఐటీ నిపుణులు అత్యంత కీలకంగా పనిచేస్తున్నారు. టాప్ కంపెనీలలో పనిచేస్తున్న నిపుణులు మొత్తం భారతదేశానికి చెందినవారే. వారంతా వేలకోట్ల ప్యాకేజీ ఆదుకుంటున్నారు.. అయితే త్వరలో భారత నిపుణులు కంపెనీలు ఏర్పాటు చేసే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఈ కంపెనీలు గనుక ఏర్పాటు అయితే.. కృత్రిమ మేధ లో సమూల మార్పులు వచ్చే అవకాశం ఉంది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద వినియోగదారుల మార్కెట్ గా ఉంది కాబట్టి .. కృత్రిమ మేధకు జనాలను అలవాటు చేయిస్తే.. ఆ కంపెనీలకు తిరుగు ఉండదు.ఉదాహరణకు డిజిటల్ చెల్లింపులను తీసుకుంటే.. ప్రపంచంలో అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేస్తున్న దేశంగా భారత్ నిలిచింది.. జూన్ నెలలో 24.3 లక్షల కోట్ల నగదు లావాదేవీలు జరిగాయి. దీన్ని బట్టి భారత్ డిజిటల్ చెల్లింపుల్లో ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇక్కడ జనానికి కృత్రిమ మేధను వాడే అలవాటు చేయిస్తే భారత్ నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుంది. దాంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి . దానికి అనుబంధంగా మరిన్ని కంపెనీలు వస్తాయి. అప్పుడు దేశ జిడిపి పెరుగుతుంది.. ఇతర వ్యాపారాలు కూడా ముమ్మరం అవుతాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కేంద్ర మందిని అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## రాష్ట్రపతికి కోర్టు గడువు విధించవచ్చా..?

**ఇంటర్నెట్‌డెస్క్:** శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువు లోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై మం గళవారం సుప్రీంకోర్టు లో విచారణ జరిగింది. దీనిపై అభిప్రాయాలు తెలియజేయా లని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత



న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. వచ్చే మంగళవారం నాటికి దీనిపై స్పందన తెలియజేయాలని ఆదేశించింది. ఇది ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, మొత్తం దేశానికి సంబంధించిన విషయమని గమనించాలని ఈసందర్భంగా వ్యాఖ్యానించింది. శాసనసభలు ఆమోదించిన బిల్లులపై ఆయా రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్రపతి ఒక కాల వ్యవధిలోగా చర్యలు తీసుకోవాలని గత ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు పేర్కొంది. దీనిపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తనకు రాజ్యాంగంలోని 143(1) అధికరణం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని 14 కీలక ప్రశ్నలను అత్యున్నత న్యాయస్థానం ముందుంచారు. ప్రజా ప్రయోజనంతో ముడిపడివున్న చట్టపరమైన అంశాలపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు అభిప్రాయం తెలుసుకునేందుకు ఆ కోర్టు ముందు తన ప్రశ్నను ఉంచవచ్చని, సుప్రీంకోర్టు దానిపై విచారణ జరిపి తన అభిప్రాయాన్ని రాష్ట్రపతికి తెలియజేయవచ్చని 143(1) అధికరణం తెలియజేస్తోంది.

## కాంగ్రెస్‌కు బిగ్ షాక్

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్‌కు బిగ్ షాక్ తగిలింది. 2018-2019 సంవత్సరానికి గానూ రూ.199.5 కోట్ల ట్యాక్స్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ ఇన్‌కమ్ ట్యాక్స్ అప్పిలేట్



ట్రిబ్యూనల్‌ను ఆశ్రయించింది. ఇన్‌కమ్ ట్యాక్స్ ట్రిబ్యూనల్ కాంగ్రెస్ విజ్ఞప్తిని తిరస్కరించింది. పన్ను మినహాయింపు ఇవ్వడం అంటే ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టంలోని సెక్షన్ 13ఏను ఉల్లంఘించినట్లే అవుతుందని స్పష్టం చేసింది. ఈ మేరకు అందుకు గల కారణాల్ని ఇన్‌కమ్ ట్యాక్స్ ట్రిబ్యూనల్ ప్రస్తావించింది. కాంగ్రెస్ పార్టీ తన ఆదాయపు పన్ను రిటర్న్‌ను 2019 ఫిబ్రవరి 2న ఫైలింగ్ చేసింది. ఇది 2018 డిసెంబర్ 31 చివరి తేదీ లోపు చేయాల్సి ఉంటుంది. సెక్షన్ 139(1) ప్రకారం డ్యూ డేట్ కింద రాకపోవడం వల్ల, సెక్షన్ 13%ూ% ప్రకారం మినహాయింపు పొందలేకపోయింది. దీనికి తోడు పార్టీ ఇన్ కమ్ ట్యాక్స్ నియమాలకు విరుద్ధంగా నగదు విరాళాలు సేకరించింది. పార్టీ సేకరించిన రూ.14.49 లక్షల నగదులో విరాళాలు అందించిన దాత రూ.2వేల కంటే ఎక్కువ మొత్తంలో సమర్పించారు. తద్వారా సెక్షన్ 13%ూ%(డీ) నిబంధనలను ఉల్లంఘించింది. రాజకీయ పార్టీలు మినహాయింపులు పొందాలంటే కఠినమైన నిబంధనలు పాటించాలి. చారిటబుల్ ట్రస్టులుకి ఉన్న వెసులుబాటు రాజకీయ పార్టీలకు వర్తించదు. దీంతో తాజా ట్యాక్స్ ట్రిబ్యూనల్ నిర్ణయం కాంగ్రెస్‌కు ఎదుదెబ్బ తగిలినట్లైంది.

## రైతుల అవసరాలను తీర్చేందుకు అవసరమైన ఎరువులు ఉన్నాయి

దేశీయ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారతదేశం 9.74 లక్షల టన్నుల డై-అమ్మోనియం ఫాస్ఫేట్‌ని దిగుమతి చేసుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుత సంవత్సరానికి డీఏపీ దిగుమతికి గణాంకాలను




రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ రాజ్యసభలో వెల్లడించారు. భారతదేశం ఏప్రిల్‌లో 2.89 లక్షల టన్నులు, మేలో 2.36 లక్షల టన్నులు, జూన్‌లో 4.49 లక్షల టన్నులు దిగుమతి చేసుకుందని చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 45.69 లక్షల టన్నులు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 55.67 లక్షల టన్నులు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 65.83 లక్షల టన్నులు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో 54.62 లక్షల టన్నులు, 2020-21 ఆర్థిక సంవత్సరంలో 48.82 లక్షల టన్నులు దిగుమతి చేసుకుందని వివరించారు. యూరియాను 2024-25లో 56.47 లక్షల టన్నులు, 2023-24లో 70.42 లక్షల టన్నులు, 2022-23లో 75.80 లక్షల టన్నులు, 2021-22లో 91.36 లక్షల టన్నులు, 2020-2లో 98.28 లక్షల టన్నులు దిగుమతి చేసుకున్నట్లు వివరించింది. ఖరీఫ్ నేపథ్యంలో రైతుల అవసరాలను తీర్చేందుకు అవసరమైన ఎరువులు ఉన్నాయని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రసాయన ఎరువుల అవసరం గతేడాది కంటే ఎక్కువగా ఉందన్నారు. రుతుపవనాలతో పాటు సాగు విస్తీర్ణం పెరిగింది. ఏప్రిల్ 2010 నుంచి కేంద్రం ఫాస్ఫేటిక్, పొటాసిక్ (%ూడఖ%) ఎరువుల కోసం పోషక ఆధారిత సబ్సిడీ (%చీదీూ%) విధానాన్ని అమలు చేసింది. ఎరువుల డిమాండ్, ఉత్పత్తి మధ్య అంతరాన్ని దిగుమతుల ద్వారా తీరుస్తామని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ చెప్పారు. భౌగోళిక రాజకీయ కారణంగా సరఫరాలో గొలుసులో ఎదురైన అంతరాయాల ప్రభావాన్ని తగ్గించేందుకు.. ఎరువుల కంపెనీలు నిరంతరాయంగా సరఫరాను చేసేలా డీఏపీ ఉత్పత్తి చేసే దేశాలతో దీర్ఘకాలిక ఒప్పందాలను కుదుర్చుకున్నాయి.ఖ

## నన్ను పార్టీకి దూరం పెట్టే అధికారం మీకు ఎక్కడుంది?

ఇంటర్నెట్‌డెస్క్: కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కు సొంత పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో అతన్ని పార్టీ కార్యకలాపాలకు దూరం పెడుతున్నామంటూ కాంగ్రెస్ కు చెందిన మరోనేత మురళీధరన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా థరూర్ స్పందిస్తూ.. అలా చెప్పడానికి ఆయనకు పార్టీలో ఏ అధికారం ఉందని ప్రశ్నించారు. మురళీధరన్ వ్యాఖ్యలపై విలేకరులు ప్రశ్నించగా.. థరూర్ స్పందిస్తూ.. ఇలాంటి వాదనలు చేయడానికి వారి వద్ద ఎలాంటి ఆధారం ఉందని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు చేస్తున్నవారికి పార్టీలో ఏ అధికారం లేదంటూ మురళీధరన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. పలువురు ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని, వాటిన్నింటికీ స్పందించాల్సిన అవసరం తనకు లేదన్నారు. వేరేవాళ్ల ప్రవర్తన గురించి తనను అడగొద్దని. తన గురించి మాత్రమే మాట్లాడతానని వ్యాఖ్యానించారు. పార్టీ ప్రయోజనాల కంటే దేశానికే ప్రాధాన్యం ఇవ్వాలని థరూర్ పలుమార్లు ఉద్ఘాటించారు. దీనిపై మురళీధరన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. శశిథరూర్ తన తీరు మార్చుకునే వరకు తిరువనంతపురంలో నిర్వహించే పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించబోమన్నారు. మాతో కలిసి లేరు కాబట్టి.. ఆయన్ను బహిష్కరించే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని తెలిపారు. కేరళలోని యూడీఎఫ్ నేతల్లో సీఎం అభ్యర్థిగా శశిథరూర్ వైపే మొగ్గు ఉందంటూ ఓ సర్వేకు సంబంధించిన పోస్టుపైన మురళీధరన్ గతంలోనూ విరుచుకుపడ్డారు. ఆయన ఏ పార్టీకి చెందినవారో

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.